RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com

భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:257 హైదరాబాద్, బుధవారం,14 మే 2025 పేజీలు: 12 వెల: 1.00

అధికార పదవులకు దూరం: సీజేఐ సంజీవ్ ఖన్నా

న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా మంగళవారం నాడు పదవీ విరమణ (చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిటైర్మెంట్ అనంతరం ఎలాంటి పదవులూ చేపట్టనని స్పష్టం చేశారు. అయితే, న్యాయవ్యవస్థకు సంబంధించిన ఏదో ఒక పని చేస్తానని తెలిపారు.

ఢిల్లీలో జస్టిస్ యశ్వంత్ వర్మ వివాదానికి సంబంధించిన అంశంపై మీడియా అడిగిన ప్రశ్నకు సంజీవ్ ఖన్నా సమాధామిస్తూ, జ్యూడిషియరీ అనేది సానుకూల, ప్రతికూల అంశాలను చూస్తుందని, హేతుబద్ధంగా నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ''మేము చేయాల్సి వచ్చినప్పుడు, నిర్ణయాలు తీసుకుంటాం. మనం చేసింది సరైనదా, కాదా? అనేది భవిష్యత్తు చెబుతుంది'' అని అన్నారు

జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆయనకు మంగళవారం ఉదయం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. సీజేఐ ఖన్నా పనితీరును బార్ సీనియర్ లాయర్లు ఈ సందర్భంగా ప్రశంసించారు. సీజేఐ నిర్ణయాలు ఎంతో ఆలోచనాత్మకంగా, మానవ హక్కులకు ప్రాధాన్యత ఇచ్చేవిగా ఉండేవని తదుపరి సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. సీజేఐ తీర్పులన్నీ చాలా స్పష్టంగా, సరళతతో ఉండేవని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ప్రశంసించారు. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా గతేడాది నవంబర్ 11న జస్టిస్ ఖన్నా బాధ్యతలు స్వీకరించారు. దీనికి ముందు 2005లో ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, ఆ తర్వాత శాశ్వత న్యాయమూర్తిగా పనిచేశారు. 2019 జనవరి 19న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, భారత 52వ సీజేఐగా బీఆర్ గవాయ్ మే 14న బాధ్యతలు చేపడతారు.

అమెరికాకు భారత్ స్టాండ్ వివరించిన ప్రధాని

న్యూఢిల్లీ మే 13,

జాతీని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి మోదీ కీలక విషయాలపై క్లారిటీ ఇచ్చారు. వందల ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న జమ్ముకశ్మీర్ సమస్యను తాను పరిష్కరిస్తానంటూ ఆదివారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్టేట్మెంట్ ఇచ్చారు. ఇది ఇండియాలో పెద్ద చర్చకే దారి తీసింది. అయితే ప్రధానమంత్రి మోదీ మాత్రం ఈ అంశాన్ని ప్రస్తావించకుండానే చాలా క్లియర్గా పెద్దన్న అవసరం లేదు అని చెప్పేశారు. అసలు జమ్ముకశ్మీర్పై సమస్యే లేదని స్పష్టం చేశారు.పాకిస్థాన్తో తాను చర్చలకు కూర్చోవాలంటే అది పీవోకే, ఉగ్రవాదంపై మాత్రమే అని చెప్పిన ప్రధాన మంత్ర మోదీ టోన్లో చాలా డెప్త్ ఉందని అంటున్నారు. జమ్ముకశ్మీర్ అనేది ఇక్కడ సమస్య కాదని పీవోకే మాత్రమే సమస్యగా చెప్పేశారు. అన్నింటి కంటే ముఖ్యమైన మరో సమస్య ఉగ్రవాదమని ఈ రెండు విషయాలపై మాత్రమే చర్చించేందుకు సిద్ధమని తేల్చి చెప్పారు.ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి చేయలేమని ప్రధాని మోదీ అన్నారు మరియు "నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన రెండు వారాల తర్వాత, మే 7న భారతదేశం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై ప్రధాని మోదీ తొలి స్పందన ఇది. ఇది యుద్ధాల యుగం కాదు' అనే తన సందేశాన్ని పునరుద్ఘాటించారు. అలాగనే ఉగ్రవాదుల యుగం కూడా దాని తెలిపారు. "యుద్ధభూమిలో ప్రతిసారీ పాకిస్తాన్ ఓడిపోయింది. ఈసారి ఆపరేషన్ సిందూర్లో కొత్త అంశాన్ని జోడించాం. ఆపరేషన్ టైంలో 'భారతదేశంలో తయారు చేసిన' ఆయుధాలను వాడాం. వాటి ప్రామాణికత నిరూపితమైంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అందరం ఐక్యంగా ఉండాలి. ఈ ఐక్యత మనకు అతిపెద్ద బలం" అని మోదీ అన్నారు.మే 10న ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం గురించి మాట్లాడుతూ "మొదటి మూడు రోజుల్లోనే పాకిస్తాన్లో భారత్ భారీ విధ్వంసం సృష్టించింది, అది వారిని పూర్తిగా నిస్సహాయులను చేసింది. భారత్ దూకుడు ఫలితంగా ఉద్రిక్తత తగ్గించడానికి పాకిస్థాన్ మార్గాలు వెతుక్కుంది. అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి చేసింది. పూర్తిగా ఓడిపోయిన తర్వాత మే 10 మధ్యాహ్నం మన ఆఉఓని సంప్రదించి వేడుకుంది." అని ఈ క్రెడిట్ కూడా అమెరికాకు ఇవ్వలేదు మోదీ. పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చిందని చెప్పారు. అంతే కానీ అమెరికా చెప్పిందనో ఎవరో బెదిరించారోనే వెనక్కి తగ్గలేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించడానికి ముందు మీడియాతో మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఇష్యూలో తానే క్రెడిట్ కొట్టేసేందుకు యత్నించారు. అందుకే ఇరు దేశాలతో చర్చలు జరిపామని అంగీకరించకుంటే వ్యాపారాలు నిలిపేస్తామని వార్నింగ్ ఇచ్చినట్టు బిల్డప్ ఇచ్చారు. రెండు దేశాలు అణ్వాయుధ శక్తులని ఆయన పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పించడానికి చాలా ప్రయత్నాలు చేశామన్నారు. ఇందులో తన కృషి ఫలించిందని అన్నారు. అణు యుద్ధాల గురించి అమెరికా అధ్యక్షుడు చెప్పిన విషయాన్ని భారత్ ఖండించింది. అణ్వాయుధాలు ఉపయోగించాలన్న ఆలోచన భారత్కు ఎప్పుడూ లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈసారి కూడా 9 ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నట్టు వివరించాయి. కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని ఉన్నత వర్గాల తెలిపాయి. మీరు ఆగిపోతే మేం ఆగిపోతామని పాక్ ఆఉఓ అభ్యర్థనకు భారతదేశం అంగీకరించిందని తెలిపాయి.

పొల్లాచి లైంగిక వేధింపుల కేసు.. 9 మందికి జీవిత ఖైదు

చెన్నై మే 13

తమిళనాడులోని పొల్లాచి లైంగిక వేధింపుల కేసులో కోర్డు సంచలన తీర్పు వెల్లడించింది. తీర్పు కోసం ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న బాధితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను దోషులుగా నిర్ధారించిన కోయంబత్తూరు మహిళా ప్రత్యేక కోర్టు.. వారికి జీవిత ఖైదు విధించింది. బాధిత మహిళలకు రూ.85 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.2019 కేసులో ఈ ముఠా మహిళలను స్నేహం పేరుతో ప్రలోభపెట్టి లైంగిక వేధింపులకు గురిచేసి బ్లాక్మెయిల్ చేసింది. ఓ బాధితురాలు దొంగతనం ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత ఈ కేసు మొదట వెలుగులోకి వచ్చింది. దర్యాప్తు సమయంలో పోలీసులు లైంగిక వేధింపుల ఘటనలను గుర్తించారు. తర్వాత లైంగిక దాడుల వీడియోలు ఆన్లైన్లో ప్రత్యక్షం కావడంతో తమిళనాడు అంతటా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది, అప్పటి పాలక ంఎంఆఓఐపై నిరసనలు, రాజకీయ వ్యతిరేకతకు దారితీసింది. ఆఓఐ, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ర్యాలీ చేసి, మహిళల భద్రతను కాపాడటానికి న్యాయం, వ్యవస్థాగత సంస్కరణల కోసం పిలుపునిచ్చాయి.ప్రారంభంలో ఈ కేసును క్రైమ్ బ్రాంచ్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ (అ:-అఎఆ) దర్యాప్తు



చేసింది. తరువాత తీవ్రమైన ప్రజా ఒత్తిడితో ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (అఃఎ)కి బదిలీ చేశారు. అప్పటి నుంచి ఆరేళ్లుగా ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న సిబిఐ.. అన్ని ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించారు. దీంతో మహిళా కోర్టు జడ్జీ జస్టిస్ నందిని దేవి.. నిందితులుగా ఉన్న తిరునావుకరసు, శబరీషన్, వసంత కుమార్, సతీష్, మణివన్నన్, హరన్పాల్, బాబు, ఆరులనాథం, అరుణ్ కుమార్ లను భారత శిక్షాస్మృతిలోని బహుళ సెక్షన్ల కింద దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు విధించింది.

కల్తీ మద్యం సేవించి 15 మంది మృతి మరో ఆరుగురు ఆసుపత్రి పాలు

అమృత్సర్ మే 13

అమృత్సర్లోని మజితా ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి 15 మంది మరణించగా, మరో ఆరుగురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనపై అమృత్సర్ ఎస్ఎస్పీ మనీందర్ సింగ్ మాట్లాడుతూ.. " మజితాలో సోమవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి ప్రజలు చనిపోతున్నారని మాకు సమాచారం అందింది. మేము వెంటనే చర్యలు తీసుకుని నలుగురిని అరెస్టు చేశాం. ప్రధాన సరఫరాదారు ప్రభ్జీత్ సింగ్ను అదుపులోకి తీసుకున్నాం. విచారణ సమయంలో ప్రభ్జీత్ సింగ్.. కింగ్పిన్ సరఫరాదారు సహబ్ సింగ్ పేరు చెప్పాడు. అతన్ని కూడా అదుపులోకి తీసున్నామని.. ఈ మద్యాన్ని ఎవరి నుండి కొనుగోలు చేశాడో అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాము. ఈ విషాద సంఘటన తర్వాత కల్తీ మద్యం సరఫరా, తయారీలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పంజాబ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది" అని తెలిపారు. తయారీదారుల కోసం పోలీసులు అనుమానిత ప్రదేశాలపై దాడులు చేస్తున్నారు.

రాజాపూర్ వాసుల పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తా: రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు.

కమాన్ పూర్

రామగిరి మండలంలోని రాజాపూర్ వాసుల భూ నిర్వాసితుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ లోని సచివాలయంలో రాజాపూర్ గ్రామం సింగరేణి తో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న వాటి గురించి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలయపరుస్తున్న

మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ మరియు రాజపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లల కొమురయ్య అది విన్న మంత్రి సింగరేణి సీ అండ్ ఎండి బలరామ్ నాయక్ తో ఫోన్ లో మాట్లాడి రాజాపూర్ కి సంబంధించిన రాజపూర్ గ్రామానికి తరలించే ఫైల్ రెడీ చెయ్యమని చెప్పడం మంత్రి చెప్పడం జరిగింది.రాజపూర్ గ్రామ సమస్యలు సింగరేణి తో ఎదుర్కొంటున్న సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 2 ఉపరితల గనీ వలన రాజాపూర్ గ్రామానికి జరుగుతున్న తీవ్రమైన అనర్థాల గురించి, పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామం మంథని నియోజకవర్గం ఓసిపి టు ఉపరితల గనికి 200 మీటర్ల దూరంలో ఉన్నది ఉపరితల గని గ్రామానికి అతి చేరువలో ఉన్నందున గనిలో నిర్వహిస్తున్న భారీ పేలుళ్ల వలన అట్టి గ్రామంలో ఇండ్లపై పెద్ద పెద్ద రాళ్లు వచ్చి పడడంతో పాటు గ్రామంలో ఇండ్లు బీటలు వారుతున్నాయి. బ్లాస్టింగ్ మూలంగా వెలువడిన దుమ్ము దూళి నేరుగా వచ్చి గ్రామంలో చేరుతున్నది దీంతో గ్రామ ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యల పాలవుతున్నారు. సింగరేణి అధికారులకు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల సమస్యలను ఎన్నోసార్లు విన్నవించుకున్నా గాని వారు కనీసం కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అని తెలిపారు. సింగరేణి బ్లాస్టింగ్ మూలంగా ఇండ్లకు పగుళ్లు ఏర్పడితే దానిని భూకంపంగా చిత్రీకరిస్తూ జిల్లా కలెక్టర్ గారికి తప్పుడు నివేదికలను సింగరేణి అధికారులు అందించారు. దీనిపై విచారణ నిర్వహించిన జిల్లా కలెక్టర్ అవి సింగరేణి బ్లాస్టింగ్ వల్లనే ఇండ్లకు పగుళ్లు ఏర్పడినవి అని నిర్ధారించారు. ఈనెల 27రోజున జరిగిన సింగరేణి బ్లాస్టింగ్ సమయంలో నేరుగా పెద్ద పెద్ద బండ రాళ్లు వచ్చి గ్రామం పై పడగా ఓ మహిళకు గాయం అయింది అని పేర్కొన్నారు. అక్కడే ఉన్న చిన్న బాలుడికి ప్రాణాపాయం తప్పింది అనే గ్రామస్తులు మంత్రిగా వివరించారు. ఆ సమయంలో ప్రజలు అక్కడ లేకపోవడం వలన పెను ప్రమాదం తప్పింది. సింగరేణి అధికారులు అడుగడుగునా మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నారు అంతేగాక అట్టి గ్రామానికి సంబంధించిన ఇళ్ల రికార్డులను అధికారులు 2015-16 ఆర్థిక సంవత్సరం లో తీసుక వెళ్ళినారు. దానివలన గ్రామ ప్రజల వాళ్ళ అవసరాలకు ఇండ్లను నిర్మించుకుందామనుకుంటే గ్రామపంచాయతీ పర్మిషన్లు ఇవ్వడం లేదు అదేవిధంగా గ్రామ ప్రజలు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఇండ్లను తనాఖా పెట్టి లోన్లు తీసుకుందామని బ్యాంక్ అధికారుల దగ్గరికి వెళితే మీది సింగరేణి ప్రభావిత గ్రామమని దానికి మేము ఎలాంటి లోన్లు మంజూరు చేసేది లేదని తేల్చేసి చెప్పిస్తున్నారు అని పేర్కొన్నారు. దీనివలన గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా సింగరేణి సంస్థ అభివృద్ధికి వ్యతిరేకం కాదు కానీ గ్రామ ప్రజల ఇబ్బందులను సమస్యలను పట్టించుకొని రాజపూర్ గ్రామాన్ని పూర్తిస్థాయి నిర్వాసిత గ్రామంగా ప్రకటించి పునర్నివాసం కల్పించి ప్రభుత్వం తరపున న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపన్న,మాజీ సర్పంచ్ ఎరుకల బాపూరావు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్ గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు మాటేటి సాగర్ పుల్లెల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పుల్లెల సతీష్ కలవేన శ్రీకాంత్, కన్నూరి పర్వతాలు, పాశం కొమురయ్య, కాశెట్టి తిరుపతి ఎండి చోటమియా గడ్డం రోహిత్ పుల్లెల రాజేశం పుల్లెల సదానందం, లింగం రాజయ్య, పుల్లెల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి జీహెచ్ఎంసీ యాప్

హైదరాబాద్, మే 13,

హైదరాబాద్ నగర జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. జనాభా తోపాటు.. సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. మై జీహెచ్ఎంసీ యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేశారు. పలు సేవలను అందిస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజల కోసం జీహెచ్ఎంసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పలు రకాల పౌర సేవలను అందించడానికి 'మై జీహెచ్ఎంసీ' మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా అందించే సేవలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ వివరించారు. నగర పౌరులు ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకుని.. అరచేతి నుంచే సేవలను పొందాలని సూచించారు..ఈ యాప్ ద్వారా పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్, ఆరోగ్యం, వీధి దీపాలు, మురుగునీటి సమస్య, రహదారులను ఊడ్చడం వంటి సమస్యలపై ఫిర్యాదు చేయాల్సి వస్తే.. ఫొటో తీసి సమస్య ఉన్న ప్రాంతం నుంచే ఫిర్యాదు చేయవచ్చు..పౌరులు పంపిన ఫొటోలను కంట్రోల్ రూమ్ నుంచి పరిశీలిస్తారు. యాప్లో ఫిర్యాదు నమోదైన ప్రాంతానికి సంబంధిత అధికారులను పంపిస్తారు..ఫిర్యాదు చేసిన వ్యక్తి మొబైల్కు కంప్లైంట్ నంబర్, సంబంధిత అధికారి ఫోన్ నెంబర్లతో మెసేజ్ వస్తుంది. యాప్లో ఫిర్యాదు పరిష్కారమైందా, లేదా అని సూరిచూసుకోవచ్చుసమస్య పరిష్కారం కాకపోయినా.. అయినట్టు చూపే అధికారులపై కంట్రోల్ రూమ్ నంబర్ 040-21111111 కు ఫిర్యాదు చేయొచ్చు.సమస్యల పరిష్కారమే కాకుండా.. పలు సేవల కోసం దీన్ని వినియోగించవచ్చు. ట్రేడ్ లైసెన్సుకు దరఖాస్తు, ఆస్తిపన్ను మదింపు, పెంపుదు శునకానికి లైసెన్సు తీసుకోవడం, నిర్మాణ వ్యర్థాల తరలింపునకు వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.ప్రజల నివాస ప్రాంతాల్లో దోమల సమస్య, వీధి దీపాల ఏర్పాటు, రోడ్లపై గుంతలు, వీధి కుక్కలు, ఆహార కల్తీ, తదితర సమస్యలపైనా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.ట్రేడ్ లైసెన్సు, ఆస్తిపన్ను, ఇతరత్రా పన్నులను డెబిట్ కార్డు, యూపీఐ ద్వారా చెల్లించవచ్చు. జీహెచ్ఎంసీ కార్యాలయాలు, వార్డు ఆఫీసులు, ప్రజా మరుగుదొడ్లు, వాతావరణ సమాచారం.. ఇలా చాలా అవసరమైన సేవలు పొందవచ్చు..గ్రేటర్ ప్రజల సౌకర్యం కోసం ఈ యాప్ను మరింత సులభతరంగా మార్చామని.. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ వివరించారు. ఈ యాప్ను ఉపయోగించుకుని వ్యక్తిగత, సమాజ సమస్యల పరిష్కారం పొందవచ్చని చెప్పారు..ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్ఫామ్లలో అందుబాటులో ఉంది. దీన్ని ప్లే స్టోర్, యాప్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.డిజిటల్గా సంతకం చేసిన జనన, మరణ ధృవపత్రాలను దీని ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఇంటి నుంచి నిర్మాణ వ్యర్థాలను తొలగించడానికి ఈ యాప్ ద్వారా వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.

అర్ధం కాని పవన్ స్ట్రాటజీ

విజయవాడ, మే 13

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మౌనంగానే ఉంటూ తాను అనుకున్నది సాధిస్తున్నట్లు కనపడుతుంది. పవన్ కల్యాణ్ ఎన్నికల ముందు వరకూ కాస్త అగ్రెసివ్ గా కనపడేవారు. 2014 లో జనసేన పార్టీని పెట్టిన నాటి నుంచి ఆయన బహిరంగ సభల్లోనూ, రోడ్ షోల్లోనూ అన్ని పార్టీలపై విరుచుకుపడే వారు. తనకు ఒకసారి అధికారం ఇవ్వాలని పదే పదే కోరారు. 2019 ఎన్నికల్లో దారుణంగా ఓడించడంతో ఆయన ఆలోచన మారింది. 2014 తరహాలో కూటమిని ఏర్పాటు చేసి జగన్ ప్రభుత్వాన్ని అయితే గద్దెదించగలిగారు. పవన్ కల్యాణ్ అనుకున్నది సాధించారని, పట్టుదలతో ఆయన రాజకీయంగా తీసుకున్న వ్యూహాలు ఫలించాయన్న ప్రశంసలు అందుకున్నారు.2024 లో సూపర్ కాంబినేషన్ తో కూటమి హిట్ అయింది. 164 స్థానాల్లో విజయం సాధించింది. జనసేన పార్టీ అయితే వందకు వంద శాతం స్ట్రయిక్ రేట్ ను సాధించింది. పోటీ చేసిన అన్ని శాసనసభ స్థానాల్లోనూ, పార్లమెంటు స్థానాల్లోనూ గెలుపొందింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పవన్ హర్ట్ కాకుండా అన్నిజాగ్రత్తలు తీసుకుంటున్నారు. పవన్ కల్యాణ్ మైండ్ సెట్ తెలిసిన చంద్రబాబు అందుకు అనుగుణంగా ట్యూన్ అయ్యారు. పవణ్ ఏదీ తనకు కావాలని అడగరు. కానీ పవన్ ఆలోచనలను గుర్తించి చంద్రబాబు వాటిని అమలు చేస్తుండటంతో పవన్ కల్యాణ్ కూడా ఖుషీ ఫీలవుతున్నారు. ప్రధానంగా ఆయన తనకు కావాల్సిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖను పట్టుబట్టి తీసుకున్నారు.ఆ శాఖకు సంబంధించి పవన్ నుంచి ఏదైనా నోట్ వచ్చిన వెంటనే దానికి సంబంధించిన నిధులు ఆగడానికి వీలులేదని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు అధికారులకు జారీ చేశారు. పవన్ నుంచి వచ్చిన ఫైలు చూడాల్సిన పనిలేదని, నేరుగా తనకు ఆమోదం వంపాలని కూడా చంద్రబాబు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులకు చెప్పినట్లు టాక్. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి పవన్ తీసుకున్న నిర్ణయాలతో పాటు ఆయన కోరిన నిధులను కూడా వెంటనే సమకూర్చుతున్నారు. మరొక వైపు మంత్రి నారా లోకేశ్ కూడా పవన్ ను తన సోదరుడిగా సంభోదిస్తూ ఆయనకు మంచి గౌరవమిస్తూ కూటమి ట్రాక్ తప్పకుండా వ్యవహరిస్తున్నారు.ఇక ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ జనసేనకు ప్రాధాన్యత చంద్రబాబు ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ స్వయంగా కలవకపోయినా నామినేటెడ్ పదవులు ఎవరికి

ఇవ్వాలన్న దానిపై ఆయన నుంచి అనుమతి తీసుకున్న తర్వాతనే జనసేనకు నామినేటెడ్ పదవులు కేటాయిస్తూ వస్తున్నారు. ఇటు జనసేన కూడా క్షేత్రస్థాయిలో బలోపేతం కావాలంటే ఆ పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నది పవన్ అభిప్రాయం. ఈ మేరకు భర్తీ అయ్యే పోస్టుల్లో అగ్రభాగం టీడీపీ తీసుకున్నప్పటికీ జనసేనకు కూడా తగినన్ని ఇస్తూ పవన్ కల్యాణ్ మాటకు ప్రభుత్వంలో తిరుగులేదన్న సంకేతాలను చంద్రబాబు సయితం బలంగా పంపుతున్నారు. మొత్తం మీద మౌనంగా ఉండి పవన్ తనకు కావాల్సిన రీతిలో అన్నీ సాధించుకుంటున్నారని, ఇదొక రకం వ్యూహమని రాజకీయ విశ్లేషకులు అంటున్నా రు

ఆ నలుగురు ఎవరు...

నెల్లూరు, మే 13,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ విస్తరణకు సిద్ధమయ్యారు. వచ్చే నెలలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఇది ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ నేతలను పక్కన పెట్టి మరీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు... ఎవరికీ సీనియర్ నేతలన్న వారికి మంత్రి పదవులు దక్కలేదు. ఎన్నోఏళ్లుగా తాము పార్టీని నమ్ముకుని ఉంటే తమకు విషయంలో ఇలా జరిగిందేమిటి? అనేక మంది సీనియర్ నేతలు నొచ్చుకున్నారు. బయటపడకపోయినా మనసులో మాత్రం అసంతృప్తిగానే ఉంటున్నారు. దీంతో విస్తరణలో అయినా తమకు స్థానం దక్కుతుందేమోనని భావిస్తున్నారు.చంద్రబాబు ఒకరకంగా యువకులను మంత్రులుగా చేసి పాలనను పరుగు పెట్టించాలని భావించారు. కొందరయితే భవిష్యత్ లో లోకేష్ నాయకత్వం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న టాక్ కూడా బలంగా వినిపించింది టాలెంట్ కన్నా, సీనియారిటీ కన్నా కొత్త వాళ్లకు అవకాశమివ్వడంలో మర్మం తెలియక అనేక మంది పార్టీ కార్యకర్తలు కూడా ఒకరకంగా ఇలా ఎందుకు జరిగిందబ్బా? అని తమలో తాము ప్రశ్నించుకున్నారు. కానీ ఎవరికి సరైన సమాధానం మాత్రం దొరకలేదు. నిర్దాక్షిణ్యంగా చంద్రబాబు సీనియర్లను పక్కన పెట్టడం గతంలో ఎన్నడూ జరగకపోవడంతో దీనికి కారణాలేమిటన్న దానిపై లోతుగానే తెలుసుకునేందుకు ప్రయత్నించారు. కానీ ఏడాదిలోనే వారిలో కొందరికి సీన్ లేదని అర్థమయింది.తమ శాఖలపై పట్టు సంపాదించుకోవడం మాట అటుంచి కనీసం వారికి అప్పగించిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని చంద్రబాబు కొంత ఆందోళన చెందుతున్నారని తెలిసింది. జిల్లాల్లోనూ, నియోజకవర్గాల్లో నేతల మధ్య, కూటమి నేతల మధ్య సయోధ్యకు కూడా వీరు ప్రయత్నించడం లేదని, కొందరు అసలు జిల్లాల పర్యటన చేపట్టకపోవడంపై కూడా చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. దీంతో పాటు వైసీపీ నుంచి వస్తున్న విమర్శలకు సరైన సమాధానం కూడా మంత్రులు చెప్పలేకపోతున్నారన్న భావన చంద్రబాబులో బలంగా నాటుకుపోయింది. దీంతో మంత్రి వర్గ విస్తరణంలో ముగ్గురు నుంచి నలుగురిని తప్పించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది.వచ్చే నెలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని చంద్రబాబు భావిస్తున్నట్లు పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. జనసేన ఎమ్మెల్సీ నాగబాబును మంత్రివర్గంలో తీసుకునే కార్యక్రమం ఒకటుంది. ఈ కార్యక్రమంలోనే ముగ్గురి నుంచి నలుగురు మంత్రులను తప్పించి వారి స్థానంలో సీనియర్ నేతలను మంత్రులుగా చేయాలని భావిస్తున్నారు. ఈ మంత్రి వర్గ విస్తరణలో తమకు అవకాశం గ్యారంటీ అని సీనియర్ నేతలు గట్టిగా నమ్ముతున్నారట.ఇక మరో రెండేళ్ల తర్వాత మళ్లీ విస్తరణ చేపట్టి ఎన్నికల టీం ను కూడా చంద్రబాబు సిద్ధం చేసుకుంటారని, అందుకోసం యువనేతల పదవులకు ఎసరు వచ్చినట్లేనన్న ప్రచారం పార్టీలో ఊపందుకుంది. అందుకే జూన్ నెల వస్తుందంటే మంత్రుల గుండెల్లో దడ మొదలయిందట.

పాకిస్తాన్ ఉగ్రముద్రను దాచేందుకు అగుచాట్లు

పాకిస్తాన్ తన దేశంలో పెరుగుతున్న ఉగ్రవాదాన్ని దాచడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తోంది. కానీ, ఎంత దాచాలని ప్రయత్నిస్తున్నా.. ప్రపంచానికి దాని నిజ స్వరూపం తెలుస్తూనే ఉంది. పాకిస్థాన్ ప్రభుత్వం, పాకిస్థాన్ సైన్యం అమాయక మతాధికారిగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్న ఉగ్రవాది, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ప్రధాన నాయకుడు, సహాయక చర్యల ముసుగులో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాడు. అతని పేరు హఫీజ్ అబ్దుల్ రవూఫ్. గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్న ఓ ఫొటోలో ఉన్న వ్యక్తి ఉగ్రవాది కాదని, మత నాయకుడు అని పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యక్తి కొంతమంది పాకిస్తాన్ సైనికులతో పాటు అంత్యక్రియల ఊరేగింపులో కనిపించాడు. ఆ వ్యక్తి తన ఐడి కార్డు కూడా చూపించి తాను ఒక సాధారణ రాజకీయ కార్యకర్తనని చెప్పాడు. పాకిస్తాన్ సైన్యం ఇచ్చిన ఆ వ్యక్తి సమాచారం.. అంటే పేరు, పుట్టిన తేదీ, జాతీయ గుర్తింపు సంఖ్య కూడా అమెరికాచే ప్రత్యేకంగా నియమించబడిన గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించబడిన వ్యక్తితో పూర్తిగా సరిపోలుతున్నట్లు తేలింది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. హఫీజ్ అబ్దుల్ రవూఫ్ లష్కరే తోయిబా, దాని ఫ్రంట్ సంస్థల కోసం విరాళాలు సేకరిస్తున్నాడు. పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి చూపించిన ఐడి కార్డులో అతను "వెల్ఫేర్ వింగ్ ఇన్‌చార్జ్, పీఎంఎంఎల్" అని ఉంది, అంటే అతను తన కార్యకలాపాలను దాచడానికి ఒక రాజకీయ లేదా మతపరమైన సంస్థ పేరును ఉపయోగిస్తున్నాడు. పాకిస్తాన్ సైన్యం మత ప్రచారకుడిగా అభివర్ణించిన వ్యక్తి నిజానికి ఒక అంతర్జాతీయ ఉగ్రవాది. దీన్ని బట్టి పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదులకు రక్షణ కల్పిస్తోందని, ప్రపంచాన్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని స్పష్టమవుతోందియూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ఉగ్రవాది హఫీజ్ అబ్దుల్ రవూఫ్ ఫేస్ ఆఫ్ ది లష్కరే తోయిబాగా ఉన్నాడు. లష్కరే తోయిబా అగ్ర నాయకత్వ బృందంలో చేరిన హఫీజ్ అబ్దుల్ రవూఫ్ 1999 నుండి ఆ సంస్థ కోసం పనిచేస్తున్నాడు. రవూఫ్ లష్కరే ఫ్రంట్ సంస్థ ఫలాహ్-ఎ-ఇన్సానియత్ ఫౌండేషన్ అధిపతి, ఇది సహాయ చర్యల ముసుగులో ఉగ్రవాద కార్యకలాపాల కోసం నిధులు సేకరిస్తుంది. 2008 ముంబై దాడుల తర్వాత లష్కరేపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరిగినప్పుడు, రవూఫ్ ఎఫ్ఐఎఫ్ పేరుతో పాకిస్తాన్‌లో నిధుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాడు. 2009లో ఈ కార్యక్రమం నుండి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు సమాచారం. లష్కరే తోయిబా, జమాత్-ఉద్-దవా అధిపతి హఫీజ్ మొహమ్మద్ సయీద్ సూచనల మేరకు రవూఫ్ నేరుగా పనిచేస్తాడు.2008లో రవూఫ్ లష్కర్ మానవతా సహాయ డైరెక్టర్‌గా నియమితులయ్యాడు. 2003లో పబ్లిక్ సర్వీస్ డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆగస్టు 2008లో హఫీజ్ సయీద్ ఆదేశం మేరకు,పాకిస్తాన్‌లోని బజౌర్ ప్రాంతంలో సహాయ, నిధుల సేకరణ కార్యకలాపాలను సమీక్షించడానికి రవూఫ్ ఒక బృందానికి నాయకత్వం వహించాడు. ఇది మాత్రమే కాదు, రవూఫ్ లష్కర్ ప్రతినిధిగా కూడా ఉన్నాడు. ఆయన సంస్థ తరపున మీడియాలో, వెబ్‌సైట్‌లలో, ప్రజా వేదికలలో మాట్లాడుతున్నాడు. ఎఫ్ఐఎఫ్ ద్వారా అతను లష్కర్ కు ప్రజల మద్దతు, నిధులను సేకరించడానికి హై-ప్రొఫైల్ మీడియా ఈవెంట్లను నిర్వహిస్తాడు. డిసెంబర్ 2008లో లష్కర్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ఇంటర్వ్యూలో రవూఫ్ లష్కర్, జమాత్-ఉద్-దవా సంక్షేమ కార్యకలాపాల గురించి బహిరంగంగా మాట్లాడాడు, దానిని తన సంస్థ అని పేర్కొన్నాడు.హఫీజ్ రవూఫ్ లష్కర్ స్వచ్ఛంద విభాగం "ఇదారా-ఎ-ఖిద్మత్-ఎ-ఖల్క్" కి కూడా నాయకత్వం వహించాడు. 2007లో అతను పెషావర్‌కు వెళ్లి, వరద బాధితుల సహాయ చర్యలను పర్యవేక్షించాడు. మే 2004లో జమాత్-ఉద్-దవా సంక్షేమ అధిపతిగా అతను ఒక వైద్య సంస్థ వార్షిక నివేదికను కూడా సమర్పించాడు. లను 2006 ఏప్రిల్‌లో ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు సంస్థలుగా అమెరికా గుర్తించింది. హఫీజ్ సయీద్‌ను మే 2008లో ప్రత్యేకంగా నియమించబడిన గ్లోబల్ టెర్రరిస్ట గా ప్రకటించారు. 2008 డిసెంబర్ లో జమాత్-ఉద్-దవాను జఔ 1267 ఆంక్షల జాబితాలో ఉంచారు. హఫీజ్ అబ్దుల్ రవూఫ్ పై వచ్చిన ఆరోపణలు, ఉగ్రవాద సంస్థలు సేవ పేరుతో ఎలా భయాన్ని వ్యాప్తి చేస్తాయో మరోసారి నిరూపిస్తున్నాయి. మరో వైపు ఓవైపు భారత్ కొట్టే దెబ్బకు పాక్ బలగాలకు దిమ్మ తిరుగుతోంది. మరోవైపు బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఏ) చేసే దాడులను సైతం పాక్ ఆర్మీ తిప్పికొట్టలేక తల పట్టుకుంటోంది. కాల్పుల విరమణ ప్రకటనతో పాక్ మోసం చేస్తుందని, పాక్ ఆర్మీ ట్రాప్‌లో పడొద్దని బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారత ప్రభుత్వానికి సూచించింది.బలూచ్ లిబరేషన్ ఆర్మీ 51 కంటే ఎక్కువ ప్రదేశాలలో 71 దాడులు చేసి పాక్ బలగాలను ముప్పుతిప్పలు పెట్టింది. బలూచ్ గ్రూప్ పేరు చెబితే పాక్ బలగాలు వణికిపోతున్నాయి. పాక్ ఆర్మీ మీద గత కొన్నిరోజులుగా బలూచ్ ఆర్మీ దాడులు చేసి కొన్ని ప్రాంతాలు స్వాధీనం చేసుకుంది. ఆ ప్రాంతాలను బలూచిస్తాన్ ఆక్రమిత ప్రాంతంగా చెబుతున్నారు. దేశంలో పెను మార్పులు రానున్నాయని బిఎల్ఏ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ తమతో చేతులు కలిపినా, లేక తమకు మద్దతుగా నిలిస్తే తాము పాకిస్తాన్ ఆర్మీ భరతం పడతామని బలూచ్ ఆర్మీ కోరింది.బిఎల్ఏ గ్రూప్ విదేశీ టీమ్ అనే ఆరోపణలను ఖండించారు. తమది దేవంలోని నిర్ణయాత్మక పక్షమని పేర్కొంది. బలూచ్ ఆర్మీ ఇటీవల చేసిన దాడులలో పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్‌లు, సీక్రెట్ మీటింగ్ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. కొన్ని దాడులలో పాక్ జవాన్లు ప్రాణాలు కోల్పోయిన వీడియోలను సైతం బలూచ్ గ్రూప్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఖనిజాలను లక్ష్యంగా చేసుకుని, ఇస్లామాబాద్ ప్రాంతాన్ని తమ కంట్రోల్ లోకి తెచ్చుకునేందుకు బలూచ్ గ్రూప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

పార్టీ ప్లీనరీకి బ్రేక్

కడప, మే 13,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్లిప్తత పార్టీ శ్రేణుల్లో నిరాశ నింపుతుంది. కేవలం తాడేపల్లి కార్యాలయంలో సమావేశాలు పెడితే కుదరదు. పార్టీ ప్లీనరీ జరపాలన్న స్పృహ కూడా జగన్ కు లోపించింది. పార్టీ ప్లీనరీ ఎవరైనా నిర్వహిస్తారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్లీనరీ ఏర్పాటు చేసుకుని పార్టీ బలోపేతం పై చర్చించుకుంటారు. అంతేకాదు పార్టీకి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. ప్లీనరీ ఒకటి రెండురోజులు జరిపితే ఈ కిక్కు వేరుగా ఉంటుంది. పార్టీ క్యాడర్ లో ఉత్సాహం మాత్రమే కాదు.. హాజరయిన కార్యకర్తలను చూసి ప్రత్యర్థులు సయితం ఆశ్చర్యపోతారు. అలాంటిది జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని జరిపేందుకు కూడా చేతులు రావడం లేదు. ఆయన ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి జులై ఎనిమిదో తేదీన ప్లీనరీని ఏర్పాటు చేస్తారు. అయితే పార్టీ ఆవిర్భావం జరిగిన తర్వాత ప్లీనరీలు అతి కొద్దిసార్లు మాత్రమే నిర్వహించారు. అదీ అధికారంలోకి రాకముందు ఒకటి రెండు సార్లు మాత్రమే నిర్వహించారు. అంతే తప్ప పెద్దగా ప్లీనరీలను నిర్వహించిన దాఖలాలు లేవు. ఎందుకో తొలి నుంచి జగన్ ప్లీనరీ నిర్వహణ పట్ల అంతగా మొగ్గు చూపడం లేదు. ప్రత్యర్థిగా భావిస్తున్న తెలుగుదేశం పార్టీని తీసుకుంటే అధికారంలో ఉన్నా, లేకపోయినా మహానాడును ఖచ్చితంగా జరుపుతారు. అధికారంలో ఉన్నదానికంటే రెట్టింపు ఉత్సాహంతో అధికారంలో లేనప్పుడు టీడీపీ బాగా జరుపుకుంటుంది. గత ఎన్నికలకు ముందు ఒంగోలులో నిర్వహించిన మహానాడు పార్టీకి మంచి హైప్ తెచ్చిపెట్టింది.ఈ సంగతి జగన్ కు తెలియంది కాదు. కానీ ప్లీనరీ ఏర్పాటుకు మాత్రం జగన్ ముందుకు రావడం లేదు. ప్లీనరీ అంటే జగన్ కాదు.. కార్యకర్తలకు పండగ. ఎందుకంటే తమకు ఇష్టమైన పార్టీ ప్లీనరీకి దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చి జెండా పట్టుకుని మరీ నినదిస్తారు. కార్యకర్తలకు పార్టీ నాయకత్వం చేసేదేమీ ఉండదు. మంచి భోజనాలు పెట్టడం తప్పించి. అంతకు మించి కార్యకర్తలు కూడా ఏదీ కోరుకోరు. తమ ప్రత్యర్థి పార్టీలు పండగలా ప్లీనరీలు జరపుకుంటుంటే ఫ్యాన్ పార్టీ కార్యకర్తలు మాత్రం నిరాశగా ప్లీనరీ ఎప్పుడు పెడతారో? నన్న ఆశతో ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ కొన్ని నిర్ణయాలు ఇలా ఎందుకు తీసుకుంటారన్నది ఎవరికీ

కానీ మొన్న జగన్ పార్టీ ప్లీనరీపై స్పష్టత ఇచ్చారు. ఈ ఏడాది ప్లీనరీ లేదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫొటోలుకు దండలు వేసి మమ అనిపించేయడమేనని పరోక్షంగా చెప్పేశారు. వచ్చే ఏడాది బ్రహ్మాండంగా జరుపుకుందామని చెప్పారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఒకే సారి ప్లీనరీ జరిపారు. ఇలా జగన్ తన నిర్ణయాలతో పార్టీని తానే నిర్వీర్యం చేసుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అప్పుడు కూడా తాను పార్టీ శాశ్వత అధ్యక్షుడిగా ప్రకటించుకోవడానికే. ప్రతి ఏడాది ప్లీనరీ జరుపుతూ ఒక్కో ఏడాది ఒక్కో జిల్లాలో పెడుతుంటే అక్కడ వారికి మాత్రమే కాకుండా పార్టీ క్యాడర్ కు, నేతలకు కూడా ఉత్సాహం కలుగుతుంది. కానీ జగన్ మాత్రం ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం ఆ పార్టీ క్యాడర్ చేసుకున్న పాపమేనని చెప్పాలి.

ముసుగోడు 60 - 70 సంవత్సరాలు గా చాలా వెనుకబడి ఉంది

కరెంట్ విషయంలో చాలా రకాల సమస్యలు ఉన్నాయి

రాబోయే మూడు నాలుగు సంవత్సరాలలో కరెంటు సమస్యలు లేకుండా చేయాలి

ముసుగోడు లో కరెంటు సమస్యలపై ముసుగోడు క్యాంపు కార్యాలయంలో ఎన్నోసార్లు అధికారులతో సమీక్ష లు నిర్వహించాము

ముసుగోడు నియోజకవర్గంలో కరెంటు సమస్యల పరిష్కారం, విద్యుత్ పనుల అభివృద్ధి కోసం 34 కోట్ల రూపాయలు మంజూరు చేయండి

నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు ఇచ్చేలా రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తుంది

అన్ని రకాలుగా వెనుకబడిన మా ముసుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అభివృద్ధి చేయండి

హైదరాబాద్

ముసుగోడు నియోజకవర్గ కరెంటు సమస్యల పరిష్కారం, విద్యుత్ పనుల అభివృద్ధి కోసం ముసుగోడు నియోజకవర్గ నాయకులతో కలిసి హైదరాబాదులోని టీజీఎప్సిడీసిఎల్ రాష్ట్ర కార్యాలయం లో సీఎండీ ముషారఫ్ తో జరిగిన సమీక్ష లో ముసుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ముసుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లో వోల్టేజి సమస్య, అదనపు ట్రాన్స్ఫార్మర్ల కేటాయింపు, అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణం, లూజు లైన్ల సమస్యలు, గృహాలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న కరెంటు వైర్లు తొలగింపు సమస్యలతోపాటు మరికొన్ని సమస్యలను సీఎం డి ముషారఫ్, యాదాద్రి నల్గొండ జిల్లాలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు... ముఖ్య నాయకులు చెప్పిన సమస్యలను సావధానంగా విన్న సిఎండి ముషారఫ్ గారు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న యాదాద్రి నల్గొండ జిల్లాల విద్యుత్ అధికారులను ఆదేశించారు.. నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు ఇచ్చే విధంగా రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం విద్యుత్ శాఖలో సమూలమైన సంస్కరణలు తీసుకొస్తుందని... ఆ సంస్కరణలు మొదట ముసుగోడు నియోజకవర్గం నుండి మొదలుపెట్టాలని, ముసుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని విద్యుత్ అభివృద్ధి పనులు చేయాలని సిఎండి ముషారఫ్ ని కోరారు.. ముసుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని ఉన్న కరెంటు సమస్యలు పరిష్కరించడానికి 34 కోట్ల రూపాయల అవసరమవుతున్నాయని, ప్రత్యేక దృష్టితో 34 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలని ముఖ్య నాయకులతో కలిసి సీఎండి ముషారఫ్ కి వినతి పత్రం అందజేశారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

రివర్స్ గేర్ లో వై నాట్ కుప్పం

తిరుపతి, మే 13

వై నాట్ కుప్పం అంటూ హడావిడి చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తామని శపథం చేశారు. అంతటితో ఆగకుండా కుప్పంలో చంద్రబాబు పర్యటిస్తున్న సమయంలో అడ్డుకున్నారు కూడా. ఒకానొక దశలో దాడి చేసిన ప్రయత్నం చేశారు. అటువంటి కుప్పంలో ప్రస్తుతం సీన్ రివర్స్ అయ్యింది. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకునేందుకు కూడా పడరాని పాట్లు పడుతోంది. కుప్పంలో స్థానిక సంస్థలతోపాటు మున్సిపాలిటీని గెలిచేసరికి చంద్రబాబును సైతం ఓడిస్తామంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కయ్యానికి కాలు దువ్వాయి. అక్కడ వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ భరత్ ను ఎమ్మెల్సీగా చేసేసరికి ఆయన నేనే ఎమ్మెల్యేను అన్నంత రేంజ్ లో విరుచుకుపడ్డారు. వెనుకా ముందు చూసుకోలేదు. అయితే ఇప్పుడు అదే భరత్ పై తిరుగుబాటు చేస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. భరత్ ను నమ్ముకుంటే పార్టీ తుడుచుపెట్టుకుపోతుందని హెచ్చరించారు. హోయ్ కమాండ్ కు హెచ్చరికలు పంపారు.2019 ఎన్నికల్లో చంద్రబాబుపై పోటీ చేశారు భరత్. జగన్ ప్రభంజనంలో చంద్రబాబు మెజారిటీ తగ్గింది. దీంతో భరత్ ను కార్నర్ చేసుకుని రాజకీయం మొదలుపెట్టారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. తన పుంగనూరు కంటే కుప్పం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటారు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఇక కుప్పంలో చంద్రబాబును ఓడించడమే తరువాయి అన్నట్టు వైయస్సార్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించారు. జగన్మోహన్ రెడ్డి సైతం చంద్రబాబు పై భరత్ గెలిస్తే మంత్రి పదవి ఇస్తానని ప్రకటించారు. అయితే వారు ఒకటి తలిస్తే కుప్పం నియోజకవర్గ ప్రజలు మరోలా తలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తుడుచుపెట్టుకుపోయింది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ భరత్ నియోజకవర్గంలో కనిపించకుండా మానేశారు. ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నారు. ఈ తరుణంలో నియోజకవర్గంలోని శాంతిపురం జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులు, సీనియర్ నేత ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి భరత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భరత్ తెలుగుదేశం పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయారని విమర్శించారు. టిడిపికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. భజన పరులకి పదవులు ఇస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి మేలు చేసేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు వైయస్సార్ కాంగ్రెస్ సీనియర్ నేతలు. అయితే వెంటనే స్పందించిన భరత్ శాంతిపురం జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులతో పాటు సీనియర్ నేతలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున చర్యలు తీసుకున్నామని చెప్పారు.ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విలవిలలాడుతోంది. కనీసం పార్టీ వాయిస్ వినిపించేవారు కూడా కరువు అవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో కుప్పంలో ఏ స్థాయిలో విరుచుకుపడ్డారో తెలియనిది కాదు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి వెళ్లిన చంద్రబాబుపై దాడి చేసినంత పనిచేశారు. ఓ మాజీ ముఖ్యమంత్రి కి దారుణంగా అవమానించారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాక వికలం అయింది. ఉనికి చాటుకునేందుకు కూడా ఇబ్బంది పడుతోంది.

భారత శక్తి

బుధవారం,14 మే 2025

ఫీల్డ్ చైర్మన్ గా వాసాల జీవరత్నం

కమాన్ పూర్

ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా గోదావరిఖని ఫీల్డ్ చైర్మన్ గా పాస్టర్ వాసాల జీవరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ ప్రకటించారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కల్వరి చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇరుగురాల జీవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దున్నపోతుల యోబు, సహాయ కార్యదర్శిగా పాస్టర్ పోతరాజు సొలోమోన్, కోశాధికారిగా వేల్పుల ఫీలిప్పు, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బడికెల సాత్విక్, ఉప్పులేటి నెల్సన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండియా మిషన్ నెలకొన్న పరిస్థితుల దృష్ట్య ఐఎంఐ మెయిన్ కమిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కమాన్ పూర్ కల్వరి చర్చి పాస్టర్ వడ్డేపల్లి స్వామి దాస్, పాస్టర్లు శ్రీనివాస్ ఐజక్, విక్టర్, దయాకర్ లతోపాటు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు

స్కిల్ యూనివర్సిటీ పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" నిర్మాణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై గుత్తేదారు సంస్థ ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ"ని ఏర్పాటు చేశామని వివరించారు. దశల వారీగా శిక్షణార్థులకు అవసరమైన భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చి ఇక్కడ తరగతులు ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ వీసీ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు, ఓఎస్డీ కం రిజిస్ట్రార్ చమాన్ మెహతా, ఇతర ఉన్నతాధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆదంపుర్ ఎయిర్‌బేస్కు వెళ్లిన ప్రధాని మోదీ

పంజాబ్

ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం పంజాబ్లోని ఆదంపుర్ ఎయిర్బేస్ను సందర్శించారు. అక్కడ ఉన్న సైనికులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన వర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

పెద్ద మనసు చాటుకున్న పూర్వ విద్యార్థి..

ఆళ్లగడ్డ మే 13,

ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో ఉన్న శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాలకు పూర్వ విద్యార్థి వంగల సుదర్శన్ రెడ్డి సోమవారం రూ .25 వేల విలువ చేసే కూలింగ్ వాటర్ ట్యాంక్ ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. 2005 బ్యాచ్ కు చెందిన సుదర్శన్ రెడ్డి తన ఉన్నతికి కారణమైన తాను చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పాఠశాలకు అందజేసిన కూలింగ్ వాటర్ ట్యాంక్ ను కమిటీ బృందం సమక్షంలో సోమవారం ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె .సావిత్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థి సుదర్శన్ రెడ్డిని కమిటీ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాల అధ్యక్షులు రవికాంత్ చౌదరి, కార్యదర్శి గుండా శివకుమార్, కమిటీ సభ్యులు గంగాధర్, విప్రనారాయణ ఆచారి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసింది

ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి మే 13

వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసిందని ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఇరిగేషన్ పనుల మరమ్మత్తుల కోసం సిఎం చంద్రబాబు నాయుడు రూ.344 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో రూ.10 లక్షల లోపు ఉన్న పనులను చేపట్టాలని సూచించారు. పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు కోసం టెండర్లు ఆహ్వానించామని, షార్ట్ టెండర్లు పిలవాలని అన్నారు. ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

కూటమిలో చిచ్చురేపుతున్న యార్లగడ్డ పదవి

మచిలీపట్నం, మే 13,

యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్.. ఈ పేరు తెలుగు రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. అలాగని ఈయన పూర్తిస్థాయి రాజకీయ నాయకుడు కాదు. అయితేనేం ఏ ప్రభుత్వం ఉన్నా.. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆయన స్థానం పదిలం. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఓ వదిమంది నలహా సంఘం సభ్యులను నియమించింది. అందులో ఒకరు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. ఆయనకు ఇప్పుడు ఎలా పదవి వచ్చింది అన్నది ప్రశ్న. తప్పకుండా కూటమి నేతల సహాయం ఆయనకు ఉంటుంది. ఆ సాయంతోనే ఆయన పదవి పొందారు. అయితే చంద్రబాబుతో పాటు టిడిపిని వ్యతిరేకించిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు పదవి ఎలా దక్కింది అన్నది ఇప్పుడు ప్రశ్న.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మంచి గుర్తింపు పొందారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. నామినేటెడ్ పోస్టులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే గౌరవం కూడా దక్కించుకున్నారు. టిడిపి తో పాటు చంద్రబాబును విమర్శించడంలో పోటీపడేవారు. సహజంగానే ఇది జగన్ మోహన్ రెడ్డిని ఆకర్షిస్తుంది. అందుకే కీలకమైన నామినేటెడ్ పోస్టులు కేటాయిస్తూ వచ్చారు. అయితే జగన్ గ్రాఫ్ పడిపోయిందని తెలుసుకున్నారో ఏమో కానీ.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో నిరసిస్తూ నామినేటెడ్ పదవికి రాజీనామా చేశారు. అటు తరువాత కూడా జగన్ భజన చేయడం మానలేదు. చంద్రబాబు పై విమర్శలు కూడా మానలేదు. అటువంటి యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు కూటమిలో పదవి దక్కడం మాత్రం నిజంగా విశేషమే. అయితే అది పెద్ద పదవి కాకపోయినా.. గత అనుభవాల దృష్ట్యా యార్లగడ్డకు ఇవ్వడం మాత్రం నిజంగా సాహసమే.2014 నుంచి 2019 మధ్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ చేసిన హడావిడి అంతా కాదు. అప్పటివరకు గుర్తించిన ప్రభుత్వాలకు భిన్నంగా చంద్రబాబు సర్కారు వ్యవహరించింది. ఆ మాస్టారు ని దూరం పెట్టింది. దీనిని సహించుకోలేకపోయారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. చంద్రబాబు సర్కార్ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందని రేచ్చిపోయారు. మాతృభాషను చంపేస్తారా అంటూ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి పంచన చేరి చంద్రబాబు సర్కార్ పై విషం చిమ్మే మేధావుల్లో చేరిపోయారు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్. అప్పటినుంచి చంద్రబాబు సర్కార్ పై విమర్శలు చేయడమే ఆయన పని. అందుకే 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీప్రసాద్ కు రెండు పదవులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయినా సరే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో ఆ రెండు పదవులకు రాజీనామా చేశారు. సరిగ్గా ఎన్నికల ముందు సీన్ చూసి కూటమి తరపున ప్రచారం చేస్తానని చెప్పుకున్నారు. కానీ ఆయన సేవలను కూటమి వినియోగించుకోలేదు.కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో జన్మించారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. మంచి విద్యాధికుడు కూడా. ఆంధ్ర యూనివర్సిటీ హిందీ విభాగంలో ఆచార్యుడిగా పని చేశారు. హిందీలో ఎంఏ పట్టా పొందారు. తెలుగు హిందీ భాషల్లో పిహెచ్డి పట్టాలు కూడా సాధించారు. నందిగామ కె.వి.ఆర్ కాలేజీలో అధ్యాపకుడిగా పని చేశారు. ఏయూలో ఆచార్యుడిగా 29 మంది విద్యార్థులకు పీహెచ్డీ మార్గదర్శకం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ చైర్మన్ గా, లోక్ నాయక్ ఫౌండేషన్ అధ్యక్షుడిగా, ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా చాలా రకాల పదవులు చేపట్టారు. పద్మ అవార్డులు కూడా దక్కించుకున్నారు. 1992లో అయితే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. అందుకే అన్ని ప్రభుత్వాలు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు ప్రాధాన్యమిస్తూ వచ్చాయి. అయితే ఇప్పుడు టిడిపిని వ్యతిరేకించిన లక్ష్మీప్రసాద్ కు పదవి రావడం మాత్రం విశేషమే.

టీడీపీలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే

కర్నూలు, మే 13

రాయలసీమలో అనూహ్య ఫలితాలు సాధించింది టిడిపి కూటమి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రాంతంగా ఉండే రాయలసీమలో ఆ పార్టీకి దారుణంగా దెబ్బతీసింది. కూటమి వేవ్ లో చాలామంది నేతలు ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచారు. రాయలసీమలో ఈ స్థాయి విజయాన్ని చూసిన చంద్రబాబు ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. చాలా రకాలుగా సూచనలు చేశారు. ఐకమత్యంతో ఉండి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎక్కడికక్కడే ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య విభేదాలు ఉన్నాయి. రోజురోజుకు అవి తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితికి వచ్చినట్లు టాక్ నడుస్తోంది. ఇలానే కొనసాగితే కష్టమని ప్రచారం జరుగుతోంది.కర్నూలు జిల్లాలో ఈసారి టిడిపి కూటమి సత్తా చాటింది. 2014, 2019 ఎన్నికల్లో ప్రభంజనం చాటిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎక్కడ తోక ముడిచింది. కొత్త కొత్త నేతలు ప్రజాప్రతినిధులుగా మారారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి అనూహ్యంగా కర్నూలు ఎంపీ అయ్యారు. అయితే ఆది నుంచి శబరి దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు కొందరు ఎమ్మెల్యేలతో విభేదాలు తలెత్తాయి. కొన్ని నందర్భాల్లో బయటపడ్డాయి కూడా. ఆమె ఎమ్మెల్యేలను ఏమాత్రం లెక్క చేయడం లేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీంతో జిల్లాలోని చాలామంది ఎమ్మెల్యేలతో ఆమెకు పడడం లేదు. రాజాగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయ సూర్యకు, ఎంపీ శబరి కి మధ్య ఉన్న వివాదాలు రోడ్డు ఎక్కాయి. ఏకంగా అధికారిక కార్యక్రమంలో ఈ విభేదాలు వెలుగు చూడడంతో జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తోంది.బైరెడ్డి కుటుంబ సొంత నియోజకవర్గం నందికొట్కూరు. ఆ నియోజకవర్గంలో పట్టు కోసం ఆ కుటుంబం పరితపిస్తుంది. అది రిజర్వుడు నియోజకవర్గం కావడంతో ఆ కుటుంబం పోటీ చేయడానికి వీలుపడడం లేదు. అయితే కర్నూలు నుంచి ఎంపీగా ఎన్నికైన శబరి నియోజకవర్గంలో పట్టు బిగించాలని చూస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగా ఒక ఫైర్ స్టేషన్ నిర్మించాలని ప్రభుత్వం భావించింది. దీనికి శంకుస్థాపన జరపాలని అధికారులకు మంత్రి అనిత ఆదేశించారు. దీంతో అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలో ప్రోటోకాల్ ప్రకారం కర్నూలు ఎంపీ, నందికొట్కూరు ఎమ్మెల్యేలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. తన నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమానికి ఎంపీ ని ఎందుకు పిలిచారు అంటూ ఎమ్మెల్యే జై సూర్య అధికారులను ప్రశ్నించారు. ముహూర్తానికి ముందే ఎంపీ రాకుండానే శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు.ఎంపీ శబరి వచ్చేసరికి ఎమ్మెల్యే అక్కడ నుంచి వెళ్లిపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం తాను వచ్చేదాకా ఎందుకు ఆగలేదని అధికారులను ప్రశ్నించారు. వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడితో ఆగకుండా ఎమ్మెల్యే చేసిన శంకుస్థాపనకు పక్కనే మరో శంకుస్థాపన చేశారు శబరి. అయితే ఎమ్మెల్యే జయ సూర్య వెనుక టిడిపి శ్రేణులు అధికంగా ఉన్నారు. ఎంపీ శబరి వెనుక మాత్రం పరిమిత సంఖ్యలో మాత్రమే కనిపించారు. మొత్తానికి అయితే కర్నూలు జిల్లాలో టిడిపిలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తుండటం విశేషం. మరి హై కమాండ్ ఎలాంటి దిద్దుబాటు చర్యలకు దిగుతుందో చూడాలి.

ఎంపీ, ఎమ్మెల్యేలే టార్గెట్

రాజమండ్రి, మే 13,

బ:ఏపీలో వైసీపీ కీలక నేతలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టిందా? వారు అవినీతికి పాల్పడుతున్నారన్న పక్కా సమాచారం కేంద్రం వద్ద ఉందా? సరైన సమయంలో వారిపై పట్టుబిగించనుందా? త్వరలో ఎన్ ఫోర్స్ మెంట్ ప్రతాపం చూపనుందా? అంటే ఢిల్లీలోని ఏపీ వర్గాల నుంచి అవుననే సమాధానం వినిపిస్తోంది. ఏపీ సర్కారుకు చెందిన కొందరు పెద్దలు మనీలాండరింగ్ కు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. వారిపై ఏ క్షణంలోనే ఈడీ దాడులు చేయవచ్చన్న టాక్ అయితే నడుస్తోంది. ప్రస్తుతానికి అంతా సైలెంట్ గా ఉన్న ఎదో జరుగుతుందన్న అనుమానాలైతే ఢిల్లీ వర్గాల్లో ఉంది. ఒక్కసారిగా రాజకీయ పరిస్థితులు మారే సూచనలైతే కనిపిస్తున్నాయి. ప్రస్తుతానికి కేంద్రం గోప్యత పాటిస్తోందని.. త్వరలో ఏదైనా జరగవచ్చని కీలక అధికారుల మధ్య అంతర్గతంగా చర్చ అయితే నడుస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గ్యాప్ పెరిగినట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని అధికార పార్టీ పెద్దలపై కేంద్రం ఫోకస్ పెంచిందన్న వ్యాఖ్యలు అయితే వినిపిస్తున్నాయి. గోప్యత వెనుక పక్కా సమాచారం సేకరించే పనిలో ఈడీ ఉందని మాత్రం అత్యంత విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. కొద్దిరోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశమైతే ఉంది.ప్రధానంగా ఒక పార్లమెంట్ సభ్యుడి పేరు వినిపిస్తోంది. సదరు ఎంపీ లిక్కర్ వ్యాపారంలో ఆరితేరినట్లు ఆరోపణలున్నాయి. ఆయన ఢిల్లీ ప్రభుత్వంతో చేతులు కలపారని.. లిక్కర్ మాఫియాతో చేతులు కలిపి వందల కోట్ల రూపాయలను అక్రమంగా ఆర్జించారని ఆధారాలతో సహా కేంద్రం వద్ద సమాచారం ఉంది. సదరు ఎంపీ వ్యవహార శైలిపై కేంద్రం సీరియస్ గా ఉందని సైతం తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ఆయనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం పావులు కదుపుతున్నట్లు సమాచారం. అవినీతి కేసుల విషయంలో కేంద్రం ఇటీవల సీరియస్ గా వ్యవహరిస్తోంది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వంలో ఓ కీలక మంత్రినే నేరుగా ఈడీ అదుపులోకి తీసుకున్న సందర్భాలున్నాయి. ఇటువంటి సమయంలో ఏపీలో ఆ ఎంపీ ఆగడాలు పెచ్చుమీరుతున్న దృష్ట్యా విడిచిపెట్టకూడదన్న భావనతో ప్రభుత్వం ఉంది. ఈడీకి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు వార్తలు వస్తున్నాయి.మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్లకు పడగలెత్తిన ఐదుగురు ఎమ్మెల్యేలపై ఈడీ గురిపెట్టినట్లు తెలుస్తోంది. సదరు ఎమ్మెల్యేల వ్యాపారానికి పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా పెట్టుబడులు వచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ఐదుగురు ఎమ్మెల్యేల గురించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించే పనిలో ఈడీ ఉంది. ఇటీవల పార్లమెంట్ లో ఏపీలో జరుగుతున్న వ్యవహారాలు చర్చకు వచ్చాయి. సముద్ర తీరంలో ఉన్న ఇసుక, ఖనిజ సంపదను సైతం అధికార పార్టీ నేతలు దోచుకుంటున్నారని టీడీపీ ఎంపీలు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఏపీ పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టనున్నట్లు కూడా చెప్పింది. ఈ నేపథ్యంలో ఒక ఎంపీ, ఐదుగురు ఎమ్మెల్యేల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. అన్ని వివరాలు తెప్పించుకున్న ఈడీ త్వరలో వారి వ్యాపారాలపై దాడులు చేసే అవకాశముంది.మరోవైపు సినీ ప్రముఖులపై ఈడీ దాడులు చేసే అవకాశం కూడా ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. కొందరు సినీ ప్రముఖుల విషయంలో ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు కూడా ఢిల్లీకి సమాచారముంది. వారి ఇతరత్రా వ్యాపారాల్లో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్నట్లు కూడా ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నా.. తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలపై పట్టుబిగించేందుకు కేంద్రం ఈడీని ప్రయోగిస్తోందన్న టాక్ అయితే బయటకు వస్తోంది.

పాఠశాలల పునర్వ్యవస్థీకరణ సమస్యలు పరిష్కరించాలి.

రాయచోటి, మే 12:

పాఠశాలల పున: వ్యవస్థీకరణ, బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అన్నమయ్య జిల్లా డిఇఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ మాట్లాడుతూగుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో ప్రతీవారం విద్యాశాఖ అధికారులు సమావేశమై చర్చిస్తున్నప్పటికీ ఉపా ధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తున్న ప్రధాన సమస్యలపై విద్యాశాఖాధికారులు స్పందించకుండా, ఏకపక్షంగా చేపడుతున్న చర్యల వల్ల విద్యారంగం నష్టపోతుందని తెలిపారు.గత ప్రభుత్వం 3,4,5 తరగతుల విలీనం, జిఓ 117 పేరుతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలు చేపట్టిందని, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించి పనిభారం పెంచిందని,ఫలితంగా 10 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి తరలిపోయారని జిఓ 117 రద్దు చేస్తామని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన ప్రభుత్వం, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వ బాటలోనే ప్రయాణించడం విచారకరమన్నారు. ప్రతి పంచాయతీ కి ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయులను కేటాయించిన విధంగా బేసిక్ ప్రైమరీ పాఠశాలలో కూడా తరగతి కి ఒక ఉపాధ్యాయుడిని నియమిఃచాలని,శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాల ను లేకుండా చూడాలని డిమాండ్ చేయడం జరిగింది.

జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ మాట్లాడుతూ

క్రొత్తగా 779 హైస్కూల్లు అప్గ్రేడ్ చేయడం, 9652 మోడల్ ప్రైమరీ స్కూల్లు ఏర్పాటు చేయడం హర్షణీయమే అయినా హైస్కూల్లులో 54మంది విద్యార్థులు ఉంటేనే 2వ సెక్షన్ కేటాయిస్తామనే వైఖరి తీసుకోవడం వల్ల ఉన్నత పాఠశాలల్లో వేలాది పోస్టులు ముఖ్యంగా గణితం, ఇంగ్లీషు నర్ వ్లన్ అవుతున్నాయన్నారు. ఈ వైఖరి విద్యారంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని,ఉన్నత పాఠశాలల్లో 45 మంది విద్యార్థులు ఉంటే 2వ సెక్షన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ మొండి వైఖరికి మార్చుకోవాలని ,అలాగే ప్రాథమిక పాఠశాల లనుంచి ఉన్నత పాఠశాలలవరకు సమాంతర మీడియా ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

పాఠశాలల పునఃవ్యవస్థీకరణకు సంబంధించి:అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలి.ఉర్దూ, మైనర్ మీడియం బోధించే ఉపాధ్యాయులను తెలుగు మీడియం ఎస్.జి.టి./ఎస్. ఏలతో కలిపి లెక్కించి పోస్టులు కేటాయించడం సరికాదు. ఆ పోస్టులు అదనంగా ఇవ్వాలి.అన్ని ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలి.హైస్కూల్లో విద్యార్థుల సంఖ్య 300 దాటిన చోట రెండవ పి.డి. పోస్టు కేటాయించాలి.

బదిలీలకు సంబంధించిన సమస్యలు:స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) టీచర్లకు బదిలీల్లో కొత్తగా మంజూరు చేసిన పోస్టులు ఖాళీలుగా చూపాలి.ప్లస్ టూ హైస్కూల్స్ లో ఖాళీగా యున్న పి.జి.టి. పోస్టులు అర్హులైన స్కూల్ అసిస్టెంట్ లతో ముందుగా భర్తీ చేసిన తర్వాతనే స్కూల్ అసిస్టెంట్ బదిలీలు చేపట్టాలి2021 తర్వాత వరుసగా రెండు సార్లు రేషనలైజేషన్కు గురి అయిన ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు ఇవ్వాలిప్రిఫరెన్షియల్ కేటగిరీ ఉపాధ్యాయులను 50% భర్తీ చేయాలనే నిబంధన కేటగిరీ 1,2 పాఠశాలలకు మాత్రమే వర్తింపజేయాలి610లో వచ్చిన ఉపాధ్యాయుల సీనియారిటీకి రక్షణ కల్పించాలి.మున్సిపల్ పాఠశాలల్లో అప్గ్రేడేషన్ ప్రక్రియ సత్వరమే చేపట్టి ప్రమోషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ మరియు డిఇఓ కార్యాలయ పర్యవేక్షకులు రవి కుమార్ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు యస్ శివారెడ్డి, జిల్లా కోశాధికారి బి. చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆదినారాయణ, దావుద్దీన్, రమణ మూర్తి, వెంకట సుబ్బయ్య, పురం వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిలర్ డి. చెంగల రాజు, ప్రచురణ విభాగం కన్వీనర్ విజయ్ కుమార్, సిపియస్ కన్వీనర్ అంజాద్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సబ్ కమిటీ కన్వీనర్ సాదిఖ్ ఖాన్ వివిద మండలాల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నా యకులు, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎం. మనుచౌదరి

హుస్నాబాద్

హుస్నాబాద్ బంజారా భవన్ వెనకాల మిషన్ భగీరథ ట్యాంక్ పక్కన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కోసం గుర్తించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఆర్ అండ్ బి అధికారులకు ఆ స్థల నమూనా ఆధారంగా భవన నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.ఎల్లమ్మ చెరువు కట్టపై సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు.పట్టణ పరిధిలోని ఉమ్మాపూర్ శివారులో గుట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చదును పనులు వేగంగా జరుగుతున్నందున నెల రోజుల్లోపు చదును చేసి ఆ స్థలాన్ని ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లెల గడ్డ ప్రాంతంలో నేషనల్ అకాడమిక్ సెంటర్ భవన నిర్మాణానికి సేకరించిన రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థలాన్ని చదును చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి క్షేత్రస్థాయిలో సందర్శించి కొత్తగా 150 పడకల ఆసుపత్రి సాంక్షన్ అయినందున ఇప్పుడున్న పాత ఆసుపత్రి భాగాన్ని కూల్చేసి దాని స్థానంలో కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని టీజీ ఎంఎస్ ఐడిసి అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. పాత భవనంలోని పలు విభాగాలు కొత్తగా నిర్మించిన ఎం సి హెచ్ లోకి మార్చాలని తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆర్డిఓ రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

కళకళలాడుతున్న లాడ్ బజార్

హైదరాబాద్, మే 13,

హైదరాబాద్ నగరం పాతబస్తీలోని చార్మినార్ పరిసర ప్రాంతంలో ప్రసిద్ధ గాజుల మార్కెటే ఈ లాడ్ బజార్. ఇక్కడ ప్రత్యేకంగా తయారుచేసిన గాజులు విరివిగా దొరుకుతాయి. లాడ్ బజార్‌లో షాపింగ్ చేయడానికి వచ్చే ఆడవాళ్లతో ఆ ప్రాంతమంతా ఎప్పుడూ సందడిగా ఉంటుంది. అంతటి పేరున్న ఈ ప్రాంతం కొన్ని రోజులుగా మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. దీనికి ప్రధాన కారణం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన అంతర్జాతీయ సుందరీమణులు ఇటీవల చార్మినార్‌ను సందర్శించడమే. ప్రపంచ దేశాల అందగత్తెలు ఈ ప్రాంతాన్ని సందర్శించడంతో అందరి నోళ్లలో ఇప్పుడు లాడ్ బజార్ పేరే వినబడుతోంది. దాంతో పాటు సహజంగానే అమ్మకాలు పెరిగినట్టు స్థానిక వ్యాపారస్తులు చెబుతున్నారు.అయితే.. ఇదే సందర్భాన్ని అవకాశంగా మలచుకున్న గాజుల వ్యాపారులు తమ షాపుల్ని కొత్తగా అలంకరిస్తున్నారు. సందర్శకులను, కొనుగోలుదారులను ఆకర్షించడానికి వింత వింత డిజైన్ల గాజులతో, ట్రెండీ కలర్స్‌తో, శబ్దాన్ని ఇస్తూ మెరిసిపోతున్న వయ్యారపు గాజులతో బజార్‌ను కళకళలాడేలా తీర్చిదిద్దుతున్నారు. పాకిస్థాన్, రాజస్థాన్, లక్నో వంటి తదితర ప్రదేశాల నుంచి తెప్పించిన ప్రత్యేక హ్యాండ్‌మేడ్ గాజులు ఇప్పుడు లాడ్ బజార్‌లో అందుబాటులో ఉన్నాయి.ఎప్పుడూ కళకళలాడుతూ ఉండే చార్మినార్ పరిసరాలు ప్రపంచ అందగత్తెలు రాకతో మరింత కొత్త శోభను సంతరించుకున్నాయి. ఎప్పుడూ సందర్శకులతో హడావిడిగా ఉండే ఈ ప్రాంతం మిస్ వరల్డ్ బావమల సందర్శనతో మరింత సందడిగా మారింది. ఇది ఒక రకంగా నగర అభివృద్ధికి, వ్యాపార లావాదేవీలకు మంచి చేస్తుందని అంటున్నారు స్థానికులు. ప్రపంచ దేశాల సుందరీమణులు చార్మినార్ గాజులపై ఆసక్తి చూపడంపై స్థానిక వ్యాపారులకు కూడా కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్లయింది. దీంతో ఇప్పుడు వివిధ దేశాల పర్యాటకులు కూడా ఈ ప్రాంతానికి రావడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా హైదరాబాద్ నగరంలో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతుండడం.. నగర అభివృద్ధికే కాకుండా తమకు కలిసొచ్చిందని వ్యాపారాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు లాడ్ బజార్ అంటే కేవలం గాజుల మార్కెట్ మాత్రమే కాదు.. గ్లోబల్ గ్లామర్‌కు తెరతీసే అద్దం అవుతుందని, ఇది స్వాగతించదగిన పరిణామం అని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

కాకినాడ మే 13,

కూటమి ప్రభుత్వంలోమహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ ఎంపీ,వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చా ర్జి వంగా గీత పేర్కొన్నారు..కాకినాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలు,చిన్నారులపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నా ఎటువంటి రక్షణా లేదని అన్నారు. మాజీ మహిళా మంత్రి అనే గౌరవం కూడా లేకుండా విడదల రజనీపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడి, చేయి చేసుకోవడం దారుణమని, మహిళల ఆత్మగౌరవం కాపాడతామని చెప్పే కూటమి నాయకులు ఏమైపోయారని మండిపడ్డారు....

సజావుగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ

నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

కోరుట్ల,

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మెట్ పల్లి మండలం ఆరపేట,ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ,మల్లాపూర్ మండల సాతారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో తార్పలిన్ కవర్లు, ఉండాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు పంపాలి, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, డీఎస్పీ డిఎం, మండలాల తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్‌లో విజిలెంట్ హ్యాకర్లు

ఇస్లామాబాద్, మే 13,

భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత ప్రభావం ఇప్పుడు సరిహద్దులకు మాత్రమే పరిమితం కాలేదు. డిజిటల్ ప్రపంచంలో కూడా ప్రతిధ్వనిస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఒక సైబర్ ఆపరేషన్ "ఆపరేషన్ సైబర్ శక్తి" లో భాగంగా భారతీయ హ్యాకర్లు పాకిస్తాన్ అనేక ముఖ్యమైన వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ వ్యవస్థపై పడ్డారు. భారతీయ హ్యాకర్ల దెబ్బకు పాకిస్థాన్‌లోని కీలక వ్యవస్థలు ఆగమాగమయ్యాయి. ఇది భారతీయ ''విజిలెంట్'' హ్యాకర్లు నిర్వహిస్తున్న ఒక అనధికారిక సైబర్ క్యాంపెయిన్. ఇందులో పాకిస్థాన్‌పై డిజిటల్ యుద్ధం చేస్తుంటారు. ఇక్కడ వార్ కోడ్‌లు, కీబోర్డ్‌ల ద్వారా జరుగుతోంది. ఇందులో పాకిస్తాన్‌కు చెందిన అనేక ప్రభుత్వ, రక్షణ సంబంధిత వెబ్‌సైట్‌లను లక్ష్యంగా చేసుకున్నారు. నివేదికల ప్రకారం, ఈ క్యాంపెయిన్‌లో ఫిషింగ్, డేటా బ్రీచ్, వెబ్‌సైట్ డిఫేస్‌మెంట్ వంటి హై-ప్రొఫైల్ సైబర్ దాడులు చేపట్టారు. ఈ మిషన్ వెనుక ఎటువంటి ప్రభుత్వ సంస్థ లేదు, కానీ ఇది స్వతంత్ర హ్యాకింగ్ గ్రూప్, ఇది సరిహద్దులో జరుగుతున్న దుశ్చర్యలకు ఇలా డిజిటల్ ప్రతిస్పందన ఇస్తోంది.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ముందుగా ట్విట్టర్) లో పంచుకున్న సమాచారం ప్రకారం, ఆపరేషన్ సైబర్ శక్తిలో భాగంగా పాకిస్తాన్ జైళ్లకు సంబంధించిన డేటాను లీక్ చేశారు. అంతేకాకుండా, సైనిక ఇంజనీరింగ్ సర్వీసుల డేటాబేస్ కూడా సైబర్ దాడి బారిన పడింది. పాకిస్తాన్ పాత పవర్ ప్లాంట్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని కూడా యాక్సెస్ చేసినట్టు వార్తలు వస్తున్నాయి. అంతేకాకుండా బ్యాంకింగ్ లావాదేవీలకు సంబంధించిన డేటాను కూడా యాక్సెస్ చేశారని వాదన ఉంది. ఈ హ్యాకర్ గ్రూప్ ప్రకారం, వారు ఇప్పటి వరకు 700 కంటే ఎక్కువ పాకిస్తాన్ వెబ్‌సైట్‌లను డౌన్ చేశారు. 1000 కంటే ఎక్కువ అఐఒ నెట్‌వర్క్‌లను యాక్సెస్ చేశారు. ఈ దాడి భారతదేశం నుంచి మాత్రమే కాదు, సింగపూర్, అమెరికా వంటి ప్రదేశాల నుంచి కూడా జరిగింది, దీని వలన అనేక పాకిస్తాన్ సైట్లు అంతర్జాతీయ స్థాయిలో కూడా యాక్సెస్ చేయలేకపోయాయి.2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా, భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారత సైన్యం పాకిస్తాన్‌ను గట్టిగానే దెబ్బ కొట్టింది. ఆ విధ్వంసాన్ని దాచి పెట్టడానికి పాకిస్థాన్ చాలా ప్రయత్నం చేసింది కానీ అది వీలు కావడం లేదు. దీనికి ఉదాహరణ భారత్ దాడిలో ధ్వంసమైన రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఇప్పుడు పనిచేయడం లేదు. అక్కడ మరమ్మత్తు చేపడుతోంది. పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లో ఉన్న ఈ ఎయిర్‌బేస్, ఏకైక రన్‌వేను ఒక వారం పాటు మూసివేశారు. ఎయిర్‌మెన్‌లకు పాకిస్తాన్ సివిల్ ఏవియేషన్ అథారిటీ జారీ చేసిన నోటీసులో ఇది స్పష్టమైంది. మే 18 వరకు కొనసాగుతుంది.రన్‌వేను మూసివేయడానికి కారణం పని పురోగతిలో ఉందని ఔంఒ తెలిపింది. కానీ పాకిస్తాన్ చాకచక్యంగా వ్యవహరించి దానిని మూసివేయడానికి గల కారణాలను చెప్పలేదు. ఇది విమాన కార్యకలాపాలకు అందుబాటులో ఉండదని మాత్రమే చెప్పింది. అందుకే నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌పై భారతదేశం ప్రతీకార దాడి చేసినట్లు స్పష్టమైంది.

మరింత ముందుగా నైరుతి రుతుపవనాలు

హైద్రాబాద్, మే 13,

ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న టైంలో ఐఎండీ గుడ్ న్యూస్ చెప్పింది. అనుకున్న టైం కంటే ముందే రుతుపవనాలు వచ్చేస్తున్నట్టు వెల్లడించింది. ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు నిజంగా ఇది మంచి గుడ్ న్యూస్. మే 30 నాటికి దేశంలోకి రుతుపవనాలు వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కానీ అంతకంటే ముందుగానే వచ్చేస్తున్నట్టు మారిన వాతావరణం బట్టి ఐఎండీ స్పష్టం చేసింది.ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగా అనుకున్న అంచనాలు కంటే నాలుగు రోజులు ముందుగానే వచ్చేస్తున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. మే 15 తర్వాత అండమాన్ నికోబార్ దీవులకు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేశారు. కానీ ఇప్పుడు ఉన్న అనుకూల వాతావరణం చూస్తే ఈ రెండు రోజుల్లోనే వర్షావరణం ప్రారంభంకానుందని స్పష్టమవుతుంది. రేపు లేదా ఎల్లుండి ఉదయం అండమాన్‌కు తాకనున్న రుతుపవనాలు... 25 తర్వాత ఎప్పుడైనా కేరళను తాకబోతున్నాయి. ఇప్పుడు ఉన్న అంచనాల ప్రకారం ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడతాయని చెబుతున్నారు. చాలా ప్రాంతాల్లో గతేడాది కంటే ఎక్కువ వర్షాలు పడతాయని లెక్కలు వేస్తున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఉక్కపోత మధ్య భారత వాతావరణ శాఖ పెచ్చిన గుడ్ న్యూస్ రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం నింపింది. కేరళలో రుతుపవనాల రాక భారతదేశంలో వర్షాకాలం ప్రారంభంగా పరిగణిస్తారు. వ్యవసాయానికి ఈ సీజన్ చాలా ముఖ్యమైంది. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1న వస్తాయి. కానీ ఈసారి మాత్రం చాలా ముందుగానే వస్తున్నట్టు వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. 2020 సంవత్సరంలో భారతదేశంలో జూన్ 1న, 2021 సంవత్సరంలో జూన్ 3న, 2022 సంవత్సరంలో మే 29న, 2023 సంవత్సరంలో జూన్ 8న, 2024 సంవత్సరంలో మే 30న రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. ఇప్పుడు మాత్రం వారం రోజులు ముందుగానే వస్తున్నట్టు లెక్కలు వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని రోజులుగా భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ దంచి కొడుతోంది. సాయంత్రం నాలుగు తర్వాత ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు భయభ్రాంతులకు గురి చేస్తోంది. ఈ అకాల వర్షాలు రైతులకు చాలా నష్టం కలిగించాయి. ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

హాట్ టాపిక్ గా మారిన దామోదర

మెదక్, మే 13,

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాఫిగ్గా మారాయి. తాను కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కాకపోయినా? తనకు ఏం సంబంధం లేకపోయినా జగిత్యాల రాజకీయంపై దామోధర రియాక్ట్ కావడం చర్చనీయాంశంగా మారింది. ఆల్ ఆఫ్ సడెన్ గా జగిత్యాల జిల్లా పర్యటనకు వెళ్లారు మంత్రి దామోధర రాజనర్సింహ. ధర్మపురిలో ఏదో మొక్కు తీర్చుకున్న ఆయన.. జగిత్యాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో రివ్యూ చేశారు.ఆ తర్వాత నేరుగా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అంతవరకు అంతా బాగానే ఉన్నా.. జీవన్ రెడ్డి నివాసంలో మంత్రి మాట్లాడుతూ? కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి పెద్ద అసెట్ అని..అసలు సిసలైన కాంగ్రెస్ వాది అంటూ కామెంట్స్ చేశారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ నేతని..పార్టీలో ఆయన గౌరవాన్ని కాపాడేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానంటూ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.మంత్రి దామోదర రాజనర్సింహ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ఇంచార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కరీంనగర్ జిల్లా రాజకీయాలతో ఆయనకు ఏం సంబంధం లేదు. అయితే రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లాకు వెళ్లిన మంత్రి?మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అంతేకాదు.. జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ సిచువేషన్ సెన్సిటీవ్ గా ఉన్నప్పటికీ? జీవన్ రెడ్డికి మద్దతుగా ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు.అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచే అక్కడ సీనియర్‌నేత మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య పరిస్థితి ఉప్పు, నిప్పులా మారింది. ఇద్దరు నేతల మధ్య మాటలయుద్ధం రోజు రోజుకు తారాస్థాయికి చేరుతోంది. ఇద్దరి మధ్య పచ్చిగడ్డి భగ్గుమనేలా పరిస్థితి తయారైందట. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి దామోదర జీవన్‌రెడ్డికి మద్దతుగా కామెంట్స్ చేయడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. అసలు జీవన్ రెడ్డి విషయంలో ఇన్ని రోజుల తర్వాత మంత్రి దామోదర ఇప్పుడే ఎందుకిలా కామెంట్స్ చేశారన్నదానిపై రకరకాల ఊహాగానాలు విన్పిస్తున్నాయి.మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కొంత కాలంగా చేస్తున్న కామెంట్స్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని ఇరుకున పెట్టే విధంగా ఉంటున్నాయనే చర్చ పార్టీవర్గాల్లో విన్పిస్తోంది. పార్టీ ఫిరాయింపులతో పాటు తరచూ ఏదో ఒక ఇష్యూపై జీవన్‌రెడ్డి కామెంట్స్ చేస్తున్నారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు పార్టీలో ముఖ్యమైన నేతలు కూడా జీవన్‌రెడ్డి విషయంలో అంటీముట్టనట్టే వ్యవహరిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.ఇన్నాళ్లు జీవన్ రెడ్డి విషయంలో ఎప్పుడూ స్పందించని దామోధర ఇప్పుడు ఆయనను వెనుకేసుకొస్తూ మాట్లాడ్డం వెనుక మరేదో ఉందనే టాక్ నడుస్తోంది. ఈ మధ్య జరిగిన ఐఏఎస్ బదిలీల విషయంలో ఆరోగ్య శాఖలోని ఇద్దరు అధికారులను మంత్రికి సంబంధం లేకుండా బదిలీ చేశారనే చర్చ నడుస్తోంది. అప్పటినుండి రగిలిపోతున్న దామోధర?ఇప్పుడిలా రియాక్ట్ అయ్యారనే టాక్ విన్పిస్తోంది.అయితే కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డికి, ఎమ్మెల్యే సంజయ్ కి మధ్య అస్సలు పొసగడంలేదని బహిరంగ రహస్యమే. సీఎం రేవంత్ రెడ్డి మనిషిగానే ఎమ్మెల్యే సంజయ్ కి ముద్ర పడింది. సంజయ్ సైతం నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం నేరుగా సీఎంనే సంప్రదించి నిధులను మంజురు చేయించుకుంటున్నారట.అయితే సంజయ్ కుమార్ కి, జీవన్ రెడ్డికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరిన ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి దామోదర చేసిన కామెంట్స్ ఇప్పుడు కాకపుట్టిస్తున్నాయి. దీనిపై సంజయ్ కుమార్ వర్గం అసహనం వ్యక్తం చేస్తుండగా?అటు సీయం రేవంత్ ఈ అంశంపై ఎలా రియాక్ట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది.

ఆంధ్రావాళ్లు...నాన్ లోకల్ టాప్ ర్యాంక్ వచ్చిన లాభం లేదు

హైదరాబాద్, మే 13

తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన ఏపీ విద్యార్థులకు బ్యాడ్‌న్యూస్. టాప్ ర్యాంకులు సాధించినా సీట్లు మాత్రం రావు. ఈ విద్యా సంవత్సరం నుండి అమల్లోకి వస్తున్న కొత్త నిబంధనల ప్రకారం వారికి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లు పొందే అవకాశం లేదు. విభజన చట్టంలోని పదేళ్ల గడువు ముగియడంతో.. తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కన్వీనర్ కోటాలోని 85 శాతం సీట్లు స్థానికులకు కేటాయిస్తుండగా.. మిగిలిన 15 శాతం స్థానికేతర కోటా సీట్లు కూడా తెలంగాణ మూలాలున్న కుటుంబాల విద్యార్థులకే దక్కుతాయి.అంటే ఏపీ సహా.. ఇతర రాష్ట్రాల విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులైతేనే వారు ఈ కోటాకు అర్హులు. గత పదేళ్లలో ఏటా ఈ 15 శాతం కోటాలో 3,500 నుండి 4,000 సీట్లు ఏపీ విద్యార్థులకు దక్కేవి. ఈసారి ఆ అవకాశం లేకపోవడంతో తెలంగాణ విద్యార్థులకు ఆ మేరకు ప్రయోజనం చేకూరనుంది. దీనివల్ల ఈసారి మంచి కాలేజీల్లో కటాఫ్ ర్యాంకులు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలో ఇంటర్ చదివినప్పటికీ.. స్థానిక కోటా కింద సీటు పొందాలంటే విద్యార్థులు 6 నుండి ఇంటర్ వరకు ఏడేళ్లలో నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలి. దీంతో హైదరాబాద్‌లోని కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ చదివిన చాలా మంది ఏపీ విద్యార్థులు స్థానికేతరులుగా పరిగణించబడతారు. వారు మంచి ర్యాంకులు సాధించినా.. కన్వీనర్ కోటా సీటు మాత్రం పొందలేరు.విజయవాడలోని కాలేజీల్లో చదివిన విద్యార్థులు ప్రాక్టీస్ కోసం తెలంగాణ ఎంసెట్ రాసినా.. వారు కూడా ప్రవేశానికి అర్హులు కాదు. నిజానికి ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు చాలా మంది జేఈఈ మెయిన్‌లోనూ మంచి ర్యాంకులు పొందినవారే. వారు ఐఐటీలు లేదా టాప్ ఎన్ఐటీల్లో సీట్లు పొందుతారు. కాబట్టి, ఎంసెట్‌లో టాప్ ర్యాంకులు సాధించిన తెలంగాణ విద్యార్థులు కూడా ఇక్కడ చేరేది చాలా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

దుబాయిలో ట్రావెల్ బ్యాన్ కేసులో జైలు పాలయిన ఎల్లాపూర్ వాసి

సీఎంఓ ద్వారా పరిష్కారానికి జి. చిన్నారెడ్డి హామీ

జగిత్యాల, :యూఏఈ దేశంలోని దుబాయిలో జగిత్యాల జిల్లావాసి ఒకరు తన బ్యాంకు ఖాతాను ఇతరులు దుర్వినియోగం చేసిన కేసులో ట్రావెల్ బ్యాన్ కు గురై జైలు పాలయిన సంఘటన ఇటీవల జరిగింది. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మధుకర్ (27) అనే యువకుడి ఖాతా ద్వారా ఎవరో లావాదేవీలు జరిపినందున అజ్మాన్ లోని కోర్టు అతనిపై ప్రయాణ నిషేధం (ట్రావెల్ బ్యాన్) విధించింది. మధుకర్ తల్లిదండ్రులు మల్లవ్వ, అంజయ్యలు మంగళవారం హైదరాబాద్, బేగంపేట ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట ఒక వినతి పత్రం సమర్పించారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచన మేరకు ప్రజాభవన్ కు చేరుకున్న వారికి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకరించారు. సీఎంఓ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని ప్రజావాణి ఇంచార్జి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశంలో జైలు పాలయిన మధుకర్ కు కాన్సులర్ (దౌత్య) సహాయంతో పాటు న్యాయవాదిని సమకూర్చి ఉచిత న్యాయ సహాయం అందించి ఇండియాకు వాపస్ తెప్పించాలని వారు అభ్యర్థించారు. న్యూ ఢిల్లీ లోని భారత విదేశాంగ శాఖతో, దుబాయి లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి తన కుమారుడిని ఆదుకోవాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వినతి పత్రం ప్రతిని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యాయ సేవాధికార సంస్థ) కు కూడా పంపారు.

రేవంత్ టార్గెట్ గా హైడ్రాపై ఈటెల బాణాలు

హైదరాబాద్, మే 13,బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌పై ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా.. ఇళ్లు కూల్చడమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటారు.. అని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలు నిర్లక్ష్యం చేసి.. హైడ్రా పేరుతో పక్కా ఇళ్లను కూలగొట్టే పనిలో ఉన్నారని.. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు. 1965లో అల్వాల్‌లో ఏర్పడిన కాలనీనిలో ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తూ.. గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అక్కడ జనావాసాలకు ఆస్కారం లేదని.. అప్పుడు ఇల్లు కట్టుకున్నారని వివరించారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోందని ఈటెల వ్యాఖ్యానించారు.'ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. మేం ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నడు. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చినవాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా స్టేట్‌మెంట్ ఇస్తున్నడు. ఇంటెలిజన్స్ వ్యవస్థను అడిగినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తారు. అయినా ఎందుకు వినడం లేదు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటరు. ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నరు.. క్రాక్ అని. ఇలానే నల్లచెరువులో హైడ్రాతో ఇల్లు కూలగొట్టినప్పుడు.. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది' అని ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు.'ప్రజలు కంటివీాద కునుకు లేకుండా బాధపడ్తుంటే.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వేవాళ్లను సైకో అంటరు. కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది. కానీ అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటరు. నేను ఆనాడు ఏ పైఅధికారితో మాట్లాడినా కూడా.. కూలగొట్టడం లేదని, ఆక్రమించుకోవడం లేదని చెప్పారు. చివరకు కిరాయికి ఉండే వాళ్లతో దొంగ స్టేట్ మెంట్లు ఇప్పించారు' అని ఈటెల మండిపడ్డారు.'గత 5-10 ఏళ్ల కిందట నిర్మించిన ఇండ్లను, కట్టడాలను కూలగొట్టమని హైడ్రా ప్రకటించింది. మల్లీ బాచుపల్లి, ప్రగతి నగర్‌లో 5-7 అంతస్థుల భవనాలను కూలగొడతామని నోటీసులిచ్చారు. అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆర్తనాదాలు పెట్టారు. మచ్చబొల్లారంలో 133 డివిజన్‌లో ఒక హిందూ శ్మశానవాటికతో పాటు.. ముస్లిం శ్మశానవాటికలు ఉన్నాయి. ఇవి గవర్నమెంట్ భూమిలో వెలిసినవి కాదు. ఈ శ్మశాన వాటిక కోసం సామల వెంకట్ రెడ్డి అనే భూదాత 20 ఎకరాల భూమి కొని.. 5 ఎకరాల భూమి ముస్లిం శ్మశానవాటికకు, 15 ఎకరాల భూమిని హిందూ శ్మశానవాటికకకు ఇచ్చారు. మచ్చబొల్లారం చుట్టూ 55 కాలనీలు ఉంటాయి. అక్కడ భూముల్లో కూడా కూల్చివేతలు చేశారు' అని రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.'రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి. నేను ఆరు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన మాజీ ఆర్థిక మంత్రిని. సంవత్సరానికి రూ.5 వేలు కూడా అదనంగా ఖర్చుపెట్టే ఆస్కారం లేదని రేవంత్ రెడ్డికి చెప్పిన. 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులకు అనేక రకాలుగా అబద్ధాలు చెప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి. 15 నెలల పాలనలోనే ప్రజలకు ఈ విషయం అర్థమైంది' అని ఈటెల వ్యాఖ్యానించారు.

==========

శ్రీవాణి దర్శన టికెట్లపై దుష్ప్రచారం సరికాదు : టీటీడీ

తిరుమలలో ఆఫ్‌లైన్ లో ఇస్తున్న శ్రీవాణి దర్శన టికెట్ల మిగిలిపోయాయంటూ సోషియల్ మీడియాలో కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని టీటీడీ పేర్కొంది. వాస్తవానికి ఆన్ లైన్‌లో 500 టికెట్లు, తిరుపతి ఎయిర్ పోర్ట్ లో 200 టికెట్లను అందుబాటులో ఉంచగా ఎప్పటికప్పుడు భక్తులు బుక్ చేసేసుకుంటున్నారు.ఏరోజు కూడా ఆన్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిన సందర్భం లేదు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు 800 టికెట్లను భక్తులకు ఆఫ్ లైన్ లో జారీ చేస్తున్నారు. గత కొన్ని రోజుల్లో ఆఫ్ లైన్ లో వదుల సంఖ్యలో తగ్గాయేకాని,కొందరు వ్యక్తులు సోషియల్ మీడియాలో గతవారం రోజుల్లో వందల సంఖ్యలో టికెట్లు మిగిలిపోయినట్లు ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం. అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం తగదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

గుంటూరు నగరంలో కార్డెన్ సెర్చ్

గుంటూరు

గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రామిరెడ్డి తోటలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగింది. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్ చేశారు. 66 ద్విచక్ర వాహనాలు మరియు 3 ఆటోలను స్వాధీన పరుచుకున్నారు. అనుమానిత వ్యక్తులు వద్ద నుంచి వేలిముద్రలు సేకరించారు. వారిలో నలుగురు రౌడీ షీటర్లు, ఇతర ప్రాంతం నుంచి వచ్చిన ఒక పాత నేరస్తుడు ఉన్నట్లుగా గుర్తించారు. నగరం, జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయడానికి నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు వెల్లడించారు.

పౌర్ణమి సందర్భంగా తిరుమలలో గరుడ సేవ

తిరుమల మే 13,

తిరుమలలో పౌర్ణమి గరుడసేవ అత్యంత వైభవంగా జరిగింది గరుడ వాహనం పైన తిరుమల శ్రీవారు తిరువీధుల్లో ఊరేగారు స్వామివారిని చూడడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవడం జరిగింది వేసవి సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది బ్రహ్మోత్సవాల్లో గరుడ వాహన సేవను తిలకించలేని భక్తులు ఈ గరుడ సేవలో పాల్గొని స్వామివారి వాహన సేవను తిలకించి మ్రొక్కులు చెల్లించుకున్నారు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టీటీడీ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది

15న పిడుగురాళ్లలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పిడుగురాళ్ల,

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈనెల 15వ తేదీన గురువారం ఉదయం 9 గంటలకు పిడుగురాళ్ల పట్టణంలోని మన్యం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ప్రభుత్వం లత పాఠశాల నందు నిర్వహించడం జరుగుతుందని పిడుగురాళ్ల మండల తహసిల్దార్ మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు హాజరుకానున్నట్లు తహసిల్దార్ మధుబాబు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారని తహసిల్దార్ మధుబాబు తెలిపారు.

పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్ అందజేత:

కరీంనగర్

ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి కుటుంబానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి కరీంనగర్ కమిషనరేట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ గత డిసెంబర్ నెలలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. రాజిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్పస్ ఫండ్ ద్వారా మంజూరైన ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబానికి కొంతైనా ఊరట కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, బి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. మృతి చెందిన రాజిరెడ్డి భార్య వజ్రమ్మకు కమిషనర్ స్వయంగా చెక్కును అందజేశారు. ఈ విషాద సమయంలో పోలీస్ శాఖ తమకు అండగా నిలవడం పట్ల వజ్రమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

రేవంత్ రెడ్డి ధాన్యపు రాశులను గాలికి వదిలేసి అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నాడు

:హైదరాబాద్ అందాల పోటీల కోసం రివ్యూలు చేస్తున్నాడు అందాల భామలకు కుక్కలు కనబడకుండా కుక్కలను ఎత్తుకు పోయి చంపుతున్నారు. కాని దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం రివ్యూ చేయడానికి కనీస సమయం లేదు,వేలాది మంది పోలీసులను, ప్రభుత్వ అధికారులను నియమించి అందాల రాశులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నాడు కానీ రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

ఐటీ కారిడార్లలో అండర్ పాస్‌లు

హైదరాబాద్, మే 13

ప్రపంచ వ్యాప్త కంపెనీలకు కేంద్రంగా మారిన ఐటీ కారిడార్‌కు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఉద్యోగులు అనేక రవాణా మార్గాల ద్వారా ప్రతిరోజు రాకపోకలు సాగిస్తున్నారు. మెట్రో రైలు.. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నప్పటికీ, అవి ఉద్యోగుల అవసరాలకు తగినంతగా లేవు. దీని కారణంగా.. చాలా మంది ఉద్యోగులు కంపెనీల క్యాబ్‌లు, బస్సులు.. వారి సొంత వాహనాలైన కార్లు, ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారు. ఇది సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోంది. ఈ సమస్యను గుర్తించిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. ప్రస్తుత అవసరాలను పరిగణనలోకి తీసుకోవడమే కాకుండా.. భవిష్యత్తులో తలెత్తే ట్రాఫిక్ సమస్యలను కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, తెలంగాణ(న్)్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి.. ఇతర ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి అధికారులతో కలిసి రోడ్ల విస్తరణతో పాటు ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయంగా కొత్త లింక్ రోడ్లను నిర్మించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. సైబరాబాద్ పరిధిలోని వివిధ ఐటీ సెజ్‌లలో తెలంగాణ(న్)్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మౌలిక సదుపాయాలను అందిస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్, నార్సింగ్, మణికొండ మునిసిపాలిటీ, తెల్లాపూర్ మునిసిపాలిటీలు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాయి. ప్రతిరోజు రోడ్లపై ట్రాఫిక్ పరిస్థితులను అధ్యయనం చేసిన పోలీసులు, ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయంగా కొత్త లింక్ రోడ్లను అభివృద్ధి చేయాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా.. గచ్చిబౌలి రాంకీ టవర్స్ నుండి కొండాపూర్ డిఎల్ఎఫ్ సెజ్ మీదుగా ట్రిపుల్ ఐటీ జంక్షన్ వరకు ఉన్న రహదారిని విస్తరిస్తే.. భవిష్యత్తులో గచ్చిబౌలి ప్రధాన కూడలిలో ట్రాఫిక్ గణనీయంగా తగ్గుతుందని పోలీసులు సూచించారు. మాదాపూర్ రత్నదీప్ నుండి రహేజా మైండ్ స్పేస్ ఐటీ సెజ్ మీదుగా టీ హబ్ జంక్షన్ రోడ్డుకు కలిపేలా కొత్త రహదారిని అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదించారు.రాయదుర్గం మైండ్ స్పేస్ జంక్షన్ సమీపంలోని టీ హబ్ వైపు నుండి ఓఆర్ఆర్ గచ్చిబౌలికి వెళ్లే మార్గంలో మరొక అండర్ పాస్ నిర్మిస్తే, జూబ్లీహిల్స్ నుండి దుర్గం కేబుల్ బ్రిడ్జి మీదుగా వచ్చే ట్రాఫిక్ సాఫీగా ఓఆర్ఆర్ మీదుగా గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, నానక్ రాంగూడ వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు అధికారులకు వివరించారు. సత్వా నాలెడ్జ్ క్యాపిటల్ నుండి హయత్.. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని హయత్ నుండి వేవ్ రాక్ వరకు రహదారి విస్తరణ చేపట్టాలని ట్రాఫిక్ జాయింట్ సీపీ సూచనలు చేశారు.వీటితో పాటు.. పాదచారుల భద్రత కోసం గచ్చిబౌలి, ఐకియా వంటి ప్రాంతాల్లో అండర్ పాస్‌లతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని, పాదచారులకు సురక్షితమైన రోడ్డు దాటడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించారు. ఫుట్‌పాత్‌లను పాదచారులకు అనుకూలంగా రూపొందించాలని కూడా ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

వరంగల్ నుంచి రెండు వందేభారత్ ట్రైన్స్

వరంగల్, మే 13,

వరంగల్ ప్రజలకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. మే నెల చివరి నాటికి రెండు వందే భారత్ స్లీపర్ రైళ్లు వరంగల్ మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లు ప్రయాణికులకు విమాన ప్రయాణ అనుభూతిని అందించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడ్డాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ – విశాఖపట్టణం – సికింద్రాబాద్ మధ్య వరంగల్ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు విజయవంతంగా నడుస్తున్నాయి.వీటికి అదనంగా స్లీపర్ తరగతి వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ రైళ్లలో కూర్చుని ప్రయాణించేందుకు చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ తరగతులు ఉన్నాయి. అయితే.. కొత్తగా ప్రవేశపెట్టనున్న స్లీపర్ రైళ్లు రాత్రి వేళ ప్రయాణించే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటాయి.వందే భారత్ రైళ్లు చాలా వేగంగా ప్రయాణిస్తున్నాయన్న సంగతి తెలిసిందే.. అయితే పడుకొని ప్రయాణించడానికి అవకాశం లేదని చాలా మంది ప్రయాణికులు నిరుత్సాహానికి గురవుతున్నారు. దూరం వెళ్లే వారు అంత సమయం కూర్చొని వెళ్లేందుకు ఇష్టపడటం లేదు.. దీంతో కొత్తగా ప్రవేశపెట్టే వాటిలో ఈ సౌకర్యం ఉండనుంది. ఇక ఏం చక్కా పడుకొని మీ జర్నీని స్టార్ట్ చేయవచ్చు.స్లీపర్ రైలు ట్రయల్ రన్.. 180 కిలో మీటర్ల వేగంతో దూసుకెళ్లిందిగంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. మొదటి దశలో దేశవ్యాప్తంగా 9 రైళ్లు ప్రవేశపెడుతున్నారు. తెలుగు రాష్ట్రాలకు 2 రైళ్లు కేటాయించారు. రెండు రైళ్లు వరంగల్ మీదుగా ప్రయాణిస్తాయి. ఒకటి విజయవాడ నుండి అయోధ్య (వారణాసి) వరకు, మరొకటి సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు నడుస్తాయి. ప్రతి రైలులో 16 బోగీలు ఉంటాయి .రైల్వేశాఖ ఈ రైళ్ల టికెట్ ధరలు, ఆగే స్టేషన్ల వివరాలను ఇంకా వెల్లడించలేదు. ఈ నెలాఖరులోగా వీటిని ప్రారంభించే అవకాశం ఉందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. వరంగల్ మీదుగా స్లీపర్ వందే భారత్ రైళ్లు ప్రారంభం కానుండటం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పడుకొని వందేభారత్ రైళ్లో ప్రయాణించాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

కేశినేని నాని అక్రమాలపై సిబిఐ డైరెక్టర్ కు లేఖ

ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాస్

విజయవాడ

కేశినేని నాని అక్రమాలపై సిబిఐ డైరెక్టర్ కు లేఖ రాస్తున్నాం. సమగ్ర విచారణ జరిపించాలి అని సిబిఐ వారిని కోరుతున్నామని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు అయన ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం లో మీడియా తో మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్దేశ పూర్వకం గా కేశినేని నాని బ్యాంకు ఋణం ఎగకోట్టాడు. గత పది ఏళ్ళు ఎంపీ పదవి ని అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరానికి కేశినేని నాని పాల్పడ్డాడు. ప్రజా జీవితం లో వున్నా వాళ్ళు మాట్లాడే మటలు వ్యక్తి గత వ్యాపార విషయాలు ప్రజలు గమనిస్తారు. మాజీ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని గారు ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని గారు పై బురద చల్లే కార్యక్రమం గుడ్డ కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మెడికల్ క్యాంపులు జాబ్ మేళాలు అన్నా కాంటీన్ లు అనేక సేవా కార్యక్రమలు చేసారని అన్నారు.

ఇలాంటి వ్యక్తి పై బురద చల్లి లిక్కర్ స్కాం ను డైవర్ట్ చేస్తున్నారు. ఒక కంపెనీ పెట్టి ఋణం తీసుకుని బ్యాంకుని మోసం చేసి కంపెనీ పేరుమర్చి భార్య భర్తలు ఇద్దరు పేరులు మార్చి తన దగ్గర పని చేసి ఇద్దరినీ డైరెక్టర్స్ గా పెట్టారు. ఆదాయాన్ని డైవర్ట్ చేసి ఆంధ్ర క్యాంటీన్ ప్రైవేట్ లిమిటెడ్ అని కూతుర్లని పెట్టి అక్కడ మోసం చేసారు. ఏదొక సంస్థను అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరాలకి పాల్పడింది కేశినేని నాని. గత 10 సంవత్సరాలు రాజకీయ పదవిని అడ్డం పెట్టుకుని దుర్వినియోగనికి పాల్పడ్డడు. బ్యాంక్ పేరు బ్యాంక్ వివరాలు షెల్ కంపెనీల వివరాలు అన్ని చూపిస్తున్నాం కాబట్టి పూర్తి స్థాయి విచారణ జరపాలి. రెండు సార్లు టికెట్ ఇచ్చిన పార్టీకి వెన్నుపోటు పొడిచాడు. రాజకీయాల్లో లేను అంటూనే ఒక రాజకీయ ఎజెండా తో లిక్కర్ స్కాం విషయాన్నీ పక్క దారి పట్టిస్తున్నారు. గత సంవత్సర కాలం లో ఏనాడుయినా విజయవాడ అభివృద్ధి గురించి మాట్లాడరా. కేశినేని చిన్ని వెనుకబడిన ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. తిరువూరు మైలవరం నందిగామ జగ్గయ్యపేట ప్రాంతాలలో యువతను ప్రోత్సహం అందిస్తున్నారు. కేశినేని నాని ఇప్పటికైనా విమర్శలు మాని నైతిక విలువ కాపాడుకోండి. టీం ఎన్టీఆర్ జిల్లా లో 7 మంది శాసన సభ్యులు ఈ 11 నెలల కాలం లో చిన్ని చేసిన అభివృద్ధి ఏంటో చెబుతాం. మీరు 10 సంవత్సరాలు చేసింది ఏంటని ప్రశ్నించారు.

మన మిత్ర తో మరింత మెరుగైన సేవలు

రాయచోటి, మే 13:

వాట్సాప్ ద్వారా ప్రభుత్వ పాలనలో భాగంగా వాట్సాప్ మనమిత్ర స్టాండీని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మంగళవారం రాయచోటి కలెక్టరేట్లో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తోందన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం దాదాపు 300కు పైగా ప్రభుత్వ సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందేందుకు 9552300009 నెంబర్ కు వాట్సాప్ లో "హాయ్" అనే మెసేజ్ పెడితే సరిపోతుందని, తర్వాత వాట్సాప్ లో వచ్చే నూచనల ప్రకారం ప్రజలు తమకు కావలసిన సేవలను పొందచ్చన్నారు. ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా రెవెన్యూ, ఏపీఎస్ఆర్టీసీ, టీటీడీలో బుకింగ్, అన్నా క్యాంటీన్లో టోకెన్ బుకింగ్, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ స్టేటస్, పంచాయతీరాజ్ సేవలు, తదితర సేవలను పొందొచ్చన్నారు. ఈ సందర్భంగా జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి మాట్లాడుతూ వాట్సాప్ మనమిత్ర స్టాండిలను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేస్తామని, దానిమీద ఉన్న క్యూ ఆర్ కోడును స్కాన్ చేయడం ద్వారా లేదా 9552300009 నెంబర్కు వాట్సాప్ లో హాయ్ మెసేజ్ పెట్టడం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ను ఉపయోగించుకోవచ్చు అన్నారు. ప్రజలకు అవసరమైన వివిధ పౌర సేవలను సులభంగా మరియు సమర్థవంతంగా అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ వార్డు సచివాలయ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, ఆ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.అనంతరం పౌరసరఫరాల శాఖ అధికారితో జిల్లాలో అమలవుతున్న పౌరసరఫరాల శాఖ పనితీరుపై సమీక్ష చేశారు కలెక్టర్ (పౌరసరఫరాలు), అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు నిత్యఅవసర వస్తువుల ధరలు నియంత్రించేనీదుకు చర్యలు తీసుకొంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలిపారు. ది. తేది. 12.05.2025 న ఆయన తన కార్యాలయములో హోల్ సేల్ వ్యాపారులతో సోమవారం సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపిక చేసిన 22 రకాల నిత్యవసర సరుకులు, మరియు కూరగాయలు మరియు 16 రకాల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు సేకరిస్తున్నట్లు తెలిపినారు. ప్రతి దుకాణము వద్ద సరుకుల ధరల పట్టిక, ఆదే విధనీగా నిల్వల వివరాలు ప్రచురించాలన్నారు కేంద్ర ప్రభుత్వ పోర్టల్ పై నిల్వ వివరాలు, నమోదు చేయాలని చెప్పారు. అక్రమనీగా సరుకులు నిల్వ ఉంచి నల్లబజారుకు తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకొంటామని తెలియజేయడమైనది.నిత్యఅవసర వస్తువుల ధరలు ప్రస్తుతనీ నిలకడవున్నాయని, ఇటేవల ఇండియా పాక్ దేశాల మద్య ఉద్రిక్తతల నేపద్యంలో నిత్యఅవసర వస్తువుల లభ్యత, ధరల పై సామజిక మధ్యమాలలో వస్తున్న వార్తలను నమ్మ వద్దని, అలాగే పెట్రోల్, డీజిల్ ఎటువంటి కొరత లేదని తెలియజేసినారు.

పాదదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీ

వనపర్తి

సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న 29 మందికానిస్టేబుళ్లకు

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మీరు కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం అధికారుల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు ప్రజలకు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుళ్ళు మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి గారికి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక ,సంఘ వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాధారణం అని అన్నారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సూపరింటెంట్, ఇంతియాజ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కిషోరి వికాసం సమ్మర్ కాంపైన్ కార్యక్రమం

చాగలమర్రి

చాగలమర్రి లో 2,3,5, సచివాలయ పరిధిలోని కిషోరి బాలికలకు, బాలురకు బాలల యొక్క హక్కులు, చట్టాలు, పోక్సో చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమానికి డిసిపిఓ స్వప్న ప్రియదర్శిని హాజరై పోక్సో చట్టం గురించి బాలల హక్కుల చట్టాల గురించి తెలియజేశారు. బాల్య వివాహాలు జరిగినప్పుడు అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకపోయినా , అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకపోయిన వారికీ పెళ్లి చేసి కాపురానికి పంపితే అబ్బాయి తరపు వారు అబ్బాయి తల్లిదండ్రులు అబ్బాయికి సంబంధించి పెళ్లికి సహకరించిన వారందరికీ కూడా 2 సంవత్సరంలు జైలు శిక్ష, మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని, ఫోక్సో చట్టం అమలు జరిగితే అబ్బాయికి 07 సంవత్సరంల నుంచి 20 సంవత్సరం ల వరకు జైలు శిక్ష విధించబడుతుందని డిసిపిఓ స్వప్న ప్రియదర్శిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల మహిళా పోలీసులు , ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు,మరియు కిశోర బాలికలు పాల్గొనడం జరిగింది.

అగ్రహారం జాతరకు ఏర్పాట్లు

శ్రీకాళహస్తి మే 13

నేడు గంగమ్మ జాతర పట్టణంలోని బి.పి అగ్రహారం గంగ జాతర సందర్భంగా ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర అయిన తరువాత రోజున ఇక్కడ వేడుకలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. పట్టణానికి సమీపంలోని ఎ. ఎం పుత్తూరులో జ్యోతి గంగమ్మ మహోత్సవం అత్యంత సంబరంగా జరపనున్నారు. ఈ సందర్భంగా అగ్రహారం ఎ. ఎం పుత్తూరు వద్ద విద్యుద్దీపాలతో కటౌట్లు ఆకర్షనియంగా ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం వట్టణంలోని పొన్నాలమ్మకు విశేష రీతిలో పొంగళ్లు పెట్టి మహిళలు మొక్కులు తీర్చుకొనున్నారు. అర్ధరాత్రి న అగ్రహారంలో గంగమ్మ ఉత్సవమూర్తికి విశేష అలంకరణలు చేపట్టనున్నారు. ఎ. ఎం పుత్తూరులోని జ్యోతి గంగమ్మను సర్వాలంకృతంగా అలంకరించి జాతర వేడుకలు జరపనున్నారు. ఈ విశేషత సందర్భంగా స్థానికులతో పాటు బయటి నుంచి వచ్చే భక్తులు గంగమ్మను దర్శించుకుని మొక్కులు సమర్పించుకోవడం విశేషం

బీసీ చైతన్య సదస్సును విజయవంతం చెయ్యండి.. బీసీ పెడరేషన్ (ఃఅఱ) రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు.

వనపర్తి కొత్తకోట మండలంలోని అమడ బాకుల గ్రామంలో నేడు బీసీ పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు బీసీఎఫ్ నాయకులతో పాటు వెళ్ళి కుల సంఘాల పెద్దలను కలిసి ఈ నెల 22వ తేదీన కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో చేపట్టబోయే "బీసీ చైతన్య సదస్సు" గురించి వివరించి. బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ ప్రజలందరూ కలిసి అధిక సంఖ్యలో విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఖీఓఈ జిల్లా అధ్యక్షులు ఖదీర్ పాషా, ఃఅూఈ వనపర్తి జిల్లా అధ్యక్షులు నాయిని రాము, ఃఅఱ కొత్తకోట మండల అధ్యక్షులు దారమెని గంగాధర్ కొత్త, కోటతదితరులు పాల్గొన్నారు.

గుట్కా తయారీలో వాడేవి ఇవే..

తింటే డైరెక్ట్‌గా నిత్య నరకానికే !!

గుట్కా, ఖైనీ తినే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. అదే స్థాయిలో అనారోగ్యానికి గరవుతున్న వారు సైతం పెరుగుతోన్నారు. వీటిలో వాడే పదార్థాలు సైతం ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అంతేకాదు..వివిధ రకాల క్యాన్సర్ల బారిన పడుతోన్న వారి సంఖ్య భారీగా పెరిగింది.దేశవ్యాప్తంగా పాన్ పరాగ్, గుట్కా ఖైనీ తినే వారి సంఖ్య రోజూ రోజుకు పెరుగుతోంది. మరి ముఖ్యంగా ఉత్తర భారతంలో వీటిని వినియోగించే వారి సంఖ్య అత్యధికంగా ఉంది. ఈ ఉత్పత్తులు వివిధ రకాల పదార్థాలతో తయారు చేస్తారు. ఇవి రుచి, సుగంధంతోపాటు మత్తును సైతం కలిగిస్తాయి. అయితే ఈ ఉత్పత్తులు.. ఆరోగ్యానికి హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వీటిని వేటితో తయారు చేస్తారంటే..సాధారణ పదార్థాలురజనీగందా, పాన్ పరాగ్‌తోపాటు ఖైనీ వంటి ఉత్పత్తులు ప్రధానంగా పొగాతో తయారు చేస్తారు. వీటి రుచితోపాటు ఆకర్షణ కోసం అనేక పదార్థాలు కలుపుతారు. ఈ ఉత్పత్తులు బ్రాండ్‌ను బట్టి కొంత భిన్నంగా ఉన్నప్పటికీ.. వీటిలో ఉపయోగించే పదార్థాలు మాత్రం ..పొగాకు (టొబాకో) ఈ ఉత్పత్తులలో ప్రధానంగా పొగాకు ఉపయోగిస్తారు. రజనీగందా, పాన్ పరాగ్‌లో సన్నగా పొడిగా చేసిన పొగాకు లేదా పొగాకు సారంతో వీటిని వినియోగిస్తారు. ఇక ఖైనీలో మాత్రం తడి లేదా సన్నగా కత్తిరించిన పొగాకు ఆకులు వాడతారు. పొగాకులో ముఖ్యంగా నికోటిన్ ఉంటుంది. ఇది మత్తు కలిగిస్తుంది. దీంతో త్వరగా ఈ వ్యసనానికి బానిసలవుతారు.సున్నంఖైనీ, రజనీగందా తయారీలో సున్నం (కాల్షియం హైడ్రాక్సైడ్) విస్తృతంగా వినియోగిస్తారు. ఇది పొగాకులోని నికోటిన్‌ను విడుదల చేయడంలో సహాయపడుతుంది. దీని వల్ల వినియోగదారునికి త్వ రగా మత్తు కలుగుతుంది. వీటిని తరచూ తీసుకోవడం వల్ల నోటిలోని శ్లేష్మ పొరలను దెబ్బ తింటాయి. దీర్ఘకాల వినియోగం కారణంగా.. నోటి క్యాన్సర్‌కు దారి తీస్తుందని పలు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.తమలపాకుపాన్ పరాగ్, రజనీగందాలో తమలపాకు సారం లేదా వాటి పొడిని ఉపయోగిస్తారు. ఇది సాంప్రదాయ పాన్ రుచిని అందిస్తుంది. ఇక తామలపాకు ఆల్కలాయిడ్స్ కలిగి ఉంటుంది. ఇవి మత్తును కూడా పెంచుతోంది.వక్క (సుపారి) ఈ ఉత్పత్తుల తయారీలో వక్కను వినియోగిస్తారు. వక్కను సన్నగా కత్తిరిస్తారు. లేదా పొడిగా ఉపయోగిస్తారు. వక్క ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఇది వ్యసనానికి దారి తీస్తుంది. తరచూ వక్కపొడిని వినియోగించడం వల్ల నోటి ఆరోగ్యానికి హాని కలుగుతోందని హెచ్చరిస్తున్నారు. ఇక మసాలా దినుసులు, సుగంధ ద్రవ్యాలు వినియోగం.. రుచి, సువాసనల కోసం.. లవంగం, యాలకులు, దాల్చిన చెక్క, జాపత్రి, కుంకుమపువ్వు వంటి సుగంధ ద్రవ్యాలు వినియోగిస్తారు.తీపి పదార్థాలురజనీగంద, పాన్ పరాగ్‌లో రుచి కోసం చక్కెర, గ్లూకోజ్ లేకుంటే.. కృత్రిమ స్వీటెనర్లు ఉపయోగిస్తారు. ఇక కొన్ని బ్రాండ్లు అయితే తేనె లేదా బెల్లం సారాన్ని వీటి కోసం వినియోగిస్తారు.మెంథాల్, ఇతర సుగంధ రసాయనాలుమెంథాల్ లేదా పిప్పరమింట్ సారం ఈ ఉత్పత్తుల తయారీలో వాడతారు. వీటి వల్ల చల్లని అనుభూతి వస్తుంది. మరికొన్ని సందర్భాల్లో సింథటిక్ సుగంధ రసాయనాలు (ఫ్లేవరింగ్ ఏజెంట్లు) ఉపయోగిస్తారు.కాటెకు (కత్తా) కాటెకు.. ఇది గోధుమ రంగు సారం, తమలపాకుతో కలిపి ఉపయోగిస్తారు. ఇది రుచితోపాటు దాని రంగును సైతం పెంచుతుంది.రసాయన సంరక్షకాలు, రంగులువాణిజ్య ఉత్పత్తులైన రజనీగందా, పాన్ పరాగ్‌లో షెల్ఫ్ లైఫ్ పెంచడానికి సోడియం బెంజోయేట్ వంటి వాటిని ఉపయోగిస్తారు.మాగ్నీషియం కార్బోనేట్ మరికొన్ని సందర్భాల్లో.. రజనీగంద వంటి ఉత్పత్తులలో సున్నం తీవ్రత తగ్గించడానికి మాగ్నీషియం కార్బోనేట్ వంటి రసాయనాలు జోడిస్తారు. ఈ ఉత్పత్తిని నోటిలో ఉంచుకోవడాన్ని సౌకర్యవంతంగా చేస్తుంది. ఉత్పత్తుల వారీగా వివరణ ఇస్తే..రజనీగందాఇది ఒక ప్రముఖ పాన్ మసాలా బ్రాండ్. ఇది తీపి, సుగంధ రుచితో వస్తుంది.ఇందులో పొగాకు, వక్క, తామలపాకు సారం,చక్కెర, మెంథాల్, మసాలా దినుసులతోపాటు సున్నం ఉంటాయి. ఇది సాధారణంగా చిన్న ప్యాకెట్‌లలో లభిస్తుంది. నోటిలో ఉంచుకుని చప్పరించడం లేదా నవలడం కానీ చేస్తారు.పాన్ పరాగ్ఇది కూడా పొగాకు తక్కువగా ఉపయోగించి.. వక్క, కాటెకు, తామలపాకు, చక్కెర, యాలకులు, లవంగంతోపాటు కృత్రిమ సుగంధాలుంటాయి. ఇది సాంప్రదాయ పాన్ రుచిని అనుకరిస్తూ.. వినియోగదారులకు తేలికైన అనుభవాన్ని అందిస్తుంది.ఖైనీ ఖైనీ సాంప్రదాయకంగా తడి పొగాకు ఆకులతో తయారవుతుంది, ఇందులో సున్నం, కొన్నిసార్లు వక్క కలుపుతారు. ఇది సాధారణంగా చేతితో రుద్ది నోటిలో పెట్టుకుంటారు. కొన్ని ఆధునిక ఖైనీ ఉత్పత్తులలో మెంథాల్ లేదా సుగంధ ద్రవ్యాలు వినియోగిస్తారు. వీటిని తీసుకోవడం వల్ల ప్రమాదాలు.. ఈ ఉత్పత్తులలో పొగాకు, వక్క పొడి వినియోగం కారణంగా.. నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్‌తోపాటు ఇతర జీర్ణ సమస్యలకు దారి తీస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊూ)హెచ్చరిస్తోంది. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులలో 90% పొగాకు వినియోగంతో ముడిపడి ఉన్నాయన్నది నుస్పష్టం.వ్యసనం నికోటిన్‌తోపాటు ఆరెకోలిన్ వంటి రసాయనాలు ఈ ఉత్పత్తులను అత్యంత వ్యసనకరంగా మారుస్తాయి. భారతదేశంలో దాదాపు 20–25% జనాభా తినే పొగాకు ఉత్పత్తులకు బానిసలయ్యారని ఓ అంచనా.నియంత్రణ భారతదేశంలో పొగాకు ఉత్పత్తులపై కఠిన నియమ నిబంధలున్నాయి. రజనీగందాతో పాటు పాన్ పరాగ్ వంటి బ్రాండ్లు హెచ్చరిక లేబుల్స్ కలిగి ఉండాలి. మరికొన్ని రాష్ట్రాలలో ఈ ఉత్పత్తుల విక్రయంపై నిషేధం సైతం ఉన్నాయి.చివరగా.. రజనీగందా, పాన్ పరాగ్, ఖైనీ వంటి ఉత్పత్తులు పొగాకు, సున్నం, వక్క, తామలపాకు, మసాలా దినుసులు, చక్కెరతోపాటు సుగంధ రసాయనాలతో తయారవుతాయి. ఈ పదార్థాలు రుచి, మత్తును కలిగిస్తాయి. ఇవి దీర్ఘకాల వినియోగం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఈ ఉత్పత్తుల గురించి అవగాహన పెంచడం, ఆరోగ్యకర జీవనశైలిని అవలంబించడం ద్వారా వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

రామప్ప సరస్సు, దేవాలయంను విధ్వంసం చేసే కుట్ర చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

రామప్ప ప్రాంతంలో నిర్వహించే ఓపెన్ కాస్ట్ మైనింగ్ ను బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుంది.....

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.....

.నర్సంపేట మే 13

యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయ కళా సంపద రామప్ప దేవాలయం,రామప్ప సరస్సును విధ్వంసం చేసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ,దీన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలుపుతూ,కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రామప్ప పరిసరాల్లో బొగ్గు మైనింగ్ గురించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన తెస్తే తీవ్రంగా వ్యతిరేకించారని అన్నాడు.అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బొగ్గు నిల్వలు అక్కడ లేవని సాధారణ నిలువలు మాత్రమే ఉన్నాయని నాడే బి ఆర్ ఎస్ తేల్చి చెప్పిందన్నాడు.చరిత్ర కలిగిన రామప్ప సరస్సు, దేవాలయం విధ్వంసానికి గురై అవకాశం ఉన్నందున కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీవ్రంగా వ్యతిరేకించారని వివరించాడు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లో దేవాదుల ఫేజ్ – 3 లో భాగంగా 9 టీఎంసీ ల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటు చేసారని,నర్సంపేట ప్రాంతానికి రామప్ప- పాకాల, రామప్ప – రంగయి చెరువులకు ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు ఇవ్వటం జరిగిందన్నాడు.రామప్ప బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా భూపాలపల్లి జిల్లాకు,లక్నవరం సరస్సు సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాణలో భాగంగా జంపన్న వాగులోకి నీరు విడుదల చేసే విధంగా ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని తెలిపాడు.రామప్ప పరిధిలో ఇలాంటి ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల ప్రాజెక్ట్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని,రామప్ప చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి ఓపెన్ కాస్టు చేయకూడదని నిబంధనలు ఉన్నా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం ఇటీవల జీయాలాజికల్ సర్వే నిర్వహించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నాడు.

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలి. ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారి వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్సను అందించారని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తదితర విషయాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు వివరించారు. అట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసువత్రిలో నిర్వహించిన అంతర్జాతీయ నర్సు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి వెనకాల ఉన్న చిన్న పిల్లల విభాగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్

బయ్యారం, మహబూబాబాద్,

యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినంద నీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ ఉమ్మడిగా మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

లిక్కర్ స్కాం... మైసూర్ లో గోవిందప్ప అరెస్ట్

విజయవాడ మే 13

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న బాలాజీ గోవిందప్ప అరెస్టయ్యారు. సిట్ అధికారులు బాలాజీ గోవిందప్పను కర్ణాటకలోని మైసూరులో అరెస్ట్ చేశారు. అనంతరం సిట్ అధికారులు మైసూరు నుంచి నిందితుడ్ని విజయవాడకు తరలిస్తున్నారు. ఆయన భారతీ సిమెంట్స్ ఫుల్ టైమ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు.బాలాజీ గోవిందప్పతో పాటు సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయరెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో విచారణకు హాజరుకావాలని సిట్ అధికారులు 3 రోజుల కిందట నోటీసులు ఇచ్చారు. వీరిని విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ ఆఫీసులో ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొన్నారు. కానీ ఈ ముగ్గురూ సిట్ అధికారుల నోటీసులను పట్టించుకోలేదు. విచారణకు ఈ ముగ్గురు గైర్హాజరు అయ్యారు. మరోవైపు వీరి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేయడం తెలిసిందే. సుప్రీంకోర్టు సైతం వీరిని అరెస్టు చేయకుండా ఉండాలని ఊరట కలిగించడానికి నిరాకరించింది.భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్పతో పాటు కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిలు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు అత్యంత సన్నిహితులు. వైసీపీ హయాంలో మద్యం వ్యవహారం, డిస్టిలరీల నుంచి ముడుపులు తీసుకుని ఆ మొత్తాన్ని షెల్ కంపెనీలకు మళ్లించడంలో గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డిల పాత్ర ఉందని అభియోగాలున్నాయి. హైదరాబాద్, తాడేపల్లిలో లిక్కర్ కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో వీరు సమావేశమై ముడుపులపై చర్చించేవారని సిట్ అధికారులు తమ విచారణలో గుర్తించారు. లిక్కర్ స్కాం మొత్తం ముడుపులను ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి వీరికి ఇవ్వగా.. అటు నుంచి జగన్‌కు ఆ సొమ్ము చేరేదని నిందితుల రిమాండ్ రిపోర్టుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు.

బంధన్ ఆసుపత్రి పై చర్యలు ఉన్నట్ల లేనట్టా

బంధన్ ఆసుపత్రి పై ప్రజల్లో అనుమానాల జోరు

వరంగల్. ప్రజల ప్రాణాలను హరిస్తున్న బంధన్ ఆసుపత్రి పై చర్యలు ఉన్నట్టా లేనట్టా అని నగరంలో ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు హనుమకొండ నగరం నడిబొడ్డున ఉన్న బంధన్ ఆసుపత్రి ఇటీవల వలువురు రోగుల ప్రాణాలు అరిస్తుండడంతో ఆసుపత్రి పై ప్రజల్లో వలు అనుమానాలు చోటుచేసుకున్నాయి సంవత్సరం నరకాలంగా బంధన్ ఆసుపత్రి నిర్వహణపై నీలి నీడలు నెలకొన్నాయి ఆసుపత్రిలోకి రోగులను తీసుకువెళ్లాలంటేనే జడ్చుకునే పరిస్థితి ఏర్పడిందని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతంలో పట్టణంలో పనిచేస్తున్న ఓ జర్నలిస్ట్ చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరగా అతన్ని ప్రాణం చివరి అంచల వరకు తీసుకువెళ్లి బదిలీ వేశారు ఈ క్రమంలో అతను అనేక రకాల ఇబ్బందులతో బ్రతుకు బండిని పీడ్చుకోవస్తున్నాడు పని నిర్వాకానికి బంధన్ ఆసుపత్రి వైద్యులే కారణమని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు అదేవిధంగా ఇటీవల వరంగల్ పట్టణంలోని రంగసాయిపేట గ్రామానికి చెందిన రవీందర్రావు ఆదివారం సాయంత్రం చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరాడు అతనికి వందన ఆస్పత్రి వైద్యులు అనేక రకాల పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేశారు సోమవారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవీందర్రావు అనే రోగి ఆకస్మికంగా మృతి చెందినట్లు బంధన్ ఆసుపత్రి వైద్యులు ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు దాంతో కుటుంబ సభ్యులు కంగుచున్నారు ఇంటి వద్ద నుండి ఆసుపత్రి వరకు హాయిగా కాటునొప్పితో నడిచి వచ్చిన తమ తండ్రి మరణించడం ఏమిటని లబోదిబో మొత్తుకున్నారు గంట గంటకు రవీందర్రావుకు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపిన వైద్యులు చివరి నిమిషంలో మృతి చెందాడని చెప్పడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందకపోవడంతో పాటుగా ఆసుపత్రులు పనిచేసే వైద్యులు బిఎంఎస్ తో పాటు ఇతర నిపుణులు కానీ వైద్యులు చికిత్సలు చేస్తున్నారని రవీందర్ రావు కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు కొద్దికాలంలోనే బంధన్ ఆస్పత్రిలో ఇద్దరు రోగులు మృతి చెందడం పట్ల ప్రజలు తీవ్రంగా వ్యక్తం చేస్తున్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను నిర్వహించడంతోపాటు నిపుణులు కానీ వైద్యులతో వైద్య సేవలు అందించడం రోగుల పాలిట శాపంగా మారుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు గతంలో అపెండెక్స్ నొప్పితో ఆసుపత్రిలో చేరిన వ్యక్తి చికిత్స పొందుతూనే బంధన్ ఆసుపత్రిలో మరణించినట్లు ఆరోపణలు వచ్చాయి ఈ పరిణామాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి ఆసుపత్రి పై తీవ్రమైన చర్యలు తీసుకొని దాన్ని అనుమతిని రద్దు చేయాలని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారుబంధన్ ఆసుపత్రి పై అనుమానాలు హనుమకొండ నగరం నడి ఒడ్డున నిర్వహిస్తున్న బంధన్ ఆసుపత్రి నిర్వహణపై ప్రజల్లో పలు అనుమానాలు చోటుచేసుకున్నాయి బంధన్ ఆసుపత్రిలో వైద్యులు నాణ్యమైన వైద్య సేవలు అందించకపోవడం వల్ల రోగులు మరణిస్తున్నారని అపవాదులు వినిపిస్తున్నాయి సంవత్సరంన్నార కాలంగా బంధన్ ఆసుపత్రిలో ఇద్దరు రోజులు చికిత్స పొందుతూ ఆకస్మికంగా మరణించడం పట్ల ప్రజల్లో తీవ్రమైన భయాందోళన నెలకొన్నాయి ఈ క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజల ప్రాణాలను భావిస్తున్న బంధన్ ఆసుపత్రి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు బంధన్ ఆసుపత్రికి రోగులను తీసుకువెళ్లాలంటే భయపడి పరిస్థితి ఏర్పడిందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు ఆదివారం చికిత్స నిమిత్తం బంధన్ ఆసుపత్రిలో చేరిన రవీందర్రావు కుటుంబ సభ్యులు ఈ విషయమై హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది ఇది ఇలా ఉంటే ఆసుపత్రి యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే ప్రజల ప్రాణాలు పోతున్నాయని మృతుల కుటుంబ సభ్యులు తీవ్రంగా విమర్శిస్తున్నారు అనుభవం లేని వైద్యుల చేత పరీక్షలు సేవలను కొనసాగిస్తుండడం పట్ల తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు బంధన్ ఆనువత్రి యజమాన్యంపై హత్యనిరం కింద కేసు నమోదు చేసి మందన ఆసుపత్రి మూసివేయాలని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు మందన ఆసుపత్రి పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెనకాడికి వేయడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు చర్యలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందుకు రానట్లయితే ఆసుపత్రి ముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టవలసి వస్తుందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు అన్నారు. ఈ విషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ కోరగా బంధన్ ఆసుపత్రి నిర్వాకంపై అధ్యయనం చేస్తామన్నారు.

వీరజవాన్ కుటుంబానికి జగన్ 25 లక్షలు

అనంతపురం, మే 13కిస్తాన్ కాల్పుల్లో అమరుడైన వీర జవాన్ అగ్నివీర్ మురళీ నాయక్ కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. మురళీ నాయక్ కుటుంబసభ్యులను ఆయన ఓదార్చారు. మురళి తండ్రి శ్రీరామ్ నాయక్, తల్లి జ్యోతి బాయితో మాట్లాడారు. తాను అండగా ఉంటానని మురళీ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు జగన్. మురళీ నాయక్ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉంటుందన్నారు. ఎంతో మందికి మురళీ నాయక్ స్ఫూర్తిదాయకంగా నిలిచారని జగన్ అన్నారు. వైసీపీ తరపున మురళీ నాయక్ కుటుంబానికి 25 లక్షల రూపాయల సాయం ప్రకటించారు జగన్.కూటమి ప్రభుత్వానికి జగన్ థ్యాంక్స్..

పుష్కరాల్లో ఎన్ డీ ఆర్ ఎఫ్ సేవలు

జయశంకర్ భూపాలపల్లి

సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు.మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డిఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24చ7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం ఎన్ డీ ఆర్ ఎఫ్ మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం ఎన్ డీ ఆర్ ఎఫ్ బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పుష్కరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటి కపుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి సతీశ్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్డి ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్,కాటారం డిఎస్పీ రామిరెడ్డి, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి.

-అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు: జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప, మే,13(భారత శక్తి): ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డి పల్లె కు చెందిన కె. వెంకటలక్షుమ్మ తన ఇంటి ముందు సిసి రోడ్డు వేయవలసిందిగా, అలాగే తన పొలం వద్ద కరెంట్ పోలు, ట్రాన్స్ఫార్మర్ ఇవ్వాలని అభ్యర్థించారు. కడప మండలం, మామిల్లపల్లి కు చెందిన ఉరవకొండ ప్రమీల రాణి ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు అడ్మిషన్ సీట్ కొరకు విన్నవించారు.కడప గాంధీ నగర్ కు చెందిన ఎం. గంగా దేవి పులివెందుల టౌన్ లోని ఎస్టీ బాయ్స్ హాస్టల్ ను నైట్ షెల్టర్ గా నిర్వహించే కినుటకు అనుమతి కొరకు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఎస్డీసీలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం తూకంలో వ్యత్యాసం రాకూడదు : అదనపు కలెక్టర్ (రెవిన్యూ)

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే13: వరి ధాన్యం తూకంలో వ్యత్యాసం రాకూడదని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) అన్నారు. మంగళవారం లింగంపేట్ మండలం కోమటిపల్లి, పోతాయిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.

ప్రస్తుతం వాతావరణ శాఖ సమాచారం మేరకు అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉందని, రైతులు ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కప్పి వేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు టార్పాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని, రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.

ధాన్యం తూకాల్లో వ్యత్యాసం రాకుండా చూడాలని హమాలీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల ఇంచార్జీలు, రైతులు పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డు గ్రహీత భద్రాద్రి కొత్తగూడెం టి. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీకాంత్ మాదిగ

భద్రాద్రి కొత్తగూడెం ,మే 13 (భారతశక్తి):డా"బి.ఆర్.అంబేద్కర్ గారి 134వ జయంతి ఉత్సవాలు సందర్భంగా 2025 దళిత రత్న అవార్డు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీకాంత్ మాదిగా దళితులని ఏకం చేయడంలో దళితుల ఏం సమస్య ఉన్న ముందుకు వచ్చి జన సమీకరణ చేసి తన వంతు కృషి చేయడం జరుగుతుంది. అందుకు గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది. రాబోయే కాలంలో ఇలాంటి ఉద్యమాలు మరెన్నో చేయాలని దళిత జాతి కేవలం విద్యతోనే మన మన లక్ష్యాన్ని జయించగలమని తెలియజేయడం జరిగింది. ఇటుక రాజు మాదిగ వర్నింగ్ చైర్మన్. ఉత్సవాల కమిటీ చేతుల మీద దళిత రత్న అవార్డు తీసుకోవడం జరిగింది దళిత నాయకులు, ప్రముఖులు, తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : అఖిలభారత ఐక్య రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే13: ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ప్రభాకర్ మాట్లాడుతూ, గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9 వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఏ. రమేష్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఏ. ప్రకాష్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి.సురేష్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. కిషోర్, కోశాధికారి ఎస్. కిషోర్, టి యు సి ఐ జిల్లా నాయకులు అనిస్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, పి ఓ డబ్ల్యూ జిల్లా నాయకులు ఏ. అనిత, శంకర్, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

భూమి లేదు.. పంట లేదు!

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మే 13:నిర్మల్ రైతుల పేరిట భారీ దోపిడీ కోణం వెలుగు చూస్తున్నది. సీఎంఆర్ ఎగవేత వెనుక ఓ మాజీ ప్రజాప్రతినిధి చక్రం తిప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనకు అత్యంత సన్నిహితులుగా ఉన్న తన కార్యకర్తలు, బంధువుల పేరిట పెద్ద మొత్తంలో ప్రభుత్వ సొమ్ము ఖాతాల్లో చేరినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఆ ప్రభావం కాస్త ఇప్పుడు మిల్లర్ల పై పడినట్లు చెబుతున్నారు. లోతుగా విచారణ చేస్తే దీనికి సంబంధించిన భారీ అక్రమాలు వెలుగు చూసే అవకాశాలు ఉన్నాయి. అధికారులు పూర్తిస్థాయిలో సహకరిస్తే ఈ రాకెట్ బట్టబయలు అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

::ఏఈఓల పై ఒత్తిడితో...!

గత ప్రభుత్వంలో ముధోల్ నియోజకవర్గంలో మాజీ ప్రజా ప్రతినిధి ఒకరు సీఎంఆర్ ఎగవేతకు సహకరించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పంటలు వేసిన వారి సమాచారం సేకరించి వ్యవసాయ విస్తరణ అధికారుల పై ఒత్తిడి తెచ్చి ఈ అక్రమాలకు తెలియజేయునట్లు తెలుస్తుంది.

అసలు భూములు లేని వారి పేర్లు, భూమి ఉన్న వరి సాగు చేయని వారి పేర్లు రికార్డుల్లో నమోదు చేసినట్లు చెబుతున్నారు. ఇది అనలు అక్రమాలకు మార్గం వేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

::పంట లేకపోయినా..!

ధాన్యం కొనుగోళ్ల సమయంలో అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి అక్రమాలకు తెరదీసినట్లు చెబుతున్నారు. ధాన్యం లేకపోయినా కొనుగోలు చేసినట్లు ఆ తర్వాత రైస్ మిల్లర్ల వద్ద డౌన్లోడ్ చేసినట్లు కాగితాలు సృష్టించారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఆ తర్వాత మిగతా వ్యవహారం సజావుగా సాగిపోయిందని ప్రభుత్వం నుంచి అందరూ రైతులకు బ్యాంకుల ఖాతాల్లో డబ్బులు పడినట్లు అక్రమంగా పేర్లను నమోదు చేయించుకున్న వారికి కూడా డబ్బులు అయినట్లు ప్రచారం జరుగుతోంది. అప్పటి ప్రభుత్వంలో అనుకూలంగా ఉన్న అనేకమంది నాయకులు, కార్యకర్తలు ఈ విధంగానే ప్రభుత్వం నుంచి డబ్బులు కాజేసినట్టు ఫిర్యాదులు వ్యక్తం అవుతున్నాయి. దీని ప్రభావం తాజాగా సిఎంఆర్ ఎగవేసిన మిల్లర్ల పై చూపుతున్నదన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిగితే పూర్తి వివరాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

నాగార్జునసాగర్ లో సందడి చేసిన 22 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు

నల్గొండ జిల్లా బ్యూరో (భారత శక్తి) మే 13:నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లోని బుద్ధ వనంలో మిస్ వరల్డ్ కాంటెస్ట్ లకు సోమవారం జానపద, గిరిజన నృత్య కళాకారులతో గణ స్వాగతం పలికారు. బుద్ధవనానికి 22 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు చేరుకోవడంతో నాగార్జునసాగర్ కళకళలాడింది సుందరమైన ప్రకృతిని అందాల తారలు ఆస్వాదించారు.

మిస్ వరల్డ్ - 2025 పోటీల్లో పాల్గొంటున్న ఆసియా ఓసియాన గ్రూప్ ౨4 లోని 22 దేశాల సుందరీమణులు బుద్ధపూర్ణిమను పురస్కరించుకొని నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని సందర్శించారు.మిస్‌వరల్డ్ పోటీదారులు బౌద్ధ థీమ్‌పార్క్‌లోని స్తూపంలో బుద్ధుని విగ్రహాల చెంత జరిగిన ధ్యానం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆసియా ఒసియాన దేశాలకు చెందిన ఇండియా, బంగ్లాదేశ్, కాంబోడియా మయన్మార్, వియత్నం, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేసియా, జపాన్ , కజకిస్తాన్, కిర్గికిస్తాన్, లెబనాన్, మంగోలియా, నేపాల్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, శ్రీలంక, టర్కీ, చైనా, థాయిలాండ్, ఆర్మేనియా దేశాల కంటెస్టెంట్ లు మరియు తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పి శరత్ చంద్ర పవర్ ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్ రెడ్డి , బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్ , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పలువురు ప్రజాప్రతిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ వర్కర్స్ అనే పేరున పరిశ్రమలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయి:టిఎన్ టియు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మే 13:సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలంలోని సిమెంటు పరిశ్రమలలో కాంట్రాక్ట్ వర్కర్స్ అనే ముద్దు పేరుతో పరిశ్రమయాజమాన్యాలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని కృష్ణ పట్టే ఏరియా సిమెంట్ క్లస్టర్ కమిటీ సభ్యులు టిఎన్ టియు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆరోపించారు. మంగళవారంమేళ్లచెరువు మండలంలో వివిధ సిమెంట్ పరిశ్రమలలో పనిచేసే కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్క కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని రోషవతి కార్మికులకు పిలుపునిచ్చారు.

వివిధ పరిశ్రమలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పినా ఏ ఒక్కయాజమాన్యం ఇది అమలు చేయటం లేదని, అమలు చేయని యాజమాన్యంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఒక పరిశ్రమలో పొద్దున్నే పెద్ద పెద్ద యోగాలు గురించి చెప్పిన పరిశ్రమ యాజమాన్యం, కార్మికుల బైకులు కూడా వదలకుండా పార్కింగ్ ఫీజులు వసూల్ చేయటం ఎంత అన్యామో, ఎంత మోసమో ప్రజలు గ్రహించాలని ఇది ప్రతి ఒక్క పార్టీ ఖండించాలని కోరారు. ఇలాంటిది వసూల్ ఏ పరిశ్రమలో కూడా లేదు, తక్షణమే కార్మికులు న్యాయమైన వేతనం కనీస వేతనం నెలకి 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. లేని ఎడల ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, వెంకటేష్, నాగేశ్వరరావు, ఎంకన్న, శ్రీను, అజార్, కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మతమార్పిళ్లను నిరోధించాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీమ్ కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన క్రైస్తవ నాయకులు

సూర్యాపేట జిల్లా బ్యూరో(భారత శక్తి) మే 13:సూర్యాపేట జిల్లాలోని శాంతినగర్, సూర్యాపేట బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవలే ఏప్రిల్ 8 న న్యూడిల్లీ భారదేశంలో 18 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు నని సుప్రీమ్ కోర్టు పేర్కొందని, మతమార్పిళ్లను నిరోదించాలన్న పిటిషన్ కొట్టివేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్టు తీర్పు ఇవ్వడమం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. రాజ్యాంగం తోనే దేశం అభివృద్ధి చెందుదని, భారతదేశంలో పౌరులందరికీ మతస్వాతంత్ర్యపు హక్కును, అధికరణలు (ఆర్టికల్స్) 25, 26, 27, 28 ల ప్రకారం ఇవ్వబడిందనీ, ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం సెక్యులరిజం సూత్రాలను స్థాపించుటకు ఉద్దేశించినవి అని అన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం , భారతదేశంలోని అన్ని మతాలు సమానమే, ఏ మతమూ ఇతర మతంపై ప్రాధాన్యతను కలిగి లేదనీ, ప్రతి పౌరుడు తన ఇష్టానుసారం మతాన్ని అవలంబించుటకు స్వేచ్ఛ కల్పింపబడ్డాడు అనీ తెలిపారు. పౌరులు తమ మతాలగూర్చి ఉపన్యసించవచ్చు, అవలంబించవచ్చు, మతవ్యాప్తికొరకు పాటుపడవచ్చుననీ 25 వ

అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు అనీ సుప్రీమ్ కోర్టు తీర్పు తేల్చి చెప్పిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సువార్త చర్చి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్, బిషప్ డా ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, పాస్టర్ రాజు ఉటుకూరి, రెవ డా పంది మార్క్.రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కె. లాజర్, యం. రూబెన్, పి. వి. బోయాజ్, డికెన్ ఫాదర్ శ్యాగ యాకోబు, ప్రేమ్ సాగర్, కొమ్ము హోసన్నా, బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మే13: పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల బుధవారం పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హిరిటేజ్ పర్యటనలో భాగంగా బుధవారం హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని.ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హోంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం:మంత్రి దామోదర రాజనర్సింహ

-90 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు:

టీజీఐఐ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి,భారత శక్తి, ప్రతినిధి, మే 13: సంగారెడ్డి నియోజక వర్గంలో రహదారుల అభివృద్ధి పనులకు రూ.90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఐబీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ప్రారంభం చేశారు.పోతిరెడ్డిపల్లి (ఎన్ హెచ్ 65) రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు, సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు కొండాపూర్ మండలంలోని మరే పల్లి నుచి సీత్రంకుంటకు గల వివిధ బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపదను సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

వంటి వలు మార్గాల్లో నంవద నృష్టి జరుగుతుందనీ పేర్కొన్నారు.రహదారులు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగవంతమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.గ్రామాల మధ్య నరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందనీ పేర్కొన్నారు.టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ నంగారెడ్డి నియోజకవర్గం ఆదర్శంగా తయారు చేస్తామన్నారు.

ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, త్వరితగతిన ఈ వనులు పూర్తయ్యేలా చర్యలు తీనుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సి డి సి రాంరెడ్డి,ఆర్డిఓ రవీందర్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,ప్రజాప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నంగారెడ్డి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు చేరువ అవడం, చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం, యువతకు ఉపాధి అవకాశాలు కలగడం

వంతెనలు శిథిలం.. వానొస్తే కష్టం

మహబూబాబాద్ మే 13

గతేడాది కురిసిన వర్షాల వల్ల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వంతెనలు కొట్టుకుపోయాయి. నూతన వంతెనల నిర్మాణం, కొట్టుకుపోయినవాటి మరమ్మతులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు కనిపించడం లేదు. వాటిని పునరుద్ధరించకుంటే ప్రమాదాలు తప్పవని పరిసర గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మరో నెలరోజుల్లో వర్షాలు వచ్చే అవకాశం ఉండడంతో ఇప్పటికైనా వాటి నిర్మాణాలను పూర్తిచేయాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగు

వద్ద 365 జాతీయ రహదారిపై ఉన్న హైలెవల్ వంతెన 2024 సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించి పునరుద్ధరణకు హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో తాత్కాలికంగా మట్టితో నింపి రాకపోకలు పునరుద్ధరించారు. పూర్తిస్థాయి పనులు చేపట్టక పోవడంతో ఇబ్బందిగా మారింది. తాత్కాలిక రహదారి వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగితే కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.

డోర్నకల్ మండలం ముల్కలపల్లి వద్ద 2024, అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదకు ఆకేరు వాగు మీదున్న వంతెన కొట్టుకుపోయింది. శిథిలమైన లో-లెవల్ వంతెన పునరుద్ధరించారు. ప్రస్తుతం పాత వంతెనపైనే రాకపోకలను కొనసాగిస్తున్నారు. వర్షాకాలంలో ఆకేరు వాగులో నీరొస్తే ఈ వంతెన మీదుగా రాకపోకలు కొనసాగించడం కష్టమే.

కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి సమీపంలో వంతెన నిర్మాణానికి ఏడాది కిందట ప్రభుత్వం రూ.1.90 కోట్లు నిధులను మంజూరు చేసింది. పనులు ప్రారంభించిన గుత్తేదారు పిల్లర్ల వరకు నిర్మించి వదిలేశారు. వర్షాకాలంలో ఆయా గ్రామాలవైపు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులు, వాహనాలు పెగడపల్లి మీదుగా వెళ్లాల్సి వచ్చింది.

కోయగూడెం, కిష్టాపురం మధ్యలోని పెద్దవాగుపై వంతెనలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఎడ్లబండ్లతోపాటు కొట్టుకుపోయిన సంఘటనలున్నాయి. ఇరు గ్రామాలకు వాగుకు ఇరువైపులా తారురోడ్డు ఉన్నా వంతెనలేక ఇబ్బందులు పడుతున్నారు.

బయ్యారం, మహబూబాబాద్ ప్రధాన రహదారిలోని పాకాలవాగు వంతెన పిల్లరు వద్ద గతేడాది సంభవించిన వర్షాలకు గొయ్యి ఏర్పడింది. పిల్లరు పునాది వరకు ఉన్న మట్టి పది అడుగుల మేర కొట్టుకుపోయింది. దీంతో వంతెన ప్రమాదకరంగా మారింది.

అల్లిగూడెం, సుద్దరేవు వద్ద పందిపంపుల వాగుపై నిర్మించిన వంతెనల పిల్లర్లు దగ్గరగా నిర్మించడం వల్ల అడవి నుంచి వస్తున్న వరదలతో కలప కొట్టుకువచ్చి అడ్డుకుంటున్నాయి. దీంతో సమీప గ్రామాల్లోకి నీరు పోటెత్తి రాకపోకలు నిలిచిపోతున్నాయి.

కేసముద్రం-గూడూరు ప్రధాన రహదారిలో అర్పనపల్లి సమీపంలో వట్టివాగుపై నిర్మించిన లో- లెవల్ వంతెన వద్ద భారీ వర్షాలతో వంతెనపై నుంచి నీరు ప్రవహించి పలువురు కొట్టుకుపోయిన సంఘటనలున్నాయి. వరద తాకిడికి తారు రోడ్డు గుంతలుగా ఏర్పడింది. హై-లెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచినా పనులు ప్రారంభించలేదు. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే రాకపోకలకు నిలిచిపోనున్నాయి.

లబ్ధిదారుల ఎంపిక.. కత్తి మీద సామే..

వరంగల్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఆలస్యమవుతోంది. తుది జాబితా ఖరారు చేయడం డివిజన్ ప్రత్యేకాధికారులకు 'కత్తి మీద సాము'గా మారింది. ఇంటింటా సర్వే పూర్తయినప్పటికీ అర్హుల పేర్లతో జాబితా

తయారు చేయడం పూర్తి కావడం లేదు. కొందరు కార్పొరేటర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకుల నుంచి రాజకీయ ఒత్తిళ్లు వస్తున్నాయని తెలిసింది. ఇటీవల రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ వరంగల్ నగరంలో జరుగుతున్న సర్వేను క్షేత్రస్థాయిలో పర్యటించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినా.. ఇంత వరకు అతీగతి లేదు. స్థానిక శాసనసభ్యురాలు, రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశానుసారం వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద డివిజన్‌కొక ప్రత్యేకాధికారిని పంపించారు. ఇంటింటా సర్వే పూర్తయినా.. లబ్ధిదారుల జాబితా రూపొందించడం ఆలస్యమవుతోంది.

తూర్పు నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. మొత్తం 24 డివిజన్లు ఉన్నాయి. మొదటి జాబితాలో సుమారు 5 వేల మంది దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. అందులో 30-35 శాతం మంది అనర్హులు ఉన్నట్లు తేల్చారు.

నియోజకవర్గానికి 3500 ఇళ్లు..

సోమవారం సాయంత్రం వరకు 13 డివిజన్లలో 1208 అర్హులు, 461 మంది అనర్హుల జాబితా నియోజకవర్గ నోడల్ అధికారి వద్దకు చేరింది. 13, 18, 19, 21, 23, 24, 25, 26, 28, 32, 34, 35, 36వ డివిజన్ల మొదటి విడత లబ్ధిదారుల పేర్లు ఖరారయ్యాయి.ఇంకా 14 డివిజన్లకు సంబంధించి అర్హులు, అనర్హుల జాబితా ఖరారుపై ప్రత్యేకాధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఈ విషయంపై కొన్ని డివిజన్లలో కార్పొరేటర్, స్థానిక నాయకుల మధ్య వివాదం ఏర్పడినట్లు తెలిసింది.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

వంతెనలు పూర్తయితేనే.. వెతలు తీరేది.

ములుగు టౌన్

వెంకటాపురం-భద్రాచలం ఆర్‌అండ్‌బీ మార్గంలోని

యాకన్నగూడెం సమీపంలో రాళ్లవాగు వంతెన చిధ్రమైంది. 6 నెలల కిందట ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పటి నుంచి ప్రత్యామ్నాయ మట్టిదారిపైనే ప్రయాణాలు సాగుతున్నాయి. రూ.40 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టేందుకు టెండరు నిర్వహించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లకు చెందిన ఓ గుత్తేదారు దక్కించుకున్నాడు. కుంగిన గడ్డర్లను తొలగించారు. వాటి స్థానంలో నూతనంగా నిర్మాణాలను చేపట్టాల్సి ఉంది. నెల రోజుల గడువులో పూర్తి చేస్తే రవాణా సాఫీగా సాగనుంది. లేకుంటే చిన్న వర్షానికి వాగు ఉప్పొంగి చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం ప్రాంతాలకు వెంకటాపురంతో నత్సంబంధాలు తెగిపోనున్నాయి. వెంకటాపురం-మల్లాపురం రహదారిలోని కంకలవాగుపై వంతెన నిర్మాణం పడకేసింది. 2023లో ఈ నిర్మాణానికి రూ.4.11 కోట్లు మంజూరు చేశారు. స్లాబ్ దశకు చేరుకున్న పనులు ఏడాదిగా నిలిచిపోయాయి. నిర్మాణ పనుల గడువు సైతం ముగిసి ఏడాది అవుతోంది. వర్షాలకు వాగు పొంగి రాచపల్లి, మల్లాపురం గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి.

ఏటూరునాగారం మండలం కొండాయి పంచాయతీ పరిధిలోని దొడ్ల, మల్యాల మధ్య ఉన్న జంపన్నవాగుపై గల కొండాయి వంతెన 2023 జూలైలో కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. రూ.16 కోట్లు కేటాయించి టెండర్లు నిర్వహించారు. గుత్తేదారు పనులు ప్రారంభించాల్సి ఉంది. వర్షాకాలంలో మల్యాల, కొండాయి, గోవిందరాజుల కాలనీ గ్రామాలకు సంబంధాలు నిలిచిపోతాయి.

పుష్కరాలకు వన్నెతెచ్చిన 'మాన్యం'

, కాళేశ్వరం (భూపాలపల్లి జిల్లా): దేవస్థాన అధికారుల ముందుచూపు నేడు పుష్కరాలకు వరంగా మారింది.. మరుగునపడి ఉన్న ఘాట్ వద్ద ఆనాటి దేవస్థాన అధికారులు ఏకంగా 10 ఎకరాలు కొనుగోలు చేశారు. ఆ భూమిని అప్పుడప్పుడు రైతులకు సాగు చేసేందుకు వేలం నిర్వహిస్తే పూర్వం రూ.వేలల్లో ఆదాయ రాగా, గతేడాది రూ.1.50 లక్షలు వచ్చింది. 2015 గోదావరి పుష్కరాలకు ప్రముఖుల ఘాట్ పేరిట కొన్ని మెట్ల నిర్మాణాలతో పాటు మట్టి రహదారి ఏర్పాటు చేశారు. నాటి ఆలయ మాన్యం భూమి నేడు పలు నిర్మాణాలతో సరస్వతీ పుష్కరాలకు శోభను తీసుకొచ్చింది. భారీ సెట్టింగుల రూపకల్పన, సరస్వతీ విగ్రహం, జ్ఞాన దీపం, కల్యాణకట్ట, శాశ్వత మరుగుదొడ్లు, డార్మెటరీ షెడ్డు, ప్రధానంగా టెంట్ సిటీ నిర్మాణాలకు ఎంతగానో దోహదపడింది. ప్రస్తుత పరిస్థితుల్లో కొనుగోలు చేయాలంటే ధర రూ.కోట్లలో పలుకుతోంది. రైతుల నుంచి దేవస్థానం అధికారులు నాడు కొనుగోలు చేయగా.. నేడు ఎంతో దోహదపడుతోందని చర్చించుకుంటున్నారు.

హారతి సమర్పించే కాశీ పండితులు వీరే..

కాళేశ్వర క్షేత్రంలో ప్రథమంగా కాశీ పండితులచే గోదావరి హారతి నిర్వహిస్తున్నారు.

2027 వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్, విరాట్ ఆడరు: సునీల్ గావస్కర్

ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ (రిటైర్‌మెంట్ ప్రకటించి అభిమానులందరినీ విస్మయానికి గురి చేశారు. వీరిద్దరూ ఇప్పటికే పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇకపై కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగనున్నారు. తనకు 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలని ఆశగా ఉందని విరాట్ కోహ్లీ ఓ సందర్భంలో తన మనసులోని మాటను బయటకు చెప్పాడు. రోహిత్ శర్మ కూడా వన్డే క్రికెట్‌కు ఎంతో ప్రాముఖ్యం ఇస్తాడు. కానీ వీరిద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడరు అని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ అంటున్నాడు. రోహిత్, విరాట్‌కు ప్రాక్టికల్‌గా ఇది సాధ్యం కాదని అభిప్రాయపడుతున్నాడు.

'రోహిత్, కోహ్లీ వన్డేల్లో అద్భుతంగా ఆడతారు. 2027 వరల్డ్ కప్ విషయానికొస్తే... అప్పటికీ వీరిద్దరిలో ఇప్పటిలానే దూకుడుగా, నిలకడగా ఆడే సత్తా ఉంటుందా?.. అని సెలక్షన్ కమిటీ ఆలోచిస్తుంది. వారిద్దరూ ఆడగలరు అని అనుకుంటే.. వారు 2027 వరల్డ్‌కప్‌నకు ప్రాతినిధ్యం వహిస్తారు' అని సునీల్ గావస్కర్ అన్నాడు. కానీ తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రం వేరేలా ఉందని కుండబద్దలు కొట్టాడు. 'నిజాయితీగా చెప్పాలి అంటే... నా అంచనా ప్రకారం రోహిత్, విరాట్ కోహ్లీ 2027 వరల్డ్ కప్ ఆడలేరు. కానీ ఎవరికి తెలుసు... ఒకవేళ బాగా ఆడుతూ, అప్పటికి కూడా సెంచరీల మీద సెంచరీలు చేస్తే మాత్రం వారిని ఆ భగవంతుడు కూడా టీమ్ నుంచి తొలగించలేడు' అని గావస్కర్ అన్నాడు.

కోహ్లీ అప్పుడే టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుదామనుకున్నాడు కానీ...

: విరాట్ కోహ్లీ (టెస్ట్ క్రికెట్‌కు సోమవారం వీడ్కోలు పలికాడు. ఈమేరకు ఇన్‌స్టాగ్రాంలో భావోద్వేగపూరిత సందేశాన్ని రాశాడు. కొన్ని రోజుల ముందే మే 7న రోహిత్ శర్మ (సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. నిజానికి అదేరోజు విరాట్ కూడా తన వీడ్కోలు విషయాన్ని సామాజిక మాధ్యమ వేదికగా చెబుదామనుకున్నాడట. కానీ... ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నందున కొన్ని రోజులు ఆగమని బీసీసీఐ కోహ్లీకి సూచించిందని సమాచారం.

భారత్, పాకిస్థాన్‌ల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ, సెలక్టర్లకు సమాచారం ఇచ్చి, తన రిటైర్‌మెంట్ విషయాన్ని సోమవారం సోషల్‌మీడియాలో కోహ్లీ వెల్లడించాడని తెలుస్తోంది. తన కుటుంబంతో మరింత సమయం గడిపేందుకే విరాట్ కోహ్లీ ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తోంది. గత ఏడాదిగా కోహ్లీ తరచూ ఇంగ్లండ్‌కు తన భార్య అనుష్క శర్మ, కూతురు వామిక, కొడుకు అకాయ్‌ను కలిసేందుకు వెళుతున్నాడు.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో (భారత్ 1-3 తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. ఈనేపథ్యంలో బీసీసీఐ కొన్ని కఠిన నియమాలు అమల్లోకి తీసుకొచ్చింది. విదేశీ పర్యటనలప్పుడు ఆటగాళ్లతో పాటు వాళ్ల కుటుంబసభ్యులు గడిపే రోజుల్ని కుదించింది. ఈ నిర్ణయంపై అప్పట్లోనే కోహ్లీ బహిరంగంగా తన అసంతృప్తిని వెల్లడించాడు. 'కుటుంబం పాత్ర గురించి జనాలకు వివరించడం చాలా కష్టం. ప్రతిసారీ నా గదిలోకి ఒంటరిగా వెళ్లి కూర్చోవడం నాకు ఇష్టం ఉండదు. క్రికెట్‌లో గడ్డు పరిస్థితులు ఎదురైనప్పుడు, ఆ సమయంలో కుటుంబంతో కాసేపు గడిపితే మరింత బాధ్యతగా తిరిగి పుంజుకోవచ్చు. నేను వీలైనప్పుడల్లా బయటకు వెళ్లి కుటుంబంతో కాలం గడిపే అవకాశాన్ని వదులుకోను' అని అప్పుడు కోహ్లీ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు.

కోహ్లీ మరికొంతకాలం టెస్ట్ క్రికెట్‌లో కొనసాగాల్సింది: సయ్యద్ కిర్మాణి

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (టెస్ట్ క్రికెట్ నుంచి తాను రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు సోమవారం ప్రకటించాడు. కోహ్లీ ఇప్పటివరకు భారత్ తరఫున 123 టెస్టులు ఆడాడు. 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. భారత్ టీ20 వరల్డ్‌కప్ (గెలిచిన తర్వాత టీ20లకు వీడ్కోలు పలికిన కోహ్లీ.. తాజాగా రెడ్‌బాల్ క్రికెట్ నుంచీ తప్పుకున్నాడు. ఈనేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్, 1983 వరల్డ్ కప్ గెలిచిన జట్టులోని సభ్యుడైన సయ్యద్ కిర్మాణి స్పందించాడు.

'విరాట్ ఆటలో స్థిరత్వాన్ని ప్రదర్శించాడు. అదే అతణ్ని ప్రత్యేకంగా నిలిపింది. కోహ్లీ యువతకు ప్రేరణగా నిలిచాడు. నాకు తెలిసి అతడు వ్యక్తిగత రికార్డుల గురించి పెద్దగా పట్టించుకోడు. అలాగే అతడు వీడ్కోలు నిర్ణయం తీసుకుంటున్నప్పుడు ఎలాంటి ఒత్తిడికీ గురై ఉండడు. రిటైర్‌మెంట్ అనేది అతడి వ్యక్తిగత నిర్ణయం. ప్రతి క్రికెటరూ ఏదోఒకరోజు రిటైర్ కావాల్సిందే. కానీ విరాట్‌కోహ్లీ

ఇంకొంతకాలం ఆడి ఉండాల్సింది. అతడిలో ఇంకా ఎంతో టెస్ట్ క్రికెట్ దాగిఉంది. ఏది ఏమైనప్పటికీ నేను అతడి నిర్ణయాన్ని గౌరవిస్తున్నా. అతడి భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటున్నా' అని సయ్యద్ కిర్మాణి అన్నాడు.

అలాగే ఈ మధ్య క్రికెటర్లు తమ రిటైర్‌మెంట్ ప్రకటనలను సోషల్ మీడియా వేదికగా చేస్తున్నారు. దీనిమీద కూడా కిర్మాణి స్పందించాడు. 'క్రికెటర్లు ఇలా సోషల్ మీడియాలో తమ రిటైర్‌మెంట్‌కు సంబంధించిన ప్రకటనలు చేయడంలో ఏవిధమైన తప్పూ లేదు. ఇన్‌స్టాగ్రాం లాంటి వేదికల వల్ల ప్రపంచవ్యాప్తంగా విషయం తెలుస్తుంది' అని తన అభిప్రాయం వ్యక్తంచేశాడు.

ఆధ్యాత్మిక గురువు ఆశీస్సులు తీసుకున్న కోహ్లీ, అనుష్క శర్మ

విరాట్ కోహ్లీ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకున్నాడు. సోమవారం టెస్ట్ క్రికెట్‌కు తన రిటైర్‌మెంట్ ప్రకటించాడు. దీంతో 14 సంవత్సరాల టెస్ట్ కెరీర్‌కు అతడు ముగింపు పలికినట్లైంది. భారత్ టీ20 వరల్డ్ కప్ గెలిచాక విరాట్ పొట్టి ఫార్మాట్ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. కోహ్లీ ఇప్పుడిక కేవలం వన్డే క్రికెట్‌లోనే కొనసాగుతున్నాడు.

టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలిగినట్లు ప్రకటించిన మరుసటిరోజే విరాట్ కోహ్లీ, తన భార్య అనుష్కశర్మతో కలిసి ఓ ఆధ్యాత్మిక కేంద్రాన్ని సందర్శించారు. ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ధామ్‌కు వెళ్లిన ఈ జంట ప్రేమానంద్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. వీరు గతంలోనూ చాలాసార్లు ఈ ఆశ్రమాన్ని సందర్శించారు. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ తర్వాత కోహ్లీ పాల్గొన్న మొదటి వ్యక్తిగత కార్యక్రమం ఇది. దీంతో ఈ ఫొటోలు, వీడియోలను అభిమానులు సోషల్‌మీడియాలో తెగ షేర్ చేశారు.



బ్యాటే మంత్రము.. కోహ్లీ కెరీర్‌లో అద్భుత ఇన్నింగ్స్‌లివీ..

119, 96, జొహానెస్‌బర్గ్: ఎంతటి బ్యాటర్‌కైనా పెను సవాల్ విసిరే దక్షిణాఫ్రికా పిచ్‌లపై కోహ్లీ తన తొలి పర్యటనలోనే అదరగొట్టాడు. 2013లో జొహానెస్‌బర్గ్‌లో జరిగిన మొదటి టెస్టులో స్టెయిన్, ఫిలాండర్, మోర్నీ లాంటి పేసర్లను ఎదుర్కొంటూ తొలి ఇన్నింగ్స్‌లో 119.. రెండో ఇన్నింగ్స్‌లో 96 పరుగులు చేసిన విరాట్.. భారత్‌ను దాదాపు గెలిపించాడు. మ్యాచ్ డ్రా అయినా.. కోహ్లీ పోరాటం అభిమానుల మనసులో నిలిచిపోయింది.

115, 141 అడిలైడ్: ఆస్ట్రేలియాలో ఆస్ట్రేలియాపై రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీ సాధించాలంటే ఎంత దమ్ము ఉండాలి? 2014లో అడిలైడ్‌లో విరాట్ ఆ తెగువే చూపించాడు. అడిలైడ్‌లో జరిగిన మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 115, రెండో ఇన్నింగ్స్‌లో 141 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగుల ఛేదనలో మెరుపుదాడి చేసిన అతడు భారత్‌కు సంచలన విజయాన్ని అందించేలా కనిపించాడు. విరాట్ ఔటయ్యాక భారత్ కుప్పకూలడంతో 48 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు.

235, ముంబయి: స్కోరుబోర్డు చూస్తే అన్నిసార్లూ కొన్ని ఇన్నింగ్స్‌ల విలువ తెలియదు. 2016 ముంబయిలో ఇంగ్లాండ్‌పై విరాట్ ఆడిన ఇన్నింగ్స్ ఆ కోవకే చెందుతుంది. ఇంగ్లిష్ జట్టుతో నాలుగో టెస్టులో టీమ్‌ఇండియాను అతడు ఒంటిచేత్తో నిలబెట్టాడు. బంతి బాగా స్పిన్ అవుతున్న పిచ్‌పై ఎంతో ఓపికగా నిలిచి ద్విశతకం సాధించాడు. మ్యాచ్‌పై ఇంగ్లాండ్ పట్టు సాధించకుండా అడ్డుపడ్డాడు.

149, ఎడ్జ్‌బాస్టన్: తన తొలి ఇంగ్లాండ్ పర్యటనలో విరాట్ చాలా ఇబ్బంది పడ్డాడు. 2018 సిరీస్‌లో మాత్రం కోహ్లీ ఇక్కడ అదరగొట్టాడు. ముఖ్యంగా ఎడ్జ్‌బాస్టన్ తొలి టెస్టులో ఆడిన ఇన్నింగ్స్ (149) అద్భుతం. ఒకవైపు ఇంగ్లిష్ అభిమానులు గేలి చేస్తున్నా.. ప్రత్యర్థి బౌలర్ల జోరు మీదున్నా.. కోహ్లీ తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. ఇంగ్లిష్ గడ్డపై తొలి సెంచరీ కొట్టే దాకా వదల్లేదు.

254 నాటౌట్‌బీ పుణె: 2019 టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికాపై పుణెలో జరిగిన రెండో టెస్టులో సాధించిన డబుల్ సెంచరీ (254 నాటౌట్) కోహ్లీ కెరీర్‌లో మరో మెచ్చుతునక. టెస్టుల్లో అతడి అత్యధిక స్కోరు ఇదే. రబాడ, ఫిలాండర్, నోకియాల బౌలింగ్‌ను చిత్తు చేస్తూ విరాట్ ఆడిన ఇన్నింగ్స్ చిరస్మరణీయం. ఈ మ్యాచ్‌లో భారత్ భారీ తేడాతో గెలిచింది.

టెస్టుల్లో విరాట్ అత్యధిక స్కోరు. 2019లో పుణెలో దక్షిణాఫ్రికాపై సాధించాడు.

కోహ్లీ టెస్టు డబుల్ సెంచరీలు. ఈ ఫార్మాట్లో అత్యధిక ద్విశతకాలు సాధించిన భారత బ్యాటర్ అతడే. సచిన్ (6), సెహ్వాగ్ (6) రెండో స్థానంలో ఉన్నారు.

కెప్టెన్‌గా కోహ్లీ శతకాలు. అత్యధిక టెస్టు శతకాలు సాధించిన భారత సారథి అతడే.

టెస్టుల్లో అత్యధిక పరుగులు సాధించిన భారత బ్యాటర్లలో కోహ్లీ (9230) స్థానం. సచిన్ (15,921), ద్రవిడ్ (13265), గావస్కర్ (10,122) ముందున్నారు.

విరాట్ సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడి టీమ్‌ఇండియా గెలిచిన టెస్టులు. అత్యధిక టెస్టు విజయాలు అందించిన భారత సారథి అతడే. అతడు కెప్టెన్‌గా ఉన్న సమయంలో భారత్ ర్యాంకుల్లో 42 వారాలు నంబర్‌వన్‌గా ఉంది.

269.. చెరగని ముద్రేసి చరిత్ర పుటల్లోకి

దిల్లీ అతడుంటే ఓ ధీమా. అతడంటే ఓ ధీమా! అతడో భరోసా.. అతడో ఆశ! బ్యాటుతో పరుగుల వరద పారించడమే కాదు.. కెప్టెన్‌గా స్ఫూర్తిదాయక నాయకత్వంతో టెస్టు జట్టుకు దూకుడు నేర్పాడు. చిరస్మరణీయ విజయాలను అందించి శిఖరానికి చేర్చాడు. తన సమ్మోహన శక్తితో అభిమానుల్లో టెస్టులపై ఆసక్తి కలిగేలా చేశాడు. ఓ తరానికి ప్రేరణగా నిలిచిన కింగ్ కోహ్లి గురించి ఎంత చెప్పినా తక్కువే. కానీ టెస్టుల్లో అతడి ఆట మళ్లీ మనకు కనపడదు. ఓ సువర్ణాధ్యాయం ముగిసింది. 14 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో జ్ఞాపకాలను అందించిన కింగ్.. సుదీర్ఘ ఫార్మాట్ నుంచి రిటైరవుతున్నట్లు ప్రకటించాడు. భారత క్రికెట్‌కు ఇది పెద్ద లోటే. అత్యంత విజయవంతమైన భారత టెస్టు కెప్టెన్, చాలా ఏళ్ల పాటు జట్టుగా వెన్నెముకగా ఉన్న విరాట్ కోహ్లి ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. టెస్టుల నుంచి రిటైరవుతున్నట్లు సోమవారం ప్రకటించాడు. తాను అంత తేలికగా ఈ నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. నిరుడు టీమ్‌ఇండియా టీ20 ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన కోహ్లి.. ఆ తర్వాత ఆ ఫార్మాట్ నుంచి రిటైరైన సంగతి తెలిసిందే. అంటే 36 ఏళ్ల కోహ్లి.. ఇక వన్డే ఫార్మాట్లో మాత్రమే ఆడతాడు. భారత 269వ టెస్టు ఆటగాడిగా 2011లో అరంగేట్రం చేసిన విరాట్.. 123 టెస్టుల్లో టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 30 శతకాలతో 9230 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో సిడ్నీలో ఆడిన అయిదో టెస్టే కోహ్లికి చివరి టెస్టు. ఆ పర్యటనలో పెద్దగా రాణించలేకపోవడం కోహ్లి నిర్ణయాన్ని ప్రభావితం చేసి ఉండొచ్చని భావిస్తున్నారు. కనీసం 10 వేల పరుగుల మైలురాయిని చేరుకునే దాకైనా ఆడతారని అనుకున్న అభిమానులకు నిరాశ తప్పలేదు.

మోటో నుంచి లక్ష రూపాయల ఫోల్డబుల్ ఫోన్

ప్రముఖ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ మోటోరొలా కొత్త ఫోల్డబుల్ ఫోన్‌ను దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇప్పటికే మడత ఫోన్లలో సత్తా చాటుతున్న సంస్థ తాజా స్మార్ట్‌ఫోన్ లాంచ్‌తో తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోంది. మోటోరొలా రేజర్ 60 అల్ట్రా పేరిట లాంచ్ చేసింది.

మోటోరొలా రేజర్ 60 అల్ట్రా.. 7 అంగుళాల POLED% ఎల్‌టీపీఓ డిస్‌ప్లేతో వస్తోంది. 165Hz రిఫ్రెష్ రేటు, 4,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగిఉంటుంది. ఔటర్ డిస్‌ప్లే 4 అంగుళాల POLED ఎల్‌టీపీఓ, 3,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ ప్రొటెక్షన్‌తో తీసుకొచ్చారు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్ కలిగిఉంటుంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత హల్లో యూఐతో పనిచేస్తుంది. మూడేళ్లపాటు ఓఎస్, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్లు అందిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. మోటో ఏఐ 2.0 ఫీచర్లతో తీసుకొస్తున్నారు.

ఫోల్డబుల్ ఫోన్ కెమెరా ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 50 ఎంపీ ప్రధాన కెమెరా, 50ఎంపీ అల్ట్రా వైడ్ షూటర్‌తో వస్తోంది. సెల్ఫీ కోసం ముందువైపు 50ఎంపీ సెల్ఫీ కెమెరా అమర్చారు. ఫేస్ అన్‌లాక్ ఫీచర్, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సదుపాయాలు ఉన్నాయి. IP 48 రేటింగ్‌తో తీసుకొచ్చారు. బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 4,700MAH బ్యాటరీతో తీసుకొచ్చారు. 68W వైర్డ్ టర్బోపవర్, 30W వైర్‌లెస్, 5W రివర్స్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.

రేజర్ 60 అల్ట్రా 16జీబీం 512జీబీ వేరియంట్ ధర రూ.99,999గా కంపెనీ నిర్ణయించింది. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డుల ద్వారా కొనుగోలు చేస్తే రూ.10వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందిస్తోంది. అంటే రూ.89,999కే కొనుగోలు చేయొచ్చన్నమాట. అర్హులైన వారికి 12 నెలల పాటు నో- కాస్ట్ ఈఎంఐ సదుపాయం అందించనుంది. మౌంటైన్ ట్రయల్, రియో రెడ్, స్కార్‌బ్ రంగుల్లో లభిస్తుంది. కంపెనీ అధికారిక వెబ్‌సైట్, రిలయన్స్ డిజిటల్, అమెజాన్ వెబ్‌సైట్లతో పాటు రిటైల్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయొచ్చు. మే 21 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి.

లాభాల ఆనందం ఒక్కరోజే.. భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో నిన్న దూసుకెళ్లిన మన సూచీలు.. నేడు భారీ నష్టాలు చవిచూశాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది.

సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,429.90) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

కారణాలు ఇవే..

నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో నిన్న సెన్సెక్స్, నిఫ్టీ దూసుకెళ్లాయి. కానీ, ఎఫ్ఐఐ, డీఐఐలు కలిపి కొనుగోలు చేసింది రూ.2694 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు మాత్రమే. రిటైల్, హెచ్ఎన్ఐల కొనుగోళ్లు జరిపారు. ఈ నేపథ్యంలో నేడు గరిష్ఠాల వద్ద ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది.

అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయంగా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. కానీ మన మార్కెట్‌కు నెగిటివ్‌గా మారింది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే భారత్‌కు పరోక్షంగా లాభమన్న అంచనాలు ఇన్నాళ్లూ ఉన్నాయి. తాజా పరిణామాలు కొంతమేర దాన్ని నీరుగార్చాయి.

భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది. చమురు దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూల అంశం కావడం కూడా సూచీల నష్టాలకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

అమెరికాలో మందుల ధరలు తగ్గిస్తాం

అమెరికాలో మందుల ధరలను ఫార్మా కంపెనీలు తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. 'ప్రిస్క్రిప్షన్ డ్రగ్స్' ధరలను తక్కువ చేసేందుకు వీలుకల్పించే 'ఎగ్జిక్యూటివ్ ఆర్డర్' పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం సంతకం చేశారు. దీని ప్రకారం ఫార్మా కంపెనీలు 59% వరకు తమ మందుల ధరలను తగ్గించాల్సి వస్తుంది. ఇతరదేశాల్లో విక్రయిస్తున్న తక్కువ ధరలనే, అమెరికాలోనూ వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామని ట్రంప్ స్పష్టం చేశారు. దీనివల్ల మందుల ధరలు 30-80 శాతం తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. దీని కోసం 'మోస్ట్ ఫేవర్డ్ నేషన్' విధానాన్ని అమలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు స్పష్టం చేశారు. తత్ఫలితంగా గతంలో ఎన్నడూ లేనంత తక్కువ ధరలకు అమెరికాలో మందులు లభిస్తాయని అన్నారు. అయితే ఈ నూతన విధానం వల్ల అన్ని మందుల ధరలు తగ్గవు. 'మెడికేర్ పార్ట్-బి' కార్యక్రమం కింద యూఎస్‌లోని ఆరోగ్య శాఖ సేకరించే మందులకే ఇది వర్తిస్తుంది. ఈ కార్యక్రమంలో కింద 2021లో 33 బిలియన్ డాలర్ల విలువైన మందులు కొనుగోలు చేశారు.

7 కోట్ల మందికి

'మెడికేర్' కింద అమెరికాలో 7 కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా లభిస్తోంది. దీని కోసం ఎంతో అధిక ధరకు మందులు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధ్యక్షుడు ఈ విధానంలో ప్రతిపాదిస్తున్న మార్పులను ఫార్మా కంపెనీలు తీవ్రంగా వ్యతిరేకించడానికి అవకాశం లేకపోలేదు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా వ్యవహరించిన సమయంలో, తన పదవీకాలం చివరి దశలో ఇటువంటి ఉత్తర్వులు తీసుకువచ్చారు. కానీ కోర్డులు అడ్డువడటంతో ఆ ఉత్తర్వులు నిలిచిపోయాయి.

ఇతర దేశాల ప్రకారం ఎలా?

అమెరికాలో మందుల ధరలను ఇతర దేశాల్లోని పరిస్థితుల ప్రకారం నిర్ణయించటం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇతర దేశాలకు నిర్ణయాధికారాన్ని దఖలు వరచడం ఎంతవరకూ నబబని అమెరికాలో విమర్శించే వారు లేకపోలేదు. మందుల ధరలు భారీగా తగ్గిస్తే, తమకు లాభాలు తగ్గిపోతాయని.. అప్పుడు పరిశోధన-అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయించలేమని, కొత్త మందులు తీసుకురావడంలో వెనుకబడిపోతామని అమెరికాలో ఫార్మా కంపెనీలు వాదిస్తున్నాయి.

ట్రంప్ వాదన ఇదీ

ట్రంప్ మాత్రం 30 రోజుల్లోగా కంపెనీలు ప్రభుత్వంతో ధరల తగ్గింపుపై ఒప్పందం చేసుకోవాలని, 6 నెలల్లోగా ధరలు తగ్గించి చూపాలని పేర్కొన్నారు. 'ఫార్మా కంపెనీలు మందుల ధరలు తక్కువగా ఉంటే పరిశోధనలు చేయలేం అని చెప్పుకుంటున్నాయి.. పరిశోధనలకు అయ్యే ఖర్చును అమెరికన్లే భరించాలా?' అని ట్రంప్ ప్రశ్నించారు. ఈ పరిస్థితిని మారుస్తామని స్పష్టం చేశారు.

ఇతర దేశాల్లో ధరలు పెరిగే ప్రమాదం...

ట్రంప్ ఆలోచన అమల్లోకి వస్తే మనదేశంతో సహా పలు దేశాల్లో మందుల ధరలు పెరిగే అవకాశం ఉందని జీటీఆర్ (గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్) వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ ఆందోళన వెలిబుచ్చారు. 'మోస్ట్ ఫేవర్డ్ నేషన్' విధానాన్ని ట్రంప్ ముందుకు తీసుకువెళ్లే క్రమంలో అమెరికాలో మందుల ధరలు తగ్గుతాయని, తత్ఫలితంగా అక్కడ తగ్గిన ఆదాయాలను ఇతర దేశాల్లో భర్తీ చేసుకునేందుకు ఫార్మా కంపెనీలు ప్రయత్నాలు చేస్తాయని ఆయన అన్నారు. అదే జరిగితే మనదేశం వంటి మార్కెట్లలో మందుల ధరలను ఫార్మా కంపెనీలు పెంచుతాయని వివరించారు. ఈ విషయంలో స్పష్టమైన విధానంతో మనదేశం ముందుకు సాగాలని అన్నారు. -ూూ1

డబ్ల్యూటీఓ, ట్రిప్స్ (ట్రేడ్ రిలేటెడ్ యాస్పెక్ట్స్ ఆఫ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్) నిబంధనలను మనదేశం పూర్తిగా పాటిస్తోంది. కానీ ట్రిప్స్-ప్లస్ విధానాలను, అదనపు పేటెంట్ రక్షణ నిబంధనలను అమలు చేయటం లేదు. డేటా ఎక్స్‌క్లూజివిటీ, పేటెంట్ గడువు పొడిగింపు, చిన్న మార్పులతో కొత్త పేటెంట్లు తీసుకోవటం, పేటెంట్ లీకేజీ, మరికొన్ని ఇతర విధానాలను వ్యతిరేకిస్తోంది. తద్వారా జనరిక్ ఔషధాల విభాగంలో మనదేశం ఎంతో అభివృద్ధి సాధించగలిగింది. హెచ్ఐవీ, క్యాన్సర్, ఇతర ప్రమాదకర జబ్బులకు అవసరమైన మందులను ఎంతో తక్కువ ఖర్చులో అందించగలుగుతోంది. ట్రంప్ విధానాల వల్ల అమెరికా ప్రజలపై మందుల ఖర్చు తగ్గి, ఇతర దేశాల్లో పెరిగే అవకాశం ఉంటుందనే అభిప్రాయాన్ని ఎర్నెస్ట్ అండ్ యంగ్ టాక్స్ పార్టనర్ సౌరభ్ అగర్వాల్ కూడా వ్యక్తం చేశారు.

స్విగ్గీ, పేటీఎం షేర్లు డౌన్.. కారణం ఏంటంటే?

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ షేర్లు మంగళవారం క్షీణించాయి. ఆరు నెలల లాకిన్ పీరియడ్ నేటితో ముగిసిన నేపథ్యంలో ఇవి ఒత్తిడికి గురయ్యాయి. దీంతో స్విగ్గీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 7శాతం క్షీణించాయి. మార్కెట్ ప్రారంభంలోనే స్విగ్గీ షేర్లు 5 శాతం నష్టంతో రూ.305 వద్ద ప్రారంభమయ్యాయి. లిస్టింగ్ తర్వాత నమోదైన రూ.617 మార్క్ నుంచి స్విగ్గీ క్రమంగా పతనవుతోంది. ప్రస్తుతం పోస్ట్ లిస్టింగ్ గరిష్ఠ స్థాయి నుంచి సగానికి పైగా కుంగింది. ఉదయం 10:20 గంటల సమయంలో స్విగ్గీ షేర్లు 5.40 శాతం నష్టంతో రూ.303 వద్ద ట్రేడవుతున్నాయి.

5% కుంగిన పేటీఎం షేర్లు..

ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ 'పేటీఎం' మాతృ సంస్థ 'వన్ 97 కమ్యూనికేషన్స్' షేర్లు నేడు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో ఏకంగా 5 శాతానికి పైగా షేర్లు కుంగాయి. పేటీఎం బ్రాండ్‌పై సేవలందించే వన్97 కమ్యూనికేషన్స్‌లో 4% వాటాను రూ.2,066 కోట్లకు ఆర్థిక సేవల సంస్థ యాంట్ గ్రూప్ విక్రయించనుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో బ్లాక్ డీల్ ద్వారా షేర్లను విక్రయించనుందని తెలుస్తోంది. దీని ఫ్లోర్ ప్రైజ్ రూ.809.75గా నిర్ణయించినట్లు సమాచారం.

రూ.399కే బ్రాడ్‌బ్యాండ్ం డీటీహెచ్.. ఎయిర్‌టెల్ బ్లాక్ కొత్త ప్లాన్

: ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ (%ూఅతీవశ్రీ%) తన బ్లాక్ ప్లాన్‌ను సవరించింది. ఇకపై రూ.399 నుంచే ఐపీటీవీ సేవలను అందించనుంది. ఓ వైపు డేటా, డీటీహెచ్ ప్రయోజనాలు, ల్యాండ్ లైన్ నుంచి అవరిమిత కాల్స్ చేసుకునే సదుపాయాన్ని అందించనుంది. ఇప్పటి వరకు ఐపీటీవీ ప్లాన్ల ధరలు రూ.699 నుంచి ప్రారంభం అవుతుండగా.. ఇకపై రూ.399 నుంచే (జీఎస్టీ అదనం) లభించనున్నాయి.

ఈ ఏడాది మార్చి నుంచి దేశవ్యాప్తంగా 2 వేల నగరాల్లో ఐపీటీవీ సేవలను ఎయిర్‌టెల్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. తాజాగా తన ఎంట్రీలెవల్ బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ రూ.399కు సవరణ చేసి ఐపీటీవీ సేవలను జోడించింది. ఈ ప్లాన్‌పై 10 ఎంబీపీఎస్ వేగంతో బ్రాడ్‌బ్యాండ్ సేవలు లభిస్తాయి. ఎఫ్‌యూపీ (3,300జీబీ వరకు) పరిమితి తర్వాత ఇంటర్నెట్ వేగం 1 ఎంబీపీఎస్‌కు తగ్గుతుంది. ఈ ప్లాన్‌లో 260 టీవీ ఛానెళ్లు ఉచితంగా లభిస్తాయి. ఇందులో ఎలాంటి ఓటీటీ ప్రయోజనాలూ ఉండవు.

కొత్త కనెక్షన్ తీసుకోవాలనుకునే వారు ఒకేసారి రూ.2500 చెల్లించాల్సి ఉంటుంది. హార్డ్‌వేర్ ఇన్‌స్టలేషన్‌కు ఎలాంటి రుసుములూ చెల్లించనక్కర్లేదు. ఈ మొత్తాన్ని రాబోయే బిల్లింగ్ సైకిల్‌లో సర్దుబాటు చేస్తారు. ఓటీటీ ప్రయోజనాలు లేకుండా కేవలం తక్కువ వేగంతో బ్రాడ్‌బ్యాండ్, ఐపీటీవీ సేవలు కోరుకునేవారు రూ.399 ఎంపిక చేసుకోవచ్చు. ఎక్కువ వేగంతో కూడిన డేటా, ఓటీటీ ప్రయోజనాలు కావాలంటే రూ.699, రూ.899, రూ.1199, 1599 వంటి ప్లాన్లను ఎంపిక చేసుకోవచ్చు. ఆయా ప్లాన్లను బట్టి జియోహాట్‌స్టార్, సోనీలివ్, అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్, జీ5 వంటి ఓటీటీ బెన్‌ఫిట్స్ లభిస్తాయి.

రూ.399కే బ్రాడ్‌బ్యాండ్ం డీటీహెచ్.. ఎయిర్‌టెల్ బ్లాక్ కొత్త ప్లాన్

ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ తన బ్లాక్ ప్లాన్‌ను సవరించింది. ఇకపై రూ.399 నుంచే ఐపీటీవీ సేవలను అందించనుంది. ఓ వైపు డేటా, డీటీహెచ్ ప్రయోజనాలు, ల్యాండ్ లైన్ నుంచి అపరిమిత కాల్స్ చేసుకునే సదుపాయాన్ని అందించనుంది. ఇప్పటి వరకు ఐపీటీవీ ప్లాన్ల ధరలు రూ.699 నుంచి ప్రారంభం అవుతుండగా.. ఇకపై రూ.399 నుంచే (జీఎస్టీ అదనం) లభించనున్నాయి.

ఈ ఏడాది మార్చి నుంచి దేశవ్యాప్తంగా 2 వేల నగరాల్లో ఐపీటీవీ సేవలను ఎయిర్‌టెల్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. తాజాగా తన ఎంట్రీలెవల్ బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ రూ.399కు సవరణ చేసి ఐపీటీవీ సేవలను జోడించింది. ఈ ప్లాన్‌పై 10 ఎంబీపీఎస్ వేగంతో బ్రాడ్‌బ్యాండ్ సేవలు లభిస్తాయి. ఎఫ్‌యూపీ (3,300జీబీ వరకు) పరిమితి తర్వాత ఇంటర్నెట్ వేగం 1 ఎంబీపీఎస్‌కు తగ్గుతుంది. ఈ ప్లాన్‌లో 260 టీవీ ఛానెళ్లు ఉచితంగా లభిస్తాయి. ఇందులో ఎలాంటి ఓటీటీ ప్రయోజనాలూ ఉండవు.

కొత్త కనెక్షన్ తీసుకోవాలనుకునే వారు ఒకేసారి రూ.2500 చెల్లించాల్సి ఉంటుంది. హార్డ్‌వేర్ ఇన్‌స్టలేషన్‌కు ఎలాంటి రుసుములూ చెల్లించనక్కర్లేదు. ఈ మొత్తాన్ని రాబోయే బిల్లింగ్ సైకిల్‌లో సర్దుబాటు చేస్తారు. ఓటీటీ ప్రయోజనాలు లేకుండా కేవలం తక్కువ వేగంతో బ్రాడ్‌బ్యాండ్, ఐపీటీవీ సేవలు కోరుకునేవారు రూ.399 ఎంపిక చేసుకోవచ్చు. ఎక్కువ వేగంతో కూడిన డేటా, ఓటీటీ ప్రయోజనాలు కావాలంటే రూ.699, రూ.899, రూ.1199, 1599 వంటి ప్లాన్లను ఎంపిక చేసుకోవచ్చు. ఆయా ప్లాన్లను బట్టి జియోహాట్‌స్టార్, సోనీలివ్, అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్, జీ5 వంటి ఓటీటీ బెన్‌ఫిట్స్ లభిస్తాయి.

సైనికుల మాతృమూర్తులకు కంటిమీద కునుకుండదు: అలియాభట్

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, పాక్ రెచ్చగొట్టే చర్యలు వంటి పరిణామాలతో దేశం ఒకరకమైన ఉద్విగ్న పరిస్థితులను ఎదుర్కొంది. సైన్యం పాక్‌కు దీటుగా బదులిచ్చినందుకు దేశ ప్రజలు గర్వపడ్డారు. కానీ, ఆ సైనికులను పంపిన తల్లులు మాత్రం అనుక్షణం ఊపిరి బిగపట్టుకొని, తమ బిడ్డ కోసం కలవరపడుతూనే ఉన్నారు.. ఉంటారు. ఇదే విషయాన్ని ప్రముఖ బాలీవుడ్ నటి అలియాభట్ ఒక ఎమోషనల్ పోస్టు ద్వారా వ్యక్తం చేశారు.

''కొన్ని రోజులుగా పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. నిశ్శబ్దమే వినిపించింది. అంతా ఆందోళన. ప్రతి మాట, వార్త వెనక ఒకరకమైన టెన్షన్. ఆదివారం మనమంతా మదర్స్ డేను సంతోషంగా చేసుకున్నాం. ఆలింగనాలు ఇచ్చి పుచ్చుకున్నాం. దేశ రక్షణ కోసం హీరోలను పెంచిన తల్లుల గురించి ఆలోచించకుండా ఉండలేకపోయా. వారిది అంతులేని త్యాగం. ప్రతి సైనికుడి యూనిఫామ్ వెనక నిద్ర లేని రాత్రులు గడిపే అతడి తల్లి ఉంటుంది. తన బిడ్డకు ఏ రాత్రి జోలపాటలా ఉండదని ఆ తల్లికి తెలుసు. అనిశ్చితి.. ఒత్తిడితో కూడిన ఆ నిశ్శబ్దం ఏ క్షణమైనా బద్దలు కావొచ్చు. కానీ.. ప్రతి రాత్రి ఉద్రిక్తతలు లేని ప్రశాంతతను కోరుకుంటున్నాం. ఆ తల్లిదండ్రుల ధైర్యం ఈ దేశాన్ని ఎంతగానో కదిలిస్తోంది. పంటి బిగువున బాధను నొక్కిపెట్టిన వారికి ప్రతిక్షణం అండగా ఉంటాం. మా రక్షకుల కోసం, ఈ దేశం కోసం కలిసి నిలబడతాం. జైహింద్'' అంటూ సుదీర్ఘ పోస్టు పెట్టారు.

గతనెల 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మృతిచెందిన విషయం తెలిసిందే. అందుకు ప్రతీకారంగా భారత ఆర్మీ 'ఆపరేషన్ సిందూర్' పేరిట మెరుపుదాడులకు దిగింది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. కానీ పాక్ మాత్రం రెచ్చగొట్టే చర్యలకు యత్నించింది. నేరుగా ఎదుర్కోలేక అసత్య ప్రచారానికి పాల్పడింది. కానీ వాటన్నింటికి మన సైన్యం దీటుగా బదులిచ్చింది.

నాన్నా చెప్పరు... నేనూ చెప్పను

అగ్ర దర్శకుడు శంకర్ కుమార్తె అదితి శంకర్ తమిళంలో కథానాయికగా పరిచయమై అక్కడ వరుసగా సినిమాలు చేస్తున్నారు. 'భైరవం' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ కథానాయకులుగా... విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా అదితి శంకర్ సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

'తెలుగు సినిమాల్లో నటించాలని ఎవ్వట్నుంచో ఉండేది. రావోజీ ఫిల్మ్‌సిటీతోపాటు తెలుగు రాష్ట్రాల్లో మా నాన్న ఎక్కడ చిత్రీకరణలు చేసినా, ఆయనతో కలిసి వచ్చేదాన్ని. నా సినిమా కోసం ఇక్కడికి వచ్చి చిత్రీకరణలో పాల్గొంటానని అప్పట్లో అస్సలు ఊహించలేదు. తెలుగు నుంచి అవకాశం రావడంతో నా కల నిజమైన అనుభూతి కలిగింది. తమిళంలో చేసిన తొలి సినిమాని దర్శకుడు విజయ్ కనకమేడల చూశారట. 'భైరవం'లోని పాత్రకి నేనైతే బాగుంటానని ఆయన నమ్మారు. ఆయనే ఫోన్ చేసి ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పారు".

''నా వ్యక్తిత్వానికి దగ్గరగా ఉండే పాత్రలోనే నేను కనిపిస్తా. ధైర్యం, నిజాయతీ, ఉత్సాహం మేళవింపుతో కూడిన పాత్ర అది. సినిమాలోని కథ, అందులో పాత్ర బాగుందంటే కచ్చితంగా నటిస్తా. ఈ సినిమా విషయంలో ఆ రెండూ సంతృప్తినివ్వడంతో మరో మాట లేకుండా నటించడానికి అంగీకారం తెలిపా. భాష పరంగానే అడ్డంకులు ఎదురవుతాయేమో అనుకున్నా. కానీ మా దర్శకుడు విజయ్, రచయిత సత్య చాలా సాయం చేశారు. పైపెచ్చు ఇందులో ముగ్గురు కథానాయకులూ తమిళం బాగా మాట్లాడతారు. దాంతో ఈ సినిమా ప్రయాణం నాకు మరింత సౌకర్యంగా అనిపించింది. తెలుగు సినిమాలు చూస్తుంటా. నేను థియేటర్‌లో చూసిన తొలి సినిమా 'మగధీర'. అదే నాకు అత్యంత ఇష్టమైన చిత్రం. ఆ సినిమాతో దర్శకుడు రాజమౌళి, కథానాయకుడు రామ్‌చరణ్‌కి పెద్ద అభిమానిగా మారిపోయా".

''మంచు మనోజ్ నాకు ముందే తెలుసు. ఆయన తొలి రోజు సెట్‌కి వచ్చి 'ఇక్కడేం చేస్తున్నావ్' అని అడిగారు. ఇందులో నేను నటిస్తున్నానని చెప్పా. ఆయనతో ఇలా నరదా నరదాగా ఉండేది సెట్‌లో వాతావరణం. సాయి శ్రీనివాస్‌ని పాట చిత్రీకరణలోనే తొలిసారి కలిశా. ఆయనది అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తిత్వం. నారా రోహిత్ కూడా చాలా మంచి మనిషి. ముగ్గురూ గొప్ప నటనని ప్రదర్శించారు. విజయ్ స్పష్టత కలిగిన దర్శకుడు. సెట్‌లో మంచి వాతావరణాన్ని సృష్టించేవారు. నిర్మాత రాధామోహన్ రోజూ చిత్రీకరణకి వచ్చేవారు. ఆయనకు మంచి అభిరుచి ఉంది. నాకు డ్యాన్స్ అంటే ఇష్టం. ఇందులో డ్యాన్స్‌కి ప్రాధాన్యమున్న రెండు పాటలు ఉన్నాయి. ఆ రెండూ నాకు ఇష్టమైనవే. శ్రీచరణ్ సంగీతం చాలా బాగుంది".

''దర్శకుడు శంకర్ కూతురు అనే గుర్తింపుని ఓ గౌరవంగా భావిస్తాను కానీ, అది నాపై ఒత్తిడి పెంచుతుందని ఎప్పుడూ అనుకోను. మా నాన్నకి నేను చేస్తున్న సినిమాల గురించి ఏమీ తెలియదు. ఆయన సినిమాలతోనే ఆయన బిజీగా ఉంటారు. ఆయన సినిమాలకి సంబంధించిన విశేషాలు కూడా మాకు అస్సలు చెప్పరు. సినిమాని ఓ పనిపాపలా జాగ్రత్తగా చూసుకుంటుంటారు. అయితే, నా సినిమాల్ని మాత్రం నాన్న తప్పకుండా చూడాల్సిందే. ఆయనకి మరో ఆప్షన్ లేదంతే (నవ్వుతూ). చూడకపోతే ఫైట్ చేస్తుంటా. నేను చేసే సినిమాలకి సంబంధించిన ప్రతి విషయాన్నీ మా అమ్మకి చెబుతుంటాను. నాకు చారిత్రక కథలన్నా, పీరియాడిక్ చిత్రాలన్నా ఎంతో ఇష్టం. నవాళ్లు ఎదుర్కొనే మహిళ పాత్రలో నటించడమన్నా ఇష్టమే. నటిగా ఈ ప్రయాణంలో చాలా సవాళ్లే ఉన్నాయి కానీ, అవన్నీ మంచి అనుభవాల్నే పంచుతున్నాయి".

అలా సిరివెన్నెలే రాయగలరు.. ఆయన పాటతో గాయకుడిగా పరిచయమయ్యా: చంద్రబోస్

సిరివెన్నెల సీతారామశాస్త్రి సాహిత్యాన్ని భావితరాలకు అందించే కృషిలో భాగంగా ప్రారంభమైన కార్యక్రమం 'నా ఉచ్ఛ్వాసం కవనం' గాయకుడు, సంగీత దర్శకుడు పార్థ నేమాని వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ ప్రోగ్రామ్ 'ఈటీవీ'లో ప్రతి ఆదివారం ప్రసారమవుతున్న సంగతి తెలిసిందే. ఓ ఎపిసోడ్‌కు అతిథిగా హాజరైన గేయ రచయిత చంద్రబోస్) సిరివెన్నెలతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారిలా..

27 ఏళ్ల ప్రయాణం..

''బాల్యంలోనే ఎక్కువగా పాటలు పాడేవాడిని. తర్వాత రాయడం అలవాటైంది. హైదరాబాద్‌లో నేను చదువుకున్న కళాశాలలో తొలిసారి పాటల పోటీలో పాల్గొన్నా. సిరివెన్నెల రాసిన 'చందమామ రావే జాబిల్లి రావే' పాట పాడి బహుమతి గెలుచుకున్నా. అలా ఆ పాటతో ప్రపంచానికి నేను గాయకుడిగా పరిచయమయ్యా. సినిమా పాటల నుంచే ఎన్నో అంశాలు నేర్చుకుని పాటలు రాశా. అందుకే దర్శకుడు వీఎన్ ఆదిత్య నన్ను 'సినిమా చెక్కిన కవి' అని అంటుంటారు. సిరివెన్నెల పాటల సారాన్ని, లోతుని అర్థం చేసుకుంటూ.. ఆయన సాహిత్యం అందించిన 'తాజ్‌మహల్' సినిమాలో నేను మొదటి పాట రాశా. అలా మొదలైన మా ప్రయాణం 27 ఏళ్లపాటు నిరాటంకంగా కొనసాగింది"

ఆటోగ్రాఫ్ అడిగితే..

''అందులో నేను రాసిన 'మంచు కొండల్లోన' పాటలోని.. 'పల్లవించుతున్న ప్రణయమా మళ్లీ మళ్లీ వచ్చిపో' లైన్‌ను సిరివెన్నెల మెచ్చుకున్నారని ఆ చిత్ర దర్శకుడు ముప్పలనేని శివ చెప్పారు. 'పెళ్లినందడి' సినిమాకి పని చేస్తున్న సమయంలో సిరివెన్నెల గారిని తొలిసారి కలిశా. 'బాగా రాస్తున్నావు' అని ప్రోత్సహించారు. ఆటోగ్రాఫ్ అడిగితే 'మెత్తగా పలుకుతున్న కొత్త కోయిలకు అభినందనలు' అని రాసిచ్చారు. ఆయన నాతో స్నేహంగా ఉండేవారు. ఆయన ప్రాంతానికి చెందినవాడిని కాకపోయినా, ఎలాంటి చుట్టరికం లేకపోయినా.. పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను చేరదీయడాన్ని ఎప్పటికీ మర్చిపోలేను"

అది ఆయన మాత్రమే రాయగలరు..

"కుమారుడి గురించి తల్లి పాడుకునే పాటను ఎలాగైనా రాయొచ్చు. కానీ, తల్లి ప్రాథమిక భావనను పట్టుకుని 'చిన్ని తండ్రీ నిను చూడగా వెయ్యి కళ్లైనా సరిపోవురా' (సిసింద్రీ) అని రాశారు సిరివెన్నెల. 'చందమామ చూశావటే అచ్చూ నీలాంటి మా బాబుని'.. ఇలాంటి లైన్‌ని ఎవరైనా రాయగలరు. 'నేల అద్దాల నీ బింబమై పారాడుతుంటే' అనేది ఆయన మాత్రమే రాయగలరు. 'స్వర్ణకమలం'లోని 'శివపూజకు చివురించిన సిరిసిరిమువ్వ'లో అర్థ గాంభీర్యం, శబ్ద గాంభీర్యం ఉంటుంది. రెండు కోణాల్లో ఒక విషయాన్ని పాటతో చెప్పే ప్రయత్నం చేయడం కత్తిమీద సాము. ఇవేకాదు ప్రతి పాటను ఆయన సమగ్రంగా రాశారు. వైయక్తికం కానిదేదీ విశ్వవ్యాప్తం కాదన్నది ఆయన సిద్ధాంతం. జీవితానుభవంతో రాశారు కాబట్టే ఆయన పాటలు మన జీవితాలతో ముడివేసుకున్నాయి"

నేను నెగ్గినా అభినందించారు..

"బాణీ లేకపోయినా ఆయన పాటలు సుందరంగా ఉంటాయి. 'వర్షం'లోని నువ్వొస్తానంటే నేనొద్దంటానా పాట ఆ విషయంలో ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రస్తుతం రచయితలంతా ఆనందంగా జీవిస్తున్నామంటే దానికి సిరివెన్నెల కృషే కారణం. 'ఎలా ఎలా ఎలా తెలుపను', 'నా పాట తేట తెలుగు పాట'.. ఇలా నేను రాసిన నాలుగు పాటల విషయంలో నన్ను ఆయన ప్రశంసించడం ఎప్పటికీ మర్చిపోలేను. 'గుడుంబా శంకర్' సినిమాలోని ఓ పాటను సిరివెన్నెల గారు రాయాల్సి వచ్చింది. తాను ప్రేమించిన అమ్మాయి వివాహం ఆపేందుకు హీరో ఈవెంట్ ఆర్గనైజర్‌గా వెళతాడు. హీరోహీరోయిన్ల మధ్య ప్రేమను పాటలో రూపంలో వ్యక్తపరిచే సందర్భం అది. బాణీకి తగ్గట్టు శాస్త్రి గారు 60 రకాలుగా రాశారు. కానీ, మేకర్స్ సంతృప్తిగా లేరు. తర్వాత నన్ను సంప్రదించారు. శాస్త్రిగారు రాశారన్న సంగతి నాకు అప్పటికి తెలియదు. 'ఏమంటారో నాకు నీకున్న ఇదిని' అని రాశా. పాట విన్నాక సిరివెన్నెల ఫోన్ చేసి 'ఎంత సమయంలో ఈ పాట రాశావ్?' అని అడిగారు. దాదాపు గంటన్నర అని చెప్పా. 'నేను 45 రోజుల్లో రాశా' అని ఆయన తెలిపారు.

ఓజీ.. ఈసారి ముగిద్దాం



%కథానాయకుడు పవన్ కల్యాణ్ తన చేతిలో ఉన్న చిత్రాల్ని చకచకా పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన ఇప్పటికే 'హరి హర వీరమల్లు' చిత్రీకరణను ముగించగా.. ఇప్పుడు 'ఓజీ'ని పూర్తి చేసేందుకు సమాయత్తమవుతున్నారు. సుజీత్ దర్శకత్వంలో ముస్తాబవుతున్న ఈ బహుభాషా చిత్రాన్ని డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్న ఈ సినిమా ఇప్పుడు తిరిగి చిత్రీకరణను ప్రారంభించుకుంది. ఈ విషయాన్ని చిత్ర వర్గాలు సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించాయి. ఈ మేరకు సెట్లోని ఫొటోను పంచుకుంటూ "మళ్లీ మొదలైంది. ఈసారి ముగిద్దాం" అంటూ ఓ ఆసక్తికర వ్యాఖ్యను జోడించాయి. ఈ కొత్త షెడ్యూల్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోందని.. పవన్ ఈ నెల 14 లేదా 15న సెట్లోకి అడుగు పెట్టే అవకాశముందని తెలిసింది. తదుపరి షెడ్యూల్స్ విజయవాడ, ముంబయిల్లో జరగనున్నట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో పవన్ మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. దీనికి తమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

సూపర్‌స్టార్... సూర్యకుమార్

%నిజ జీవితంలో తనకున్న సూపర్‌స్టార్ ఇమేజ్‌కి తగ్గట్టుగా... అదే తరహా పాత్రలోనే తెరపైన నందడి చేయనున్నారు కన్నడ స్టార్ ఉపేంద్ర. మనం ఆరాధించే ప్రతి సూపర్‌స్టార్‌కి నివాళిగా ఈ పాత్ర నిలుస్తుందని చిత్రబృందం పేర్కొంది. రామ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రంలో ఉపేంద్ర ఈ పాత్రని పోషిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. ఇందులో ఉపేంద్ర... సూపర్‌స్టార్ సూర్యకుమార్ పాత్రలో నందడి చేయనున్నారు. 'అందనివాడు... అందరివాడు... మన సూర్యకుమార్' అంటూ సోమవారం ఆ పాత్రని పరిచయం చేస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం.

స్ఫూర్తిని నింపేలా 'దీక్ష'

కిరణ్, అలేఖ్యరెడ్డి జంటగా తెరకెక్కిన చిత్రం 'దీక్ష'. ఆక్సఖాన్, తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రతాని రామకృష్ణగౌడ్ దర్శకత్వం వహిస్తూ, పి.అశోక్‌కుమార్‌తో కలిసి నిర్మించారు. వచ్చే నెలలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. దర్శకనిర్మాత మాట్లాడుతూ "బలమైన సందేశంతో కూడిన కుటుంబ కథా చిత్రమిది. పట్టుదల, దీక్ష ఉంటే ఏదైనా సాధించగలం అని చెప్పే ఈ కథాంశం స్ఫూర్తిని నింపుతుంది. నటీనటులు, సాంకేతిక నిపుణులకు మంచి పేరు తీసుకొచ్చే చిత్రం అవుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, ఆక్సఖాన్, తులసి, రోహిత్ శర్మ, సంగీత దర్శకుడు రాజ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తమ భూమిని కాపాడుకోవడానికి ఒక గిరిజన గ్రామం చేసే పోరాటం ఆధారంగా రూపొందిన చిత్రం 'నరివెట్ట'. మలయాళ కథానాయకుడు టొవినో థామస్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. అనురాజ్ మనోహర్ దర్శకత్వం వహించారు. ఇటీవలే విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా దీన్ని ఈ నెల 23న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టర్‌ను పంచుకున్నారు టొవినో. "ఇచ్చిన మాట తప్పడం అంటే ప్రజాస్వామ్యానికి ద్రోహం చేసినట్లే" అనే వ్యాఖ్యల్ని జోడించారు. ఇందులో పోలీసు అధికారిగా కనిపించనున్నారాయన. కేరళలో జరిగిన వాస్తవ సంఘటనలతో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో చేరన్, సూరజ్ వెంజరమూడు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

వినోదాల వైభవం

రుత్విక్, ఇక్రా ఇద్రాసి జంటగా సాత్విక్ తెరకెక్కించిన చిత్రం 'వైభవం'. రమాదేవి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 23న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సాత్విక్ మాట్లాడుతూ.. "చక్కటి వినోదంతో నిండిన ఆహ్లాదకరమైన చిత్రమిది. ఇటీవలే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని క్లీన్ యూ సర్టిఫికెట్ అందుకున్నాం. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకీ మంచి ఆదరణ దక్కింది. త్వరలో మిగిలిన పాటలు, ట్రైలర్ విడుదల చేస్తాం" అన్నారు. కేన్స్‌కు 'ఎమ్4ఎమ్' జో శర్మ ప్రధాన పాత్రధారిగా... నిర్మాత మోహన్ వడ్లపట్ల దర్శకుడిగా తెరకెక్కించిన 'ఎమ్ 4 ఎమ్' (మోటివ్ ఫర్ మర్డర్) కేన్స్ చిత్రోత్సవాల్లో ప్రదర్శితం కానుంది. ఈనెల 17న సాయంత్రం కేన్స్‌లోని పెలైన్ థియేటర్‌లో ప్రైవేట్ స్క్రీనింగ్ జరుగుతుందని మోహన్ వడ్లపట్ల తెలిపారు.

గర్భిణి మీద 'టార్చ్'

%గర్భంలోని పిండం, పుట్టిన శిశువు సరిగా ఎదగటంలో తల్లి ఆరోగ్యమే కీలకం. గర్భధారణ సమయంలో తలెత్తే ఎలాంటి ఇన్‌ఫెక్షన్లయినా బిడ్డ మీద విపరీత ప్రభావం చూపొచ్చు. టార్చ్ (టీఓఆర్‌సీహెచ్) ఇన్‌ఫెక్షన్లు మరింత ప్రమాదకరం. అందుకే వీటిని ముందుగానే గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు తేలికైన రక్త పరీక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఇంతకీ దీని ప్రాధాన్యమేంటి? ఎవరికి అవసరం? ఎలా ఉపయోగపడుతుంది?

గర్భిణులకు సాధారణంగానే రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. దీంతో ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. అందువల్ల జాగ్రత్త తప్పనిసరి. ముఖ్యంగా టార్చ్ ఇన్‌ఫెక్షన్ల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. టార్చ్ అంటే? ఇన్‌ఫెక్షన్ల తొలి అక్షరాల సముదాయం. టి (టాక్సోప్లాస్మోసిస్), ఓ (హెచ్‌ఐవీ, సిఫిలిస్, పార్వోవైరస్ వంటి ఇతర ఇన్‌ఫెక్షన్లు), ఆర్ (రుబెల్లా), సీ (సైటోమెగాలో వైరస్), హెచ్ (హెర్పిస్ సింప్లెక్స్ వైరస్).. వీటన్నింటినీ స్ఫురించేలా ఈ పేరు పెట్టారన్నమాట. ఇవి గర్భధారణ సమయంలో, కాన్పు సమయంలో తల్లి నుంచి బిడ్డకు సంక్రమించే ప్రమాదముంది. జబ్బులను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి పిండానికి ఉండదు కాబట్టి టార్చ్ ఇన్‌ఫెక్షన్లు గర్భధారణ సమయంలో చిక్కులు కలిగించొచ్చు. పిండం సరిగా ఎదగకపోవచ్చు. అవయవ లోపాలతో పుట్టొచ్చు. ఇన్‌ఫెక్షన్ల రకాలు, ఎదుగుతున్న సమయంలో వాటికి ఎంత సమయం వరకూ గురయ్యారనే దాన్ని బట్టి దుష్పరిణామాలు ఆధారపడి ఉంటాయి. గర్భం ధరించిన తొలిదశలో ఇవి దాడి చేస్తే మరింత ఎక్కువ నష్టం కలగొచ్చు. ఇక్కడే వీటిని గుర్తించే టార్చ్ పరీక్ష ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

ఇదెలా ఉపయోగపడుతుంది?

ఇన్‌ఫెక్షన్ల బారినపడ్డప్పుడు వాటిని ఎదుర్కోవటానికి శరీరం కొన్ని యాంటీ బాడీలను సృష్టించుకుంటుంది. వీటిని గుర్తించటమే టార్చ్ పరీక్ష ప్రత్యేకత. గర్భిణికి గానీ పిండానికీ గానీ ఇన్‌ఫెక్షన్ల లక్షణాలుంటే ఈ పరీక్ష చేస్తారు. తల్లికి ఇటీవలే ఇన్‌ఫెక్షన్ సోకిందా? ఇంతకుముందు ఎప్పుడైనా సోకిందా? అసలు జబ్బే లేదా? అనేవి ఇందులో తెలుస్తాయి. కాన్పు తర్వాత తల్లికి లేదా శిశువుకు ఇన్‌ఫెక్షన్ సోకినట్టు అనుమానించినప్పుడూ ఈ పరీక్ష చేస్తారు.

గర్భిణుల్లో అనుమానించేదెలా?

మామూలుగా గర్భిణులకు చేసే అల్ట్రాసౌండ్ స్కాన్‌లో పిండం ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించిన సూచికలు ఉన్నట్టయితే అనుమానిస్తారు. కొన్నిసార్లు జ్వరం, చర్మం మీద దద్దు వంటి లక్షణాలతోనూ జబ్బులను పోల్చుకోవచ్చు. ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నవారికి గర్భిణులు నన్నిహితంగా ఉన్నప్పుడు లక్షణాలేవీ లేకపోయినా అనుమానించాల్సి ఉంటుంది.

గర్భస్థ శిశువులో అనుమానించేదెలా?

పిండం ఎదుగుదల సరిగా లేనప్పుడు. స్కాన్ పరీక్ష చేసినప్పుడు కొన్నిసార్లు కడుపు భాగంలో ప్రకాశవంతమైన గీతల వంటి ఆకారాలు కనిపించొచ్చు. ఇవి రుబెల్లా ఇన్‌ఫెక్షన్‌కు సంకేతం కావొచ్చు.

గుండెలో లోపాలు.. ముఖ్యంగా పల్మనరీ కవాటం సంకోచించటం, గోడల మధ్య పొరలో రంధ్రం ఉండటం.

పిండం ఉబ్బటం (ఫీటల్ హైడ్రాప్స్). పార్వోవైరస్ ఇన్‌ఫెక్షన్ మూలంగా రక్తహీనత తలెత్తి పిండం శరీరమంతంటా ద్రవాలు పేరుకుపోతాయి. దీంతో పిండం ఉబ్బుతుంది.

కాన్పు తర్వాత కూడా

పుట్టిన తర్వాత శిశువులో ఇన్‌ఫెక్షన్లకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే తల్లీ, బిడ్డా ఇద్దరికీ పరీక్ష అవసరమవుతుంది. ఆ లక్షణాలు ఇవీ..

తల్లి కడుపులో పిండం క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఆయా నెలల్లో ఉండాల్సిన దాని కన్నా చాలా తక్కువ సైజుతో బిడ్డ పుట్టినప్పుడు.

వినికిడి లోపించటం, మానసిక ఎదుగుదల తగ్గటం.

మూర్ఛ.

పుట్టుకతో గుండె లోపాలు.

శుక్లాలు.

కాలేయం, ప్లీహం పెద్దగా ఉండటం.

ప్లేట్‌లెట్ల సంఖ్య తక్కువగా ఉండటం.

కామెర్లు.

ఎవరికి అవసరం?

గర్భిణులందరికీ టార్చ్ పరీక్ష అవసరం లేదు. కాబట్టి దీన్ని ఎవరికి చేయాలనేది గుర్తించటం చాలా ముఖ్యం. గైనకాలజిస్ట్, పిండానికి చికిత్స చేసే నివుణులు, మైక్రోబయాలజిస్ట్ కలిసి ఎవరికి పరీక్ష అవసరమో నిర్ణయిస్తారు. ఇప్పుడు ఆయా ఇన్‌ఫెక్షన్లను వేర్వేరుగా గుర్తించే పీసీఆర్ వంటి పరీక్షలూ ఉన్నాయి. మైక్రో బయాలజిస్ట్ సలహా మేరకు వీటిని చేయాల్సి ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ తొలిదశలో సూక్ష్మక్రిముల కల్చర్ లేదా యాంటీజెన్‌లను గుర్తించే పరీక్షలూ అవసరమవ్వచ్చు.

టార్చ్ ఇన్‌ఫెక్షన్లు ఎలా సోకుతాయి?

టాక్సోప్లాస్మోసిస్: ఇది పరాన్నజీవితో తలెత్తుంది. సరిగా ఉడికించని మాంసం లేదా పిల్లి మలం ప్రభావానికి గురికావటం వల్ల సోకుతుంది.

హెచ్‌ఐవీ, సిఫిలిస్: లైంగిక సంపర్కం, వైరస్‌తో కూడిన రక్తం వంటి వాటితో సంక్రమిస్తాయి.

పార్వోవైరస్: ఇది పెంపుడు జంతువుల నుంచి సంక్రమించే ఇన్‌ఫెక్షన్. ఇది జలుబు మాదిరిగా శ్వాస, దగ్గు, లాలాజలం ద్వారా ఒకరి నుంచి మరొకరికి అంటుకుంటుంది. రక్తం ద్వారానూ వ్యాపించొచ్చు.

రుబెల్లా: ఇప్పుడు చాలామంది రుబెల్లా టీకా వేయించు కుంటున్నారు. అందువల్ల ఇది అరుదనే చెప్పుకోవచ్చు. అయితే చిన్నప్పుడు ఎంఎంఆర్ టీకా వేయించుకోకపోతే తల్లి నుంచి బిడ్డకు సంక్రమించొచ్చు.

సైటోమెగాలో వైరస్: ఇదోరకం హెర్పిస్ వైరస్. ఇది లాలాజలం, ఇతర శరీర స్రావాల ద్వారా వ్యాపిస్తుంది.

హెర్పిస్ సింప్లెక్స్ వైరస్: ఇది ప్రధానంగా ఒకరి చర్మానికి మరొకరి చర్మం నేరుగా తాకటం ద్వారా సంక్రమిస్తుంది.

ఫలితాల అర్థమేంటి?

టార్చ్ పరీక్ష ఫలితాలను పాజిటివ్ లేదా నెగెటివ్‌గా నూచిస్తారు. ఆయా సూక్ష్మక్రిములకు సంబంధించిన ఐజీజీ, ఐజీఎం యాంటీబాడీలు ఉన్నట్టయితే పాజిటివ్‌గా, లేకపోతే నెగెటివ్ ఫలితం కనిపిస్తుంది.

గర్భిణుల్లో ఐజీఎం యాంటీబాడీలు ఉన్నట్టయితే అప్పుడు ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని అర్థం.

ఐజీజీ యాంటీబాడీ ఉండి, ఐజీఎం లేనట్టయితే అప్పుడు ఇన్‌ఫెక్షన్ చురుకుగా లేదన్నమాట.

ఐజీజీ యాంటీబాడీ ఉంటే గతంలో ఏదో ఒక టార్చ్ ఇన్‌ఫెక్షన్ బారినపడి ఉండొచ్చనే దానికి సంకేతం. ఇప్పుడు దాన్ని ఎదుర్కొనే రోగ నిరోధకశక్తిని సంతరించుకున్నారని భావిస్తారు.

ఒకసారి పరీక్ష చేశాక రెండు వారాల తర్వాత మరోసారి పరీక్ష చేసి చూస్తారు. రెండో వరీక్షలో ఐజీజీ యాంటీబాడీ మోతాదులు పెరిగినట్టయితే ఇటీవల ఇన్‌ఫెక్షన్ బారినపడినట్టు భావిస్తారు. ఒకవేళ రెండోసారి వరీక్షలో యాంటీబాడీల మోతాదులు పెరగకపోతే గర్భిణికి గతంలో ఇన్‌ఫెక్షన్ వచ్చి ఉండొచ్చని, ఇప్పుడు దాన్ని ఎదుర్కోవటానికి రోగనిరోధశక్తిని సంతరించుకొని ఉండొచ్చని అనుకోవచ్చు.

నడుము జాగ్రత్త సుమా

%మనల్ని నిటారుగా ఉంచేది, తేలికగా కదలటానికి తోడ్పడేది వెన్నెముకే. అయినా దీన్ని పెద్దగా పట్టించుకోం. ఇష్టమున్నట్టుగా కూర్చుంటాం, లేస్తుంటాం. ఎడాపెడా బరువులు ఎత్తేస్తుంటాం. ఏదైనా నొప్పి పుట్టేంతవరకూ అసలు వెన్నెముక ఉందన్న సంగతే మరచిపోతుంటాం. మొదట్లో నొప్పి కొద్దిగానే ఉండొచ్చు. ఏదో ఒక వైపునకు వంగినప్పుడో, తిరిగినప్పుడో నొప్పిగా అనిపించొచ్చు. క్రమంగా తీవ్రమై, పనులు చేసుకోవటానికీ ఇబ్బంది కలగొచ్చు.

పెద్ద సమస్యే

నడుం నొప్పి తరచూ చూసేదే. 30-50 ఏళ్ల వయసువారిలో సుమారు 20% మంది ఏదో ఒక సమయంలో నడుం నొప్పిని అనుభవించినవారే. అన్ని వృత్తుల్లోనూ గైర్హాజరీకి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ప్రపంచవ్యాప్తంగా నడుం నొప్పి సమస్య బారినపడుతున్నవారి సంఖ్య పెరుగుతూనే వస్తోంది.

జీవనశైలి మారటంతో..రకరకాల జీవనశైలి అంశాలు నడుం నొప్పికి దారితీస్తున్నాయి.

శారీరక శ్రమ తగ్గటం

ఊబకాయం

కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, మొబైల్ ఫోన్లు చూస్తూ గంటల కొద్దీ ముందుకు వంగటం

భంగిమకు సరిపడిన కుర్చీలు, టేబుళ్ల వంటివి వాడకపోవటం

ఇలాంటివి పెద్దవారిలోనే కాదు, పిల్లల్లోనూ నడుం నొప్పికి కారణమవుతున్నాయి.

మహిళలకు మరింత ముప్పు

నడుం నొప్పి ముప్పు మహిళలకు ఎక్కువ. గర్భధారణ సమయంలో శరీరాన్ని నిటారుగా ఉంచుకునే క్రమంలో భంగిమ దెబ్బతింటుంది. హార్మోన్ల మార్పులు.. ముఖ్యంగా రిలాక్సిన్ అనే హార్మోన్ విడుదల కావటం వల్ల కండరాలు, కండర బంధనాలు బలహీన మవుతాయి. కాన్పు తర్వాత తగిన వ్యాయామాలు చేయకపోతే తాత్కాలికంగా మొదలైన నడుం నొప్పి క్రమంగా దీర్ఘకాల నమన్యగానూ మారుతుంది.

పెద్ద పెద్ద బరువులు ఎత్తే కార్మికులకూ నడుం దెబ్బతినే ప్రమాదముంది.

రోజూ వ్యాయామం చేయనివారు సూట్‌కేస్, నీళ్ల బకెట్ వంటి బరువులను హఠాత్తుగా ఎత్తటమూ నడుం నొప్పికి దారితీయొచ్చు. ఇలాంటి సమయాల్లో పడే ఒత్తిడిని తట్టుకోవటానికి శరీరం సిద్ధంగా లేకపోవటం వల్ల తీవ్రమైన నొప్పి పుడుతుంది.

కారణాలేంటి?

సరైన పద్ధతిలో బరువులు ఎత్తక పోవటం.

భంగిమ దెబ్బతినటం.

వయసుతో పాటు వెన్నెముక, పూసల మధ్య డిస్కులు అరగటం. ఫలితంగా వెన్నుపాము లేదా నాడుల మీద ఒత్తిడి పడుతుంది. చుట్టుపక్కల ఎముకలు, కండరాలు, కండర బంధనాల వంటివి నాడులను ఒత్తిడి గురి చేయటమూ కారణం కావొచ్చు. దీంతో కిందికి కాళ్లలోకీ నొప్పి (సయాటికా) విస్తరిస్తుంది.

మూత్రకోశ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీలో రాళ్లు కూడా నడుం నొప్పికి దారితీయొచ్చు.

నివారణ మార్గముంది

బరువును అదుపులో ఉంచుకోవాలి. ఎత్తు, బరువు నిష్పత్తి (బీఎంఐ) 25, అంతకన్నా తక్కువగా ఉండేలా చూసుకోవాలి.

క్రమం తప్పకుండా యోగాసనాలు లేదా కండరాలను సాగదీసే వ్యాయామాలు చేయాలి. ఇవి బరువును తగ్గించనప్పటికీ కదలికలు సాఫీగా సాగటానికి, భంగిమ సజావుగా, శరీరం స్థిరంగా ఉండటానికి తోడ్పడతాయి.

కడుపు, వీపు భాగంలోని కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయాలి.

బరువులను సరైన పద్ధతిలో ఎత్తాలి. నడుమును తిన్నగా ఉంచుతూ.. మోకాళ్లను వంచి, చేతులతో వస్తువులను పట్టుకొని పైకి లేపాలి.

ఎత్తు మడమల చెప్పులు ధరించొద్దు. ఇవి భంగిమను దెబ్బతీస్తాయి.

సిగరెట్ల జోలికి వెళ్లొద్దు. పొగ తాగితే వెన్నెముక, కండరాలకు రక్త సరఫరా తగ్గుతుంది, దెబ్బతిన్న భాగాలు కోలుకోవటం నెమ్మదిస్తుంది.

చికిత్స ఏంటి?

నడుం నొప్పికి తొలిదశలో గృహ వైద్యం సమర్థంగా పనిచేస్తుంది. తగినంత విశ్రాంతి తీసుకోవటం, వేడితో కాపడం లేదా ఐస్ అద్దటం, క్యాప్‌సైసిన్ వంటి వాటితో కూడిన పూత మందులు, నెమ్మదిగా నడుమును సాగదీయటం, నొప్పి మందులు వేలు చేస్తాయి. అయితే జ్వరం, మొద్దుబారటం, సూదులతో పొడుస్తున్నట్టు అనిపించటం, కాళ్లలోకి నొప్పి పాకటం, కాళ్లు బలహీనం కావటం వంటి లక్షణాలుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. శారీరక లక్షణాలను పరిశీలించి అవసరాన్ని బట్టి రక్త, ఎక్స్‌రే, సీటీ లేదా ఎంఆర్ఐ పరీక్షలు చేయిస్తారు. నాడుల ద్వారా విద్యుత్ సంకేతాలు ఎంత త్వరగా ప్రసరిస్తున్నాయో తెలిపే పరీక్ష కూడా చేయించొచ్చు. కొన్నిసార్లు పరీక్షల్లో ఎలాంటి కారణమూ బయటపడకపోవచ్చు. దీనికి చికిత్స చేయటం కష్టమవుతుంది కూడా. సాధారణంగా నొప్పి తగ్గించే, కండరాలను వదులు చేసే మందులు ఉపయోగపడతాయి. కొందరికి కొద్ది మోతాదులో కుంగుబాటు మందులూ అవసరమవ్వచ్చు. వీటితో ఉపశమనం కలగకపోతే చివరి మార్గంగా శస్త్రచికిత్స చేస్తారు.

చెవిలో మోత తగ్గుతుందిలా

బయట ఎలాంటి చప్పుడూ ఉండదు. కానీ ఏదో మోగుతున్నట్టు వినిపిస్తూనే ఉంటుంది. ఎప్పుడో అప్పుడో కాదు.. నిరంతరం అదే చప్పుడు. దాని మీదికి ధ్యాస మళ్లితే ఇంకాస్త ఎక్కువగానూ వినిపిస్తుంటుంది. చెవిలో మోత (టినిటస్) ఇలాగే వేధిస్తుంది. ఇది ఏకాగ్రత కొరవడటం, నిద్ర సరిగా పట్టకపోవటం, చిరాకు, ఆందోళన, కుంగుబాటు, నిరాశ వంటి వాటికీ దారితీస్తుంది. మానసికంగా, శారీరకంగా తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. కొందరు నలుగురిలో కలవలేక ఒంటరిగానూ ఉండిపోతుంటారు. చెవిలో మోతను నయం చేయటం అన్నిసార్లూ సాధ్యం కాకపోయినా కొన్ని జాగ్రత్తలతో లక్షణాలను తగ్గించుకోవచ్చు.



కారణాలను తెలుసుకోవటం

వినికిడిలోపం గలవారిలో చెవిలో మోత తరచూ కనిపిస్తుంటుంది. కొన్నిరకాల మందుల దుష్ప్రభావమూ కారణం కావొచ్చు. అరుదుగా శ్రవణ నాడిని నొక్కే కణితులతోనూ రావొచ్చు. కాబట్టి చెవి, ముక్కు, గొంతు నిపుణులను సంప్రదించి కారణాలను గుర్తించటం మంచిది. వాటికి చికిత్స తీసుకుంటే మోత నయం కావొచ్చు. లేదూ తీవ్రతైనా తగ్గించుకోవచ్చు.

వినికిడి సాధనాలు

వినికిడి లోపం గలవారు వినికిడి సాధనాలను వాడుకుంటే మేలు. ఇవి బాగా వినిపించేలా చేయటమే కాకుండా మోత తగ్గటానికీ తోడ్పడతాయి.

మాస్కింగ్ పరికరం

వినికిడి సాధనంగా కనిపించే మాస్కింగ్ పరికరాలు సహజ శబ్దాలను పుట్టించటం ద్వారా మోత మరుగున పడేలా చేస్తాయి. ఈ శబ్దాలు మెదడు దృష్టిని మళ్లించి, మోత తగ్గిన భావన కలిగిస్తాయి. వినికిడి సాధనంతో కూడిన మాస్కింగ్ పరికరాలూ అందుబాటులో ఉన్నాయి. వీటితో రెండు సమస్యలకూ పరిష్కారం లభిస్తుంది. పరికరం వద్దనుకుంటే తేలికైన చిట్కానూ పాటించొచ్చు. రాత్రిపూట మంచం పక్కన రేడియో, స్మార్ట్‌ఫోన్ వంటి వాటితో ఇష్టమైన సంగీతాన్ని వినొచ్చు. ఫ్యాను చప్పుడైనా సరే. మొత్తమ్మీద మెదడును దారి మళ్లించే శబ్దాలు ఏవైనా ఉపయోగపడతాయని గుర్తించాలి.

ప్రేరకాల గుర్తింపు

ఏయే సందర్భాల్లో చెవిలో మోత ఎక్కువగా బాధిస్తోందో గుర్తించి, వాటి జాబితా రాసుకోవాలి. దీంతో మోత ఎప్పుడు వేధిస్తుందో అంచనా వేయొచ్చు, దాన్ని నివారించుకోవచ్చు. ఉదాహరణకు- మద్యం, కెఫీన్ పానీయాలు తాగిన తర్వాత మోత ఎక్కువవుతోందనుకోండి. ఇలాంటి వాటికి దూరంగా ఉంటే మోతను తగ్గించుకునే అవకాశముంది.

మెదడు ఆరోగ్యంగా..

మతిమరపు (డిమెన్షియా), కుంగుబాటు (డిప్రెషన్), పక్షవాతం.. మూడూ వేర్వేరు సమస్యలే. కానీ వీటి మధ్య విడదీయలేని బంధమే ఉంది. వీటిల్లో ఏదో ఒక సమస్యతో బాధపడేవారిలో మిగతా సమస్యలూ కనిపిస్తున్నట్టు అమెరికా పరిశోధకుల అధ్యయనంలో బయటపడింది. అంటే పక్షవాతం గలవారిలో కుంగుబాటూ ఉండొచ్చు. లేదూ కుంగుబాటు, డిమెన్షియా రెండూ తలెత్తొచ్చు. దీనికి కారణం మెదడులోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతినటం. ఇందుకు అధిక రక్తపోటు, మధుమేహం దోహదం చేస్తుండొచ్చని పరిశోధకులు చెబుతున్నారు. వీటిని అదుపులో ఉంచుకున్నట్టయితే పక్షవాతాన్ని 60%, డిమెన్షియాను 40%, వృద్ధాప్యంలో కుంగుబాటును 35% వరకూ తగ్గించుకోవచ్చని తేలింది. ఈ మూడు సమస్యల ముప్పు కారకాలు ఒకదాంతో మరోటి ముడిపడి ఉంటాయి. ఒకదాన్ని అదుపులో ఉంచుకుంటే మరోటీ నియంత్రణలోకి వస్తుంది. ఉదాహరణకు- మామూలుగా కన్నా మరింత ఎక్కువగా వ్యాయామం చేస్తున్నారనుకోండి. అధిక బరువు, ఏకాంతం వంటి ముప్పు కారకాలూ అదుపులోకి వస్తాయి. ఒక్క దెబ్బకు చాలా పిట్టలన్నమాట.

ఇలా కాపాడుకోవచ్చు

మతిమరపు, కుంగుబాటు, పక్షవాతం

ముప్పును తగ్గించుకోవటానికి ఈ అధ్యయనం కొన్ని మార్గాలనూ సూచించింది.

మద్యం అలవాటు గలవారు పరిమితం చేసుకోవాలి.

మెదడుకు పదును పెట్టే పుస్తక పఠనం, వజిళ్లు సాధించటం, చదరంగం ఆడటం వంటి వనులు చేయాలి.

కూరగాయలు, పండ్లు, పాలు, చేపలు, గింజపప్పులు ఎక్కువగా తినాలి.

ఒక మాదిరి లేదా తీవ్ర శారీరక శ్రమ, వ్యాయామం చేయాలి.

జీవితానికో లక్ష్యాన్ని నిర్దేశించుకొని, పాటుపడాలి.

వీలైనంత ఎక్కువగా సామాజిక సంబంధాలు నెలకొల్పుకోవాలి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy(Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy